18 వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గురువారం | 1 మే 2025 | హైదరాబాద్
సంపుటి 18 | సంచిక 188
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, వైశాఖ శుద్ధ చవితి సా.4.24, మృగశిర రా.7.16 వరకు, వర్జ్యం తె.3.21 నుంచి 4.54 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.51 నుంచి 10.41 వరకు తిరిగి మ.2.53 నుంచి 3.43 వరకు



# కులగణనకు గ్రీన్ సిగ్నల్,

## జనాభా లెక్కింపుతో పాటు కులగణన

దేశంలో కులగణనపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే జన గణనలో కుల గణన అంశాన్ని చేర్చాలని కేంద్ర కేబినేట్ నిర్ణయించింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన మంత్రివర్గం సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు భేటీ అనంతరం కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. కులగణన విషయంలో కాంగ్రెస్ వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కులగణనను ఆ పార్టీ రాజకీయంగా వాడుకున్నట్లు విమర్శలు చేశారు. కులగణను కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎప్పుడూ వ్యతిరేకిస్తూనే ఉన్నాయి. 2010లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో కులగణనను కేబినెట్ పరిశీలిస్తుందని చెప్పారు. దీనిపై కేబినెట్ సబ్ కమిటీని సైతం నియమించారు. చాలా రాజకీయ పార్టీలు ఇందుకు మద్దతు తెలిపాయి. కాంగ్రెస్ పార్టీ, ఇండి కూటమి కులగణను కేవలం రాజకీయాల కోసమే వాడుకుంటాయి. కొన్ని రాష్ట్రాలు ఈ సర్వేలు బాగా చేశాయి.





- ప్రధాని మోడీ అధ్యక్షతన కేంద్ర కేబినేట్ కులగణనకు ఓకే
- సమావేశ వివరాలు వెల్లడించిన కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్
- కులగణను కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎప్పుడూ వ్యతిరేకిస్తూనే ఉన్నాయని ఆరోపణ
- కొన్ని రాష్ట్రాలు చేసిన సర్వేలో పారదర్శకత లేదంటూ విసుర్లు

వివరాలు-6లో



### నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు

- భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల ప్రభావం
- 46 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- 5.45 శాతం పతనమైన బజాజ్ ఫిన్ సర్వ్

5 లో



### మా ఒత్తిడితోనే కేంద్రం నిర్ణయం

- ఎట్టకేలకు మా విజన్ స్వీకరించినందుకు సంతోషం
- కేంద్రం కులగణన నిర్ణయంపై రాహుల్ గాంధీ

6 లో



### మోడీ రష్యా పర్యటన రద్దు

- 80వ 'విక్టరీ డే 'ను జరుపుకోనున్న రష్యా
- రెండో ప్రపంచ యుద్ధంలో జర్మనీపై సోవియట్ రష్యా విజయానికి చిహ్నం
- ఈ వేడుకలలో పాల్గొనాల్సి ఉన్న ప్రధాని

6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

- బాలికల హవా.. సత్తా చాటిన గురుకులాలు
- టెన్త్ ఫలితాలు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- గతేడాది కంటే 1.47 శాతం అధికం. 92.78 శాతం ఉత్తీర్ణత




3 లో

తెలంగాణలో 2024లోని టెన్త్ ఫలితాలు తాజాగా విడుదలయ్యాయి. ఈ ఏడాది టెన్త్ పరీక్షలకు వచ్చిన 9.85 లక్షల మంది విద్యార్థుల్లో 92.78 శాతం ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాది కంటే ఈ శాతం 1.47 పాయింట్ల మెరుగుదలని సూచిస్తోంది, ఇది విద్యా రంగంలో తెలంగాణ రాష్ట్రం చేసిన ప్రగతి చాటుతుంది. ఈ ఫలితాలను తెలంగాణ రాష్ట్ర విద్యామంత్రి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారికంగా ప్రకటించారు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 5,07,107 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, వీరిలో రెగ్యులర్ , ప్రైవేట్ అభ్యర్థులు ఉన్నారు.

## కులగణనపై కేంద్ర నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

### మంత్రి పొన్నం ప్రభాకర్



కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా చేసే జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామనడం తెలంగాణ ప్రభుత్వ విజయం అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా సామాజిక అసమానతలు తొలగించడానికి దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం ముందుగా తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేసి దేశానికి దిక్సూచిగా మారిందని పేర్కొన్నారు.

వివరాలు-2లో

## దేశానికి దిక్సూచి తెలంగాణే



2 లో

- సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం
- రాష్ట్ర ప్రభుత్వ చర్యల ఒత్తిడితోనే కేంద్రం కులగణనకు అంగీకారం
- ఒక బీసీ బిడ్డగా... మంత్రిగా ఎంతగానో సంతోష పడుతున్న
- కేంద్ర క్యాబినెట్ నిర్ణయంపై మంత్రి సురేఖ

## అంతా ఇంతే!




బీసీలు సార్ థ్యాంక్స్ చెబుతున్నారు

## పేదలకు సొంత ఇల్లు కలేనా..?

- ఇందిరమ్మ పాలనలో ఇంటి స్థలం ఇవ్వరా?
- ఇల్లు లేని పేదలకు 100 గజాల స్థలం పట్టాలు ఇవ్వాలి
- ప్రభుత్వ భూములు అమ్మొద్దు.. పేదలకు ఇంటి స్థలం ఇవ్వాలని ఇందిరా పార్క్ వద్ద భారీ ధర్నా
- ధర్నాకు మద్దతు తెలిపిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య

పేదలకు సొంత ఇంటి కల కలగానే మిగిలి పోయిందని, అర్హులైన ప్రతీ పేద కుటుంబానికి ఇంటి స్థలం ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



2 లో

## ఆపరేషన్ కగారును నిలిపివేయాలి



2 లో

- ఆదివాసీ సంఘాల భారీ ర్యాలీ
- మంత్రి సీతక్కను కలిసి వినతి పత్రం అందజేసిన ఆదివాసుల సంఘం నేతలు
- కేంద్రానికి మంత్రి వినతి

ములుగు జిల్లా కేంద్రంలో ఆదివాసుల సంఘాల భారీ ర్యాలీ నిర్వహించారు. ఆపరేషన్ కగార్ను తక్షణం నిలిపివేయాలనంటూ బ్యారీ ర్యాలీ నిర్వహించిన సంఘాలు.

## దేశంలోని ఇతర రాష్ట్రాలకు భూభారతి

- సీఎం కోసమో, నా కోసమో కొత్త చట్టాన్ని తీసుకు రాలేదు
- ఇకపై భూ సమస్యలతో ఒక్కరైతు కూడా బాధ పడకూడదనే భూ భారతిని తెచ్చాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వంలోని ప్రజా పాలనలో కొత్తగా అమలు చేస్తున్న భూ భారతి చట్టాన్ని దేశంలోని ఏ రాష్ట్రమైన ఆదర్శంగా తీసుకునే విధంగా రూపొందించడం జరిగిందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల సమాచారం శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.



3 లో

# దేశానికి దిక్సూచి తెలంగాణే : మంత్రి కొండా సురేఖ



● సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం
● రాష్ట్ర ప్రభుత్వ చర్యల ఒత్తిడితోనే కేంద్రం కులగణనకు అంగీకారం
● ఒక బీసీ బిడ్డగా... మంత్రిగా ఎంతగానో సంతోష పడుతున్న
● కేంద్ర క్యాబినెట్ నిర్ణయంపై మంత్రి సురేఖ

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః మన దేశానికి దిక్సూచిగా నాడు బెంగాల్ ఉంటే... నేడు తెలంగాణే అని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. సామాజిక దృఎక్పథం కలిగిన తెలంగాణ ప్రభుత్వం ఒత్తిడితోనే కేంద్ర ప్రభుత్వం కులగణనకు అంగీకారం తెలిపిందని ఆమె అన్నారు. ఇది తమ నాయకుడు రాహుల్ గాంధీ ఆశ, ఆశయమని... తమ రాష్ట్ర ప్రభుత్వ పెద్దల కృఎషి అని సురేఖ అభిప్రాయపడ్డారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం అంటూ సురేఖ వ్యాఖ్యానించారు. ఈ పరిణామాల పట్ల ఒక బీసీ బిడ్డగా... బీసీ మంత్రిగా ఎంతగానో సంతోష పడుతున్నట్టు ఆమె వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్ నిర్ణయంపై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ బుధవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేసే జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామనడం తెలంగాణ ప్రభుత్వ సంపూర్ణ విజయమని మంత్రి సురేఖ చెప్పుకొచ్చారు. తమ నాయకుడు, కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా సామాజిక అసమానతలు, కుల రుగ్మతలు తొలగించడానికి దేశవ్యాప్తంగా కుల గణన చేయాలని డిమాండ్ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా సురేఖ గుర్తు చేశారు. రాష్ట్రంలో తమ మా ప్రభుత్వం చేపట్టిన కులగణన ఆధారంగా బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసిందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన కుల గణన ఆధారంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం చేసే జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామని పేర్కొనడం సంతోషంగా ఉందన్నారు. ఇది ఒక్క విప్లవాత్మకమైన చర్యగా తాను అభివర్ణిస్తున్నట్టు చెప్పారు. దీని ద్వారా సామాజిక రుగ్మతలు తొలగి అందరికీ సామాజిక న్యాయం జరుగుతుందని ఆకాంక్షిస్తున్నట్టు మంత్రి సురేఖ చెప్పారు.

## తుపాకీ పట్టుకుంటేనే

# విప్లవకారుడు కాదు

● విప్లవాత్మక మార్పు తెచ్చే ఎవరైనా విప్లవకారుడే
● రాహుల్ గాంధీపై బసవేశ్వరుడు ప్రభావం ఎక్కువ ● అన్ని వసతులు అనుభవిస్తూ, ప్రతిపక్ష పాత్ర పోషించకపోతే ఎలా?
● విద్వేష పూరిత ప్రసంగం చేసి.. ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారు ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో పదవ తరగతి పరీక్ష ఫలితాలను విడుదల చేసిన అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన మహాత్మ బసవేశ్వర జయంతి ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విప్లవకారుడు అంటే తుపాకీ పట్టుకోవాల్సిన అవసరం లేదని, విప్లవాత్మక మార్పు తెచ్చే ఎవరైనా విప్లవకారుడని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ పై బసవేశ్వరుడు ప్రభావం ఎక్కువని సీఎం అన్నారు. ప్రభుత్వ తప్పిదాలు సరిదిద్దేలా ప్రతిపక్ష వ్యవస్థ ఏర్పాటు చేసుకున్నామని అలాగే, ప్రజల అభివృఎద్ధి జీవన ప్రమాణాలు పెంచేలా రాజ్యాంగం ఏర్పాటు చేసుకున్నట్లు ఆయన మాట్లాడారు. శాసన సభలో సభ నాయకుడిగా నేను, మంత్రులం అంతా పాల్గొన్నామని తెలిపారు. అయితే, నిన్నగాక మొన్న ఒకాయన వరంగల్ లో సభ పెట్టిండని, అయితే మాకేం అభ్యంతరం లేదన్నారు. ఇక సభకు ఎన్ని వందల బస్సులు అడిగితే అన్ని ఇవ్వండి అని మంత్రి పొన్నంకి చెప్పానని, అధికార పక్షమే కాదు.. ప్రతిపక్ష పార్టీ కూడా ఉండాలని అందుకు సహకరించామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అయితే, సభలో ప్రజల సమస్యలు ఏదైనా ప్రస్తావించారా..? మా లోపాలు చెప్పినవా..? మంచిని అభినందించావా..? అని ప్రశ్నించారు. ప్రభుత్వం నుండి జీత భత్యాలు తీసుకుంటున్నారు.. ఏ చట్టంలో ఉన్నది, జీతాలు తీసుకుని పని చేయడం అని అంటూనే.. అన్ని వసతులు అనుభవిస్తూ, ప్రతిపక్ష పాత్ర పోషించకపోతే ఎలా అంటూ మండి పడ్డారు. అసెంబ్లీకి తాను రాను.. పిల్లల్ని పంపిస్తా అంటాడని సీఎం పేర్కొన్నారు. అయితే, మీరెందుకు మరి ప్రతిపక్ష నాయకుడిగా ఉండటం..? మీకు ఎక్కడిది మమ్మల్ని అడిగే హక్కు.. ప్రతిపక్ష హోదా నీకు ఎందుకు? ఫార్మ్ హౌస్ లో పడుకుని ఏం సందేశం ఇస్తున్నారు? అధికారంలో ఉంటే చెలాయిస్తాం.. లేదంటే అసెంబ్లీకే రాను అంటే ఎట్లా? మేము ఇచ్చినవి అగినయి అంటున్నావు.. ఏమి అగినయని సీఎం ప్రశ్నించారు. మీరు సభకు రారు కాబట్టి మేం ఏం చేస్తున్నామో ఎట్లా తెలుస్తుంది? మీరు ఏ మత్తులో జోగుతున్నారో తెలియదు.. విద్వేష పూరిత ప్రసంగం చేసి.. ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారాని సీఎం రేవంత్ ఆగ్రహించారు. పదేళ్లు మేమే అధికారంలో ఉంటాము.. అదే పదేళ్లు ఫార్మ్ హౌస్ లోనే ఉంటావు.. తర్వాత నీ చరిత్ర ఫార్మ్ హౌస్ లోనే పరిసమాప్తం అంటూ ఎద్దేవా చేసారు. మీ కుటుంబం పదేళ్లు దోచుకోలేదా..? దేని మీద చర్చ చేద్దామో చెప్పు, సభ పెడదాం రా.. ప్రతిపక్ష నాయకుడిగా నిర్ణయాల్లో తప్పులు ఉంటే చెప్పండి సరిదిద్దుకుంటామని సీఎం మాట్లాడారు. అలాగే విషం చిమ్మే మాటలు వద్దు, ఆయన మాటల్లో, కండ్లల్లో విషం.. విచక్షణ ఉండాలి కదా ఏం మాట్లాడుతున్నామో అని అన్నారు. మేము తెలంగాణ ఇస్తే.. పదేళ్లు దోచుకుని మమల్ని విలన్ అంటున్నావని ఫైర్ అయ్యారు. ప్రజలు అనాలి.. మీరు తెలంగాణ ఇస్తే ఆయన ఆగం చేశారని మమ్మల్ని అనాలి, నువ్వు కాదని సీఎం అన్నారు.

## కులగణనపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

# స్వాగతిస్తున్నాం



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా చేసే జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామనడం తెలంగాణ ప్రభుత్వ విజయం అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా సామాజిక అసమానతలు తొలగించడానికి దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం ముందుగా తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేసి దేశానికి దిక్సూచిగా మారిందని పేర్కొన్నారు. కుల గణన ఆధారంగా బీసీ లకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన కుల గణన ఆధారంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం చేసే జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామని పేర్కొనడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఇది ఒక్క గొప్ప మార్పుగా భావిస్తున్నాం.దీని ద్వారా సామాజిక రుగ్మతలు తొలగి అందరికీ సామాజిక న్యాయం జరుగుతుందని ఆకాంక్షిస్తున్న అని తెలిపారు. తెలంగాణ లో కుల గణన చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, సహచర మంత్రులకు మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు.

## కులగణనపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

# తెలంగాణ ప్రభుత్వ విజయం

### టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్




తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః జనాభా లెక్కల్లో భాగంగా కులగణన కూడా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం కాంగ్రెస్ ప్రభుత్వ విజయమని టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రకటనలో పేర్కొన్నారు. కుల గణన తో తెలంగాణలో ఏ కులం వారు ఎంత నిష్పత్తిలో ఉన్నారని తేల్చి చెప్పిన ఘనత కాంగ్రెస్ పార్టకే దక్కుతుందని ఆయన స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ఆలోచన మేరకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల బృఎందం నిర్ణయం తీసుకొని పారదర్శకంగా కుల గణన సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. దేశ చరిత్రలో మొదటిసారిగా కుల గణన నిర్వహించిన రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. రాహుల్ గాంధీ ఆలోచన మేరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే శాస్త్రీయంగా కులగణనను విజయవంతంగా పూర్తి చేసి దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు మహేష్ గౌడ్. కులగణన లెక్కల ఆధారంగా తెలంగాణలో బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం చేస్తూ బీసీలకు 42% రిజర్వేషన్లు కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందన్నారు. కాంగ్రెస్ నిర్వహించిన కులగణనను ఇంతకాలం అపహాస్యం చేసిన బీజేపీ ఇప్పుడు దారిలోకి రావడం శుభ పరిణామని..ప్రజాభీష్టానికి లొంగి కులగణనను చేపట్టాలని నిర్ణయంచిన కేంద్ర ప్రభుత్వం అదే బాటలో తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును 9 వ షెడ్యూల్ లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని టీపిసిసి చీఫ్ డిమాండ్ చేశారు.

# ఆపరేషన్ కగారును తక్షణం నిలిపివేయాలి

● ఆదివాసీ సంఘాల భారీ ర్యాలీ ● మంత్రి సీతక్కను కలిసి వినతి పత్రం అందజేసిన ఆదివాసుల సంఘం నేతలు ● కేంద్రానికి మంత్రి వినతి



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః ములుగు జిల్లా కేంద్రంలో ఆదివాసుల సంఘాల భారీ ర్యాలీ నిర్వహించారు. ఆపరేషన్ కగార్ను తక్షణం నిలిపివేయాలనంటూ బ్యారీ ర్యాలీ నిర్వహించిన సంఘాలు. అనంతరం క్యాంపు కార్యాలయంలో మంత్రి సీతక్కను కలిసి వినతి పత్రం సమర్పించిన ఆదివాసి సంఘాల నేతలు. మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరిపించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్కను విజ్ఞప్తి చేసిన ఆదివాసి సంఘాల నేతలు. తక్షణం కేంద్ర బలగాలను ఉప సంహరింప జేసి ఆపరేషన్ కగార్ను రద్దు చేయాలని విజ్ఞప్తి చేసిన సంఘాలు. ఆదివాస సంఘాల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క. ములుగులో ఆదివాసి, గిరిజన,. బహుజన ప్రజా సంఘాలు బ్యారీ ర్యాలి నిర్వహించాయని మంత్రి సీతక్క తెలిపారు. ఛతీస్గడ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్ ప్రాంతాలు మధ్య భారతంలో భాగంగా ఉన్నాయి. షెడ్యూల్ 5 ప్రాంతాలు అయిన ఏరియాలో విస్తారంగా ఆదివాసులు నివాసం ఉంటున్నారు. గత సంవత్సర కాలంగా కేంద్ర బలగాలు పెద్ద ఎత్తున అక్కడ మోహరించినట్లు, ఆదివాసి సంఘాలు నా దృఎష్టికి తీసుకొచ్చాయి. కేంద్ర బలగాలు భారీ ఎత్తుగా మోహరించి ఆదివాసి జీవన ఆధారమైన అడవికి వెళ్లకుండా వారి ఇంట్లో నుంచి బయటికి రాకుండా బంధించడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. బలగాలు మోహరించడం వల్ల ఆదివాసులకు తాగడానికి నీళ్లు, తినడానికి తిండి లేకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. ఆదివాసుల జీవన ఆధారం కోల్పోయే విధంగా ఈ బలగాలు వ్యవహరించడం వారి రోజు వారి పనికూడ చేయనియకుండా భయభ్రంతులకు గురి చేస్తున్నారు. మావోయిస్టులతో కేంద్రం శాంతి చర్చలు జరిపి ఆదివాసుల జీవనానికి ఇబ్బంది లేకుండా చూడాల్సిన అవసరం ఉంది అని మంత్రి సీతక్క తెలిపారు. వేసవిలో ప్రకృఎతిలో లభించే ఫలాలు ఆదివాసులు సేకరించి జీవనం గడువుకుంటారు. కానీ, ఇప్పుడు కేంద్ర బలగాలు మోహరించడం వల్ల వారు ఇండ్ల నుంచి కూడా బయటికి రాకుండా వారి ఆర్థిక పరిస్థితిని దెబ్బతీసే విధంగా ఉంది. ఆదివాసుల జీవనంపై దెబ్బతీసి, వారి మానసిక ఇబ్బందులను కేంద్ర ప్రభుత్వం గుర్తించి బలగాలను వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆపరేషన్ కగార్ వల్ల ఆదివాసులు మానసికంగా, ఆర్థికంగా దెబ్బతిన పరిస్థితి ఉంది. ఆదివాసుల ఆధారపడి ఉన్న అడవికి వెళ్లనీయకుండా, జీవన విధానంపై వారిని ఆర్థిక ఇబ్బందులకు గురి చేసే విధంగా ఉంది ఆదివాసుల జీవితాలపై వారి జీవనాన్నపై ఆపరేషన్ కగార్ దెబ్బతీసే విధంగా ఉంది దీనిని తక్షణమే ఆపాల్సిన అవసరం ఉంది.

## మేనమామ ప్రశంసల కోసమే ఎదురుచూస్తున్నావా?




తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: మాజీ మంత్రి హరీష్ రావుపై కాంగ్రెస్ సీనియార్ నాయకులు జగ్గారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. హరీష్ నువ్వు బయట చాలా బిరుదులు తెచ్చుకున్నావని, ఒకడు ట్రబుల్ షూటర్ అంటారని, ఇంత పరిజ్ఞానం ఉన్న నువ్వు.. చిన్న లాజిక్ మర్చిపోయావన్నారు జగ్గారెడ్డి. గల్లీ నుండి ఢిల్లీ రాజకీయం వరకు కాంగ్రెస్, బీజేపీ ఒక్కటేనా? బీజేపీ పుట్టకముందే ఆర్ఎస్ఎస్ ఉన్నది, అయితే ఈ రెండు పార్టీలు రాజకీయ అవగాహన కలిగి ఉంటాయా? అని హరీష్ రావుపై విమర్శలు చేశారు. ఈ రెండు పార్టీల మధ్య అవగాహన ఉందా? మతం మీద రాజకీయాలు చేసే బీజేపీని చూసి, అన్ని మతాలు సమానం అనేవి కాంగ్రెస్ ఎందుకు చెబుతోంది? అని ఆయన ప్రశ్నించారు జగ్గారెడ్డి. ఇంకా, హరీష్ రావు రాజకీయాలలో ఎక్కువ భాగం యాక్టింగ్ మీద ఆధారపడి ఉంటారని జగ్గారెడ్డి అన్నారు. మీ అంత యాక్టింగ్ మాకు రాదని, ఇంజనీరు, మీరే, మేస్త్రి, మీరే అని ఆయన ఎద్దేవా చేశారు. కేసీఆర్ కన్స్ట్రక్షన్స్ కంపెనీమీదే మీరు ఆధారపడి పనిచేస్తున్నారని ఆయన విమర్శించారు. ఎస్ఎల్బీసీ, ఎస్ఆర్ఎస్పి వంటి ప్రాజెక్టులు కట్టినప్పుడు కాంగ్రెస్ నేతలు ఇలాంటి యాక్టింగ్ చేయలేదని, మీరు కాళేశ్వరం దగ్గర మంచం వేసుకుని, మస్తు యాక్టింగ్ చేసారు అని జగ్గారెడ్డి విమర్శించారు. మీరు చేసిన తప్పులు, ఇప్పుడు మాపై నిందలు వేస్తున్నారని, మీరు చేసే పనులలో ఒక తేడా లేకుండా, జనాలు అంగీకరించడానికి మీరు మళ్లీ ప్రయత్నిస్తున్నారు అని జగ్గారెడ్డి ఆరోపించారు.

# పాత్రికేయ సంఘాలు ప్రభుత్వానికి వంత పాడకూడదు

● టీడబ్ల్యూజేఎఫ్ పాత్రికేయుల పక్షాన పోరాడుతుంది
● రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః రాష్ట్రంలో జర్నలిస్టుల పక్షాన పోరాడే ఏకైక సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) అని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. జర్నలిస్టులకు అండగా ఉండేందుకు ఏర్పడిన ఏకైక ట్రేడ్ యూనియన్ ఇదే అని అన్నారు. రాష్ట్రవ్యాపితంగా జరుగుతున్న ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జర్నలిస్టుల నుంచి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. గురువారం హన్మకొండ లోని టీజీవో భవన్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ హన్మకొండ, వరంగల్ జిల్లాల సభ్యత్వ నమోదు కార్యక్రమం, వివిధ యూనియన్ ల నాయకుల చేరికల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు మరింత దారుణంగా మారుతున్నాయని, ఒకవైపు యాజమాన్యాలు, ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం, మరోవైపు దాడులు, అవమానాలు పెరిగిపోవడం జరుగుతుందని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు శిక్షణతో కూడిన వృఎత్తినైపుణ్యతను పెంపొందించుకొని విధినిర్వహణలో సమర్థవంతంగా, సమిష్టిగా ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రంలోని కొన్ని ప్రధాన జర్నలిస్టు యూనియన్లు జర్నలిస్టుల పక్షం కాకుండా పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని విమర్శించారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం పాలకుల పక్షాన కాకుండా కేవలం పాత్రికేయుల పక్షాన నిలిచి సమస్యలపై పోరాడుతుందని మామిడి సోమయ్య స్పష్టం చేశారు. ఈ సంఘంలో ఉన్న పాత్రికేయులు కూడా ప్రజల పక్షం ఉండాలని, ప్రజల సమస్యలపై స్పందించాలని కోరారు. పదవుల కోసం, పైరవీల కోసం పాలకుల కొమ్ముకాస్తూ జర్నలిస్టుల సంక్షేమాన్ని, సమస్యలను విస్తరిస్తున్న పాత్రికేయ సంఘాలను పాతరేసే సమయం ఆసన్నమైందని అన్నారు. ప్రభుత్వాల పక్షాన నిలిచి జర్నలిస్టులకు కనీసం ఇండ్ల స్థలాలు, పెన్షన్ సదుపాయం, చనిపోయిన జర్నలిస్టులకు తగిన ఆర్థిక సహాయం ఇప్పించలేక పోయిన సంఘాలను నిలదీయాలని ఆయన పిలువునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వాలు జర్నలిస్టులను పూర్తిగా విస్మరించాయని, గత బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేసిందని అన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు రాకపోవడానికి గత ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ కార్డులు, జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజు తగ్గింపు, ఇండ్ల స్థలాలు వంటి సమస్యలు పరిష్కరించాల్సి వుందని అన్నారు. హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో ఫెడరేషన్ నిర్వహించబోయే ఉద్యమాల్లో జర్నలిస్టులు భాగస్వాములు కావాలని ఆయన పిలువునిచ్చారు. ఫెడరేషన్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు టీవీ రాజు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు అశోక్ ల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లి రాంచందర్, వల్లాల జగన్, రాజశేఖర్, కార్యదర్శులు దయాసాగర్, చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జక్కుల విజయ్ కుమార్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు కుడుతాడి బావురావు, హన్మకొండ జిల్లా కార్యదర్శి గోపాల్, వరంగల్ జిల్లా కార్యదర్శి స్వామిదాస్ తదితరులు పాల్గొన్నారు.

**టీడబ్ల్యూజేఎఫ్ లో టీయూడబ్ల్యూజే సంఘం జర్నలిస్టులు :** హన్మకొండ,వరంగల్ జిల్లాలకు చెందిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స (టీయూడబ్ల్యూజే-143) యూనియన్ కు చెందిన దాదావు వంద మంది నాయకులు, జర్నలిస్టులు టీడబ్ల్యూజేఎఫ్ లో చేరారు. టీయూడబ్ల్యూజే అనుబంద చిన్న పత్రికల సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు అంతడుపుల శ్రీనివాస్ తో పాటు ఆ సంఘానికి చెందిన దాదావు యాభై మంది జర్నలిస్టులు, సీనియర్ జర్నలిస్టు దామెర రాజేందర్ తో పాటు వివిధ పత్రికలకు చెందిన జర్నలిస్టులు ఫెడరేషన్ లో చేరారు. వీరందరికి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య సభ్యత్వం ఇచ్చి సంఘంలోకి ఆహ్వానించారు.

## ఐపీఎస్‌ల ఉత్తర్వులను నిలుపుదల చేయలేం

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: ఐపీఎస్ల పిటిషన్లపై విచారణను తెలంగాణ హైకోర్టు ముగించింది. భూదాన్ భూములను నిషేధిత జాబితాలో ఉంచాలని సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను నిలువుదల చేయడానికి నిరాకరించింది. సింగిల్ బెంచ్ ఉత్తర్వులపై అదే బెంచ్లో వెకేట్ పిటిషన్ వేసుకోవచ్చని పేర్కొంది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం గ్రామంలోని సర్వే నంబర్ 194లో పలువురు ఐపీఎస్ అధికారులు భూములు కొనుగోలు చేశారు. ఇవి భూదాన్ భూమని.. కొనుగోలులో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ ఇటీవల హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై ఈ నెల 24న విచారణ చేపట్టిన న్యాయస్థానం.. 27 మంది అధికారులకు చెందిన భూములను నిషేధిత జాబితాలో పెట్టాలని ఆదేశించింది. అవి భూదాన్ భూములే అని పేర్కొంది. ఈ మేరకు జస్టిస్ భాస్కరరెడ్డి సింగిల్ బెంచ్ ధర్మాసనం తీర్పు వెలువరించింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ తాజాగా కొందరు ఐపీఎస్ అధికారులు హైకోర్టును ఆశ్రయించారు. వీరిలో రవిగుప్తా, మహేశ్ భగవత్, శిఖా గోయల్, తరుణ్ జోషి, రాహుల్ హెగ్డే, స్వాతి లక్రా, సౌమ్యా మిశ్రా ఉన్నారు. ఆ భూములు భూదాన్వి కాదని, పట్టా భూములేనంటూ ఆ ఐపీఎస్ అధికారులు హైకోర్టుకు నివేదించారు. సర్వే నంబరు 194లో 16, 20, 18 గుంటల విస్తీర్ణాలతో కొనుగోలు చేశామన్నారు. దీనికి సంబంధించిన విక్రయ ఒప్పందపత్రాలు కూడా ఉన్నాయని తెలిపారు. ఈక్రమంలో బుధవారం విచారణ చేపట్టిన హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను నిలువుదల చేయడానికి నిరాకరించింది.

# అంగన్వాడీకి వేసవి సెలవులు




తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః అంగన్వాడీ చిన్నారులకు వేసవి సెలవులు ప్రకటించిన ప్రభుత్వం. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు అంగన్వాడీ చిన్నారులకు నెల రోజుల పాటు సెలవులు ప్రకటించింది. పేరెంట్స్, అంగన్వాడీ యూనియన్ల విజ్ఞప్తి మేరకు సెలవులు ప్రకటించిన ప్రభుత్వం. మహిళా అభివృఎద్ధి, శిశు సంక్షేమ శాఖ కమిషనరేట్ లో బుధవారం నాడు అంగన్వాడీ యూనియన్లతో డైరెక్టర్ కాంతి వెస్లీ సమీక్ష నిర్వహించారు. ఎండలు మండుతున్న నేపథ్యంలో మే 1 నుంచి సెలవులు ప్రకటించినట్లు తెలిపారు. అంగన్వాడీ లబ్దిదారులకు పౌష్టికాహారం అందించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు టేక్ హోం రేషన్ ద్వారా గుడ్లు, సరుకుల సరఫరా చేయనున్నట్లు తెలిపారు. సెలవు కాలంలో అంగన్వాడీ టీచర్లకు ఇతర విధులు అప్పగించనున్నట్లు తెలిపారు. ఇంటింటి సర్వే, హోం విసిట్స్, అంగన్వాడీ లో చేర్చే చిన్నారుల గుర్తింపు వంటి విధులను విధిగా నిర్వర్తించాలని టీచర్లకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ నిర్ణయంతో వేసవి నుంచి లబ్దిదారులకు, సిబ్బందికి ఉపశమనం లభించింది. అంగన్వాడీ చరిత్రలోనే తొలి సారిగా సెలవులు, త్వరలో ఉత్తర్వులు జారీ అయ్యాయి. అంగన్వాడీ లకు సెలవులు ప్రకటించిన ప్రభుత్వానికి, చొరవ చూపిన మంత్రి సీతక్కకు ప్రత్యేక కృఎతజ్ఞతలు తెలిపిన అంగన్వాడీ యూనియన్లు.

## బసవేశ్వరుడు సామాజిక విప్లవకారుడు : కేసీఆర్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః కుల, వర్ణ, లింగ వివక్షను వ్యతిరేకించిన సామాజిక అభ్యుదయ వాది, వీరశైవ లింగాయత్ ధర్మ వ్యవస్థాపకుడు, బసవేశ్వరుని జయంతిని పురస్కరించుకుని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బసవన్నచేసిన సామాజిక కృఎషిని కేసీఆర్ స్మరించుకున్నారు. ధార్మిక ప్రవచనాలు, వచన సాహిత్యం, కార్యాచరణ ద్వారా సమానత్వం కోసం పాటుపడిన సామాజిక విప్లవకారుడు బసవన్నఅని కొనియాడాదరు. ప్రజా సంక్షేమం కోసం పాటుపడిన దార్శనిక పాలకుడిగా ప్రజల మన్ననలు అందుకున్నాడని తెలిపారు. బసవేశ్వరుని ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని కేసీఆర్ తెలిపారు.



# పేదల సొంత ఇల్లు కలేనా.?

● ఇందిరమ్మ పాలనలో ఇంటి స్థలం ఇవ్వరా? ● ఇల్లు లేని పేదలకు 100 గజాల స్థలం పట్టాలు ఇవ్వాలి
● ప్రభుత్వ భూములు.. పేదలకు ఇవ్వాలని ఇందిరా పార్క్ వద్ద భారీ ధర్నా
● ధర్నాకు మద్దతు తెలిపిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః పేదలకు సొంత ఇంటి కల కలగానే మిగిలి పోయిందని, అర్హులైన ప్రతీ పేద కుటుంబానికి ఇంటి స్థలం ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృఎష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నివసించే ఇల్లులేని పేదలకు 100 గజాల స్థలాలు ఇవ్వాలని, ప్రభుత్వ భూములు అమ్మరాదని డిమాండ్ చేశారు. పేదలకు ఇళ్ళ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నేడు వందలాది మండి ఇళ్ళు లేని పెద వారు పెద్ద యెత్తున్న ఇందిరాపార్క్ వద్ద భారీ ధర్నా జరిపారు. ఈ ధర్నా కు ఇల్లు లేని గుడిసె వాసుల సంఘం సమావేశంలో నీలం వెంకటేష్, భాకీ రవి ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో ఆర్. కృఎష్ణయ్య ప్రసంగించారు. హైదరాబాదులో గతంలో కాచువన్ సింగారంలో, తట్టి అన్నారం. ఆర్కే నగర్ ఇళ్ల పట్టాలు ఇచ్చిన ప్రభుత్వం స్థలాలు కేటాయించకుండా పొజిషన్ 'ఇవ్వకుండా 4 వేల మందికి మొండి చెయ్యి చూపారు. వీరికి వెంటనే స్థలాలు చూపించి పట్టాలు ఇవ్వాలని కోరారు. పట్టాలు ఇవ్వడం అలాగే కుంట్లూరులో కూడా పేదలు గుడిసెలు వేసుకున్న వారికి ఇల్లు పట్టా కాలిపోయిన వారికి ఇంటికి లక్షా నష్ట పరిహారం ఇవ్వాలని కోరారు. బతుకుతెరువు కోసం హైదరాబాదు నగరానికి వలస వచ్చిన వేలాదిమంది ప్రజలు సొంత ఇల్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇండ్లలో పాచిపనులు చేస్తూ దుర్భర జీవితాన్ని గుడువుతున్న బలహీనవర్గాల ప్రజలు ఇంటి అద్దె చెల్లించలేక అష్టకష్టాలు పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతామని, ప్రజాపాలనని గొప్పలు చెప్పుకున్న ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవని విమర్శించారు. ఇప్పటికి 18 నెలలు గడుస్తున్నా ఏ ఒక్కరికి కూడా ప్రభుత్వం, ఇంటి స్థలం ఇవ్వలేదన్నారు. ఒకవైపు పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు కేటాయించక పోవడంతో ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వ స్థలాలను వేలం వేసి దొరలకు వందల కోట్ల రూపాయలకు అమ్ముకుంటూ ఉన్నారు. ప్రభుత్వ స్థలాలు ఇల్లు లేని పేద ప్రజలకు కేటాయించాలి. కానీ వేలం వేయడం, ప్రభుత్వానికి అమ్మే హక్కు ప్రభలేదు. ప్రభుత్వ స్థలాలు అమ్మరాదని వ్యతిరేకిస్తూ ప్రజలందరూ తిరుగుబాటు చేయాలని కృఎష్ణయ్య విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ మహానగరంలో 6 లక్షల మంది పేద ప్రజలు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చెందిన పేద ప్రజలు ఇంటి అద్దెలు చెల్లించలేక బ్రతుకు భారమై జీవిస్తుంటే ప్రజాపాలన పేరుతో రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు అమ్ముకుంటూ రాష్ట్రాన్ని దోపిడి చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేద ప్రజల జీవితాల్లో మార్పు వస్తుందని ప్రజల జీవితాల్లో వెలుగులు నిండుతాయని ఇళ్ల పట్టాలు వస్తాయని ఆశించి ఇందిరమ్మ రాజ్యం కావాలని రాష్ట్రంలోని పేద ప్రజలందరూ హస్తం గుర్తుకు ఓటేసి అధికారం తీసుకొస్తే ఈరోజు అదే రాష్ట్రాన్ని దగా చేస్తూ నాయకుల పొట్టలు నింపుతూ పేద ప్రజల కడుపు కొడుతూ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. 2002 నుంచి 2004 సంవత్సరంలో బీసీ సంక్షేమ సంఘం కృఎష్ణన్న, గుడిసె వాసుల సంఘం అధ్యక్షులు బాకీ రవి ద్వారా పోరాటం చేసి ఉప్పల్ మండలంలోని జైపూర్ కాలనీ నాగోల్ దగ్గర పత్తులగూడ గ్రామంలో దాదావు రెండువేల మంది కూలీలు పని చేసుకునే పేద ప్రజలు అసంఘటిత కార్మికులు గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తుండేవారు. అక్కడ జీవిస్తున్న ప్రజలందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని అప్పటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గారికి విన్నవించగా నాటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గారు పేద ప్రజల గుడిసెలను సందర్శించి వారికి సామాజిక ఆర్థిక సర్వే జరిపించి ఆందోళన చేస్తున్న 3000 మంది అర్హులైన వారిని గుర్తించి వారికి పట్టా జారీ చేసి ఘట్ కేసర్ మండలం, కాచువాని సింగారం గ్రామంలో ప్రభుత్వ స్థలం సర్వే నెం. 66లో భూమిని కేటాయించి, పట్టాలు ఇచ్చారు. పొజిషన్ ఇవ్వలేదు. కానీ అక్కడ కొద్దిమంది గ్రామస్తులు పేద ప్రజలని గుడిసెలు వేసుకోకుండా అడ్డుకొన్నారు. 2002లో పట్టాలు పొందిన 3000 మంది పేద ప్రజలు పొజిషన్ కోసం అంచెలంచెలుగా అనేక పోరాటాలు చేసినప్పటికీ ఇప్పటికీ పట్టాలు పొందిన నిరుపేద ప్రజలకు ప్రభుత్వం వారు ఇళ్ల స్థలాలు పొజిషన్ చూపించలేకపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 2003-2004 సంవత్సరంలో ప్రభుత్వం వారిచే పట్టాలు పొందిన పేద ప్రజలకు స్థలం కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.ఈ మహాధర్నాలో నీల వెంకటేష్, భాకి రవి, గోరేగే మల్లేష్, అనంతయ్య, రాజేందర్, భూపేష్ సాగర్, సతీశ్, ఉమేశ్, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బీసీల పోరాటం ఫలించింది

### బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః జన గణనలో కుల గణన చేపట్టాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, ఇది బీసీల పోరాట ఫలితమే అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బీసీల పోరాటం ఫలించిందని తెలిపారు. జాతి జనగణనలో సమగ్ర కులగణన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. ఇప్పటికైనా గొప్ప నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు అని తెలిపారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని ఢిల్లీలో బీసీలు ధర్నా చేయడంతో కేంద్రం దిగి వచ్చింది అన్నారు. తెలంగాణ, బీహార్ రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర కులగణన చేపట్టడంతో కేంద్ర ప్రభుత్వం పై మరింత వత్తిడి పెరిగిందన్నారు. ఇప్పటికైన సామాజిక రిజర్వేషన్ల పై విధించిన 50% పరిమితిని ఎత్తివేసి, తెలంగాణలో 42%, బీహార్ లో 65% రిజర్వేషన్లకు కేంద్రం ఆమొందించాలని కోరారు. దేశవ్యాప్తంగా కులగణన మొదలు పెట్టి, బీసీ రిజర్వేషన్లు జనాభా ధమాషా ప్రకారం పెంచే వరకు దేశ వ్యాప్తంగా బీసీల పోరాటాన్ని ఆపేదిలేదని గుజ్జ సత్యం స్పష్టం చేశారు.

సూర్య
హైదరాబాద్
గురువారం
1 మే 2025




## వాహనదారులకు డిజిటల్ సేవలు : మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కేంద్రీకృతం పోర్టల్ వాహన్ సారథిలోకి నేడు ( ఏప్రిల్ 30)న తెలంగాణ రాష్ట్రము చేరింది. సికింద్రాబాద్లో ఉన్న ఆర్టీఏ కార్యాలయంలో పైలెట్ ప్రాజెక్ట్ గా సారథి పోర్టల్ ప్రారంభోత్సవం చేసారు మంత్రి పొన్నం ప్రభాకర్. రాష్ట్రంలో వాహనదారులకు డిజిటల్ సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు కొత్తగా సారథి పోర్టల్ ను లాంచ్ చేశారు. వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్ అన్ని సేవలను సులభతరం చేసేందుకు ఈ పోర్టల్ ఉపయోగపడుతుంది. ఈ కార్యక్రమానికి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ యాదవ్, ఎమ్మెల్యే శ్రీ గణేష్, ప్రిన్సిపాల్ సెక్రెటరీ వికాస్ రాజ్, ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ సురేందర్ మోహన్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లతోపాటు రవాణా శాఖ అధికారులు హాజరయ్యారు. ఈ వాహన్ సారథి పోర్టల్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డ్రైవింగ్ లైసెన్సు, వాహన రిజిస్ట్రేషన్లు సులభతరం చేయడంలో దోహద పడనుంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని ఆర్టీఏ కార్యకలాపాలను ఆటోమేట్ చేస్తుంది. ఇందులో వాహనాలకు సంబంధించి పర్మిట్లు, అలాగే డ్రైవింగ్ స్కూల్ లైసెన్సు వంటి సేవలు అందుబాటులో ఉంటాయి. ఇప్పటికే ఈ పోర్టల్ లో దేశంలోని దాదావు అన్ని రాష్ట్రాలు అనుసంధానమైనా.. ఇన్ని సంవత్సరాల తర్వాత జాతీయ పోర్టల్ లో చేరాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జాతీయ సమాచార కేంద్రం ద్వారా వాహనాలకు, అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లకు సంబంధించిన అన్ని రకాల వివరాలన్నింటిని ఈ పోర్టల్ నమోదు చేయనుంది. ఈ పోర్టల్ ద్వారా దేశంలోని ఒక రాష్ట్రం నుంచి ఇంకో రాష్ట్రానికి వాహన రిజిస్ట్రేషన్ బదిలీ, డ్రైవింగ్ లైసెన్స్ రెన్యూవల్, అడ్రస్ మార్పుల వంటి పనులను చేసుకునే అవకాశం కలగనుంది

# తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

● బాలికల హవా.. సత్తా చాటిన గురుకులాలు ● టెన్త్ ఫలితాలు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి
● గతేడాది కంటే 1.47 శాతం అధికం. 92.78 శాతం ఉత్తీర్ణత

తెలంగాణ బ్యూరో(ప్రతినిధి : తెలంగాణలో 2024లోని టెన్త్ ఫలితాలు తాజాగా విడుదలయ్యాయి. ఈ ఏడాది టెన్త్ పరీక్షలకు వచ్చిన 9.85 లక్షల మంది విద్యార్థుల్లో 92.78 శాతం ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాది కంటే ఈ శాతం 1.47 పాయింట్లు మెరుగుదలని సూచిస్తోంది, ఇది విద్యా రంగంలో తెలంగాణ రాష్ట్రం చేసిన ప్రగతి చాటుతుంది. ఈ ఫలితాలను తెలంగాణ రాష్ట్ర విద్యామంత్రి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారికంగా ప్రకటించారు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 5,07,107 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, వీరిలో రెగ్యులర్ , ప్రైవేట్ అభ్యర్థులు ఉన్నారు. విడుదలైన ఫలితాల ప్రకారం, రెగ్యులర్ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం 92.78 శాతంగా నమోదైంది. ఇది గత ఏడాది నమోదైన 91.31 శాతం ఉత్తీర్ణతతో పోలిస్తే గణనీయమైన పెరుగుదల, దాదావు 1.47 శాతం అధికం. ఫలితాల వివరాల్లోకి వెళితే, ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈసారి కూడా బాలికలు తమ ఆధిపత్యాన్ని నిలువుకున్నారు. బాలురు 91.32 శాతం ఉత్తీర్ణత సాధిస్తే, బాలికలు 94.26 శాతం ఉత్తీర్ణతతో వారిని అధిగమించారు. రెగ్యులర్ విద్యార్థుల్లో బాలికల ఉత్తీర్ణత శాతం బాలుర కంటే 2.94 శాతం అధికంగా ఉండటం విశేషం. ఇక ప్రైవేట్ విద్యార్థుల విషయానికి వస్తే, వారి మొత్తం ఉత్తీర్ణత శాతం 57.22 శాతంగా ఉంది. ఇక్కడ కూడా బాలికలే పైచేయి సాధించారు. ప్రైవేట్ బాలురు 55.14 శాతం ఉత్తీర్ణత సాధిస్తే, బాలికలు 61.70 శాతం ఉత్తీర్ణతతో వారి కంటే 6.56 శాతం అధికంగా రాణించారు. పాఠశాలల వారీగా ఫలితాలను పరిశీలిస్తే, రాష్ట్ర వ్యాప్తంగా అత్యధికంగా 4,629 పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణతను నమోదు చేశాయి. ఇది విద్యా వ్యవస్థలో సానుకూల ధృవీకరణను తెలియజేస్తుంది. అయితే, మరోవైపు రెండు పాఠశాలలు మాత్రం ఒక్క విద్యార్థిని కూడా ఉత్తీర్ణత సాధించకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఈ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరచడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. జిల్లాల వారీగా ఫలితాలను విశ్లేషిస్తే, మహబూబాబాద్ జిల్లా రాష్ట్రంలోనే అత్యధికంగా 99.29 శాతం ఉత్తీర్ణతతో అగ్రస్థానంలో నిలిచింది. ఈ జిల్లా విద్యా రంగంలో ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నట్లు ఫలితాలు తెలియజేస్తున్నాయి. దీనికి విరుద్ధంగా, వికారాబాద్ జిల్లా అత్యల్పంగా 73.97 శాతం ఉత్తీర్ణతను నమోదు చేసింది. ఈ జిల్లాలో విద్యా ప్రమాణాలను పెంచడానికి ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ప్రాంతాల మధ్య ఉన్న ఈ వ్యత్యాసాలను తగ్గించడానికి ప్రభుత్వం సమగ్రమైన ప్రణాళికలు రూపొందించాలని విద్యా నిపుణులు సూచిస్తున్నారు. ఈసారి ఫలితాల్లో గురుకుల పాఠశాలలు తమ సత్తాను మరోసారి చాటాయి. దాదావు 98.7 శాతం ఉత్తీర్ణతను నమోదు చేసి, సాధారణ పాఠశాలలకు ఆదర్శంగా నిలిచాయి. క్రమశిక్షణతో కూడిన విద్య, ప్రత్యేక శిక్షణ , నిష్ణాతులైన ఉపాధ్యాయుల బోధన ఈ




పాఠశాలల విజయానికి ముఖ్య కారణం. ప్రైవేటు పాఠశాలలు కూడా 94.21 శాతం ఉత్తీర్ణతతో మంచి ఫలితాలు సాధించాయి. అయితే, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల ఫలితాలు ఆశించిన స్థాయిలో లేకపోవడం గమనార్హం. ఈ పాఠశాలల్లో విద్యా సౌకర్యాలు మెరుగుపరచడం, ఉపాధ్యాయుల కొరతను అధిగమించడం , విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం ద్వారా ఫలితాలు మెరుగుపరచవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఎట్టకేలకు బీసీ కులగణనకు మోక్షం?

● దేశవ్యాప్త కుల గణన చేపడతామని కేంద్ర మంత్రి ప్రకటన ● కుల గణన కోసం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న బీసీలు
● కుల గణన ప్రకటనతో హర్షం వ్యక్తం చేస్తున్న బీసీ సంఘాల నేతలు ● అమిత్ షా, మోహన్ భగవత్ లను ఒప్పించాను
● రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ● బీసీ దేశవ్యాప్త బీసీ కుల గణనపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం స్వాగతం ● బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు
● ఢిల్లీలో దీక్షతోనే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చింది ● బీసీ ఆజాది ఫెడరేషన్ చైర్మన్ జక్కని సంజయ్ కుమార్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఎట్టకేలకు బీసీ కుల గణనకు మోక్షం లభించే అమృ్యాఎత ఘడియలు వచ్చేసాయి. భారత స్వతంత్ర అనంతరం ఇప్పటి వరకు బీసీ కుల గణన చేపట్టని పరిస్థితుల్లో ప్రజలే తామెంతో తమకంతా అన్న విధంగా పోరాటం చేస్తున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు పోటా పోటీగా బీసీ ఉద్యమాన్ని తమ భుజ స్కందాలపై వేసుకొని పోరాటం చేయడం ఒకటైతే బీసీ పోరాట సంఘాలు దశాబ్దాల పాటు చేస్తున్న పోరాటానికి కేంద్ర ప్రభుత్వం శుభ చూచికంగా ఒక ప్రకటన విడుదల చేసింది. దేశవ్యాప్త కుల గణనపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై కేంద్ర సమాచార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాతో మాట్లాడారు. దేశ వ్యాప్తంగా, వివిధ రాష్ట్రాల్లో చేపట్టాల్సిన అభివృ్యాఎద్ధి పనులకు సంబంధించి కూడా నిర్ణయాలు తీసుకుంది. ఈ నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.

కుల గణనకు సంబంధించి ఇవాళ కేంద్ర మంత్రి వర్గం పెద్ద ప్రకటన చేసింది. జనాభా లెక్కల్లో భాగంగా కుల గణన కూడా చేస్తామని కేంద్రం పేర్కొంది. పారదర్శకంగా కులగణన జరగాలని కేంద్రం భావిస్తోంది. ఇందు కోసం సర్వేలపై ఆధారపడకుండా జనాభాలెక్కలలోనే ఈ విషయం నిర్ధారణ చేసుకుంటే సామాజిక సమతుల్యతకు ఆస్కారం లభిస్తుందని కేంద్రం నిర్ణయానికి వచ్చింది. వివిధ రాష్ట్రాల్లోని కాంగ్రెస్ సర్కార్లు తీసుకొచ్చే సర్వేలు చాలా లోపభూయిష్టంగా ఉన్నాయని, దీని వల్ల సమాజ శ్రేయస్సు దెబ్బతినే అవకాశం ఉందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. తదుపరి జనాభా లెక్కల్లో కుల సర్వేను కూడా చేర్చాలని కేబినెట్ తీసుకున్న నిర్ణయం చారిత్రకమని అశ్విని వైష్ణవ్ అన్నారు. ఇవాళ (బుధవారం) న్యూఢిల్లీలో జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలని వివరిస్తూ కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్.. రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ రాబోయే జనాభా లెక్కింపులో కుల గణనను చేర్చాలని నిర్ణయించింది అన్నారు. కుల గణనను రాజకీయం చేసినందుకు ఆయన కాంగ్రెస్ పార్టీని తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ పాలిత తెలంగాణ, కర్ణాటకలో నిర్వహించిన సర్వేలు దేశ భవిష్యత్తుకు ప్రమాదకరమన్న ఆయన.. కాంగ్రెస్ దాని కూటమి భాగస్వాములు కుల గణనను రాజకీయ సాధనంగా మాత్రమే ఉపయోగించుకున్నాయని అందరికీ తెలుసు. కొన్ని రాష్ట్రాలు కులాలను లెక్కించడానికి సర్వేలు నిర్వహించాయి. కొన్ని రాష్ట్రాలు దీన్ని బాగా చేశాయి, మరికొన్ని రాష్ట్రాలు పారదర్శకంగా లేని విధంగా రాజకీయ కోణం నుండి మాత్రమే ఇటువంటి సర్వేలను నిర్వహించాయి. ఇటువంటి సర్వేలు సమాజంలో సందేహాలను సృ్యాఎష్టించాయి. మన సామాజిక నిర్మాణం రాజకీయాల వల్ల చెదిరిపోకుండా చూసుకోవడానికి, సర్వేలకు బదులుగా కుల గణనను జనాభా గణనలో చేర్చాలి అని మంత్రి అన్నారు. కులాల జనాభా లెక్కించి ఆ సంఖ్య ఆధారంగా సంక్షేమ పథకాలు అందించాలని విపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు కొంత కాలంగా కోరుతున్న వేళ కేంద్రం ఈ నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశమైంది. కుల గణనకు సంబంధించిన అంశంతోపాటు కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు చేసింది. సిల్చార్– షిల్లాంగ్ హైస్పీడ్ కారిడార్కు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అసోం– మేఘాలయా మధ్య కొత్త హైవేకు అనుమతిచ్చింది కేంద్ర క్యాబినెట్. చెరకు రైతులకు కనీస మద్దతు ధర పెంపుకు ఆమోదం తెలిపింది కేంద్ర మంత్రివర్గం. కేంద్ర ప్రభుత్వం వచ్చే జనగణన లొ కులగనన చేస్తామని ప్రకటించడం ఒక చారిత్రక నిర్ణయం తీసుకున్నందుకు కృ్యాఎతజ్ఞతలు. భారతదేశంలో చివరి కులగనన 1931 లో జరిగింది. ఆ తర్వాత ఇప్పుడు రాబోయే సెన్సెస్ లో జరువుతామనడం సంతోషకరమైన విషయం ఈ కులగనన జరపాలని బీసీ ఇంటలెక్చువల్ ఫోరం మొదటి నుంచి కూడా పోరాడుతూ ఉంది జూలై 31 తేదీ 2024 రోజున మొట్టమొదట తాజ్ కృ్యాఎష్ణ హోటల్లో మీటింగ్ పెట్టిభారత ప్రభుత్వం కులగనన జరపాలని తీర్మానించడంజరిగింది ఆరోజు ఉంటే సమావేశం లొ తీన్మార్ మల్లన్న, జాజుల శ్రీనివాస్ గౌడ్ , వి హన్మంత్ రావు ,జస్టిస్ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.అలాగే బిసి ఇంటెలెక్చ్యువల్ ఫోరమ్ ఆధ్వర్యములో భారత రాజధాని న్యూఢిల్లీలో కూడా డిసెంబర్ 11వ తేదీన రాజ్యాంగ క్లబ్ లో సెన్సెస్ పైన ఒక జాతీయ సదస్సు నిర్వహించడం జరిగింది. అలాగే డిసెంబర్ 12వ తేదీన ఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది .ఏప్రిల్ 2 ,2025 వ తేదీన జాజుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నాలో పాల్గొనటం జరిగింది అలాగే ఏప్రిల్ 3 న నేషనల్ ఓబీసీ స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షులు జి కిరణ్ కుమార్ తో కలిసి సంయుక్తంగా మరో సారి రాజ్యాంగ క్లబ్ లొ కులగణన పై జాతీయ సెమినార్ నిర్వహించారు కులగణన ఆవశ్యకత పై బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం ఫౌండర్ చైర్మన్ చిరంజీవులు గారు అనేకమైన వ్యాసాలు పేపర్లో రాయడం కూడా జరిగింది. అనేక సమావేశాలలో పాల్గొనటం జరిగింది అదేవిధంగా ఈ కులగణన జరపాలనే డిమాండ్ పై అన్ని బిసి,మరియు కుల సంఘాలు పూర్తిస్థాయిలో ఉద్యమాలు చేయడం జరిగింది .ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఒక మంచి నిర్ణయం తీసుకుంది .ఈ సెన్సుస్ ద్వారా గత 77 ఏళ్లుగా ఎవరు లాభపడింది,ఎవరు నష్టపోయిన లెక్కలు బహిర్గత మావుతాయి బీసీ ల లెక్కల తో బాటు వారి సామాజిక,ఆర్థిక,రాజకీయ వెనుక బాటు తనం కూడా తేట తెల్లమయి భారత దేశం లొ ఒక సామాజిక విప్లవమునకు నాంది పలుక బోతుంది. ఇది భారతీయ సమాజం నకు ఒక ఎక్స్ రే రోగం తెలిస్తేనే మందు ఇవ్వ వచ్చును. అందువలన వెనుక బడిన బిసి ల అభివృ్యాఎద్ధి, సంక్షేమానికి దోహదం చేసే ఒక మంచి నిర్ణయం కానీ బీసీలు ఈ సెన్సస్ సక్రమంగా జరిగేలాగా జాగ్రత్తతో ఉండాలి .అలాగే ఈ సెన్సస్ లొ కుల గణన అనేది ఒక జాతీయ అంశంగా 20 24వ ఎన్నికల్లో మార్చినటువంటి రాహుల్ గాంధీ కీ కూడా ఈ సందర్భంగా ప్రత్యేకమైనటువంటి అభినందనలు తెలిపారు.

## కుల గణనను స్వాగతిస్తున్నాం : ఆర్. కృష్ణయ్య



భారత కేంద్ర ప్రభుత్వ మంత్రివర్గం ప్రకటించిన కుల గణన తీర్మానాన్ని స్వాగతిస్తున్న యంపి ఆర్ కృాఎష్ణయ్య అన్నారు, కుల గణన కోసం జాతీయ స్థాయిలో పని చేసిన బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ను ఈ రోజు హైదరాబాద్ లోని బీసీ భవన్ లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, యంపి ఆర్ కృ్యాఎష్ణయ్య అభినందించారు, ఈ సందర్భంగా ఆర్ కృ్యాఎష్ణయ్య మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని అనేక పోరాటాలు చేశామని కేంద్ర ప్రభుత్వం కుల గణన చేయడాన్ని తాము స్వాగతిస్తున్నామని అన్నారు, బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ గతంలో కుల గణన సాధన కోసం ఢిల్లీలోని అన్ని రాజకీయ పార్టీలను కలుస్తూ పార్టీల మద్దతును కూడా గట్టమని అన్ని రాజకీయ పార్టీలు ఈ డిమాండ్కు మద్దతు తెలిపాయని, ఆర్ఎస్ఎస్ కూడా మద్దతు తెలిపిందని, రాష్ట్రపతి, ప్రధానమంత్రి లకు కోటి సంతకాలతో వినతి చేశామని, కేంద్ర మంత్రివర్యులు అమిత్ షా, కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రివర్యులు రాం దాస్ అతవలే, బిల్ వర్మలను పదుల సార్లు కలిసి వినతి చేశామని అదే విధంగా జంతర్ మంతర్ ధర్నాలు, డిల్లీలో, హైదరాబాదులో సదస్సులు తెలంగాణలోని అన్ని జిల్లాల్లో సత్యాగ్రహ దీక్షలు చేశామని, గతంలో తెలంగాణలో 12 రోజుల ఆమరణ దీక్ష చేశామని, ఢిల్లీలో 22 రోజుల సత్యాగ్రహ దీక్ష చేశామని అనేక పోరాటాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని కుల గణన చేపడుతూ తీర్మానం చేయడానికి స్వాగతిస్తున్నామని కేంద్ర ప్రభుత్వానికి కృ్యాఎతజ్ఞతలు తెలువుతున్నామని ప్రకటించారు, అదే రకంగా చట్టసభల్లో బీసీల వాటా కోసం, విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాల్లో మేమెంతో మాకంత వాటా అనే నినాదంతో పోరాటం చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రజక రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే, బీసీ ఆజాద్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు కుడికాల భాస్కర్, వ్యాసబట్టు మధుసూదన్ రాజు, చిలకమర్రి శ్రీనివాస్, జిలకల లక్ష్మణరావు, సాయిబాబా, మురళి, కత్తుల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు గొప్ప గుర్తింపు కులగణనపై ఎంపీ ఈటల స్పందన



స్వతంత్ర భారతదేశంలో 48 ఏళ్లు ఈ దేశాన్ని పాలించిన పార్టీ కాంగ్రెస్. వారు అధికారంలో ఉన్నప్పుడు ఏనాడు బీసీల జనగణన చేపట్టలేదు. అణగారిన వర్గాలకు ఛాంపియన్ అని చెప్పి బీసీ ఎస్సీ ఎస్టీల ఓట్లు కొల్లగొట్టారు. అధికారంలో ఉన్నప్పుడు చేయకుండా ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత ముసలికన్నీరు కారుస్తున్నారు. బీజేపీ 2014 లో ఒక ఓబీసీ బిడ్డను ప్రధానమంత్రిని చేసింది. కేంద్ర మంత్రివర్గంలో 27 మంది ఓబీసీలను, 12 మంది ఎస్సీలను, 8 మంది ఎస్టీలను, 5 మంది మైనారిటీలకు స్థానం కల్పించారు. 60 శాతం మంది ఓబీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు మంత్రివర్గంలో స్థానం కల్పించి గౌరవం ఇచ్చారు. 2014 లో ఒక దళిత బిడ్డను 2021 లో ఆదివాసి అడవి బిడ్డను రాష్ట్రపతులను చేసిన ఘనత కూడా భారతీయ జనతా పార్టీకి దక్కుతుంది. ముసలికన్నీరు కార్చే కాంగ్రెస్ కి చెంపపెట్టు లాగా దేశంలో కులగణన చేపట్టనుంది. ఇది హర్షణీయం ఓబీసీలకు గొప్ప గుర్తింపు రాజకీయ సామాజిక విద్య ఉద్యోగాల పరంగా ఓబీసీలకు అవకాశాలు మరింత పెరుగుతాయి. కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాము.మోదీ కి మంత్రులకు కృ్యాఎతజ్ఞతలు. బీజేపీ ఒక్కటే అణగారిన వర్గాలకు అండగా ఉంటుందని ఇది నిరూపించింది.

## కేంద్ర నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం కటకం నర్సింగరావు



మన ఆలోచన సాధన సమితి (మాస్) కేంద్రంలోలో, ఉన్న బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగనన చేయడానికి ముందుకు రావడం హర్షించదగ్గ విషయమని దీనికి సహకరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా గారికి మరియు కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ, కులగననను రాష్ట్ర ప్రభుత్వాల లాగా కాకుండా, కేంద్ర ప్రభుత్వమే పగడ్బంతిగా నిర్వహించాలని మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు కేంద్ర ప్రభుత్వానికి సూచించడం జరిగింది.

## ఇది బీసీల పోరాట విజయం : జాజుల శ్రీనివాస్ గౌడ్



ఆలస్యంగానైనా కులగనణన పై చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు ప్రధాని మోడీకి ధన్యవాదాలు. త్వరలో చేపట్టబోయే జనాభా లెక్కల్లో కులగణన కూడా చేపట్టాలని ఈరోజు ఢిల్లీలో జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నందుకు స్వాగతిస్తున్నామని, ఆలస్యంగా నైనా చారిత్రాత్మక నిర్ణయం ప్రకటించినందుకు భారత ప్రధాని నరేంద్ర మోడీ గారికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నరేంద్ర మోడీ గారికి ధన్యవాదాలు తెలిపారు కులగనాన చేపట్టాలని, జనాభా దామాష్ ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచాలని దశాబ్దాలుగా బీసీలు ఉద్యమిస్తున్నారని, ముఖ్యంగా ఏప్రిల్ రెండవ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీల పోరుగర్జన పేరుతో మహాధర్నా చేపట్టడం జరిగిందని, దేశవ్యాప్తంగా వేలాది మంది పాల్గొన్న ఈ ధర్నకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పాల్గొనడం జరిగిందని, దీనితో కులగనణ డిమాండ్ దేశవ్యాప్తంగా చర్చ జరగడమే కాకుండా,కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచినట్లుగా తాము భావిస్తున్నామని జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఇదే కాకుండా దేశవ్యాప్తంగా బీహార్, తెలంగాణ రాష్ట్రాలు ఇప్పటికే కూలగణన చేపట్టాయని దీంతో కేంద్ర ప్రభుత్వం కూడా అనివార్యంగా కులగనణ చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు కులగలను రాజకీయంగా వాడుకోకుండా సమగ్ర కులగణన చేపట్టి బీసీ రిజర్వేషన్లను జనాభా దామాషా ప్రకారం పెంచేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక రిజర్వేషన్లకు 50% పరిమితి విధించారని, ఈ కులగణన ద్వారా 50% పరిమితి ఎత్తివేసి, ఎవరి జనాభా దామాషా ప్రకారం వారికి రిజర్వేషన్లు కల్పించాలని జాజుల కోరారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా దేశవ్యాప్తంగా కులగనణ డిమాండ్ ను జాతీయ స్థాయిలో ఒక ఎజెండా అంశం గా తీసుకొచ్చారని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ కీ కూడా ధన్యవాదాలు తెలువుతున్నట్లు ఆయన అన్నారు.

## తెలంగాణ చేసింది - దేశం అనుసరిస్తుంది
## - కులగణనపై మోడీకి రేవంత్ థాంక్స్



హైదరాబాద్ : జనాభా లెక్కల్లో కులగణన కూడా చేయాలన్న కేంద్ర నిర్ణయం పట్ల ముఖ్యమంత్రి రేవంతడ్డి సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ నేడు చేసింది, రేవు దేశం అనుసరిస్తుందని రుజువైందని సీఎం వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర కేబినెట్కు ధన్యావాదాలు తెలువుతూ సీఎం ఎక్స్లో ట్వీట్ చేశారు. కులగణన కోసం కాంగ్రెస్ పార్టీ దిల్లీలోని జంతర్ మంతర్లో ఆందోళన చేయడంతో దేశవ్యాప్తంగా పోరాటం చేసిందన్నారు. రాహుల్గాంధీ ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ తన విజన్ను పాలసీగా వచ్చేలా చేయడం గర్వకారణమని సీఎం రేవంతడ్డి అన్నారు.

ఓబీసీల సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న చర్యలు దేశానికి స్ఫూర్తిని కలిగించడంతో పాటు అనుసరించేందుకు అంగీకరించడం గర్వంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని భారత్ జోడో యాత్రలో మొదటిసారి రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని సీఎం ప్రస్తావించారు. రాహుల్ విజన్ మేరకు దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో కులగణన చేపట్టినట్లు రేవంతడ్డి వివరించారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ : బ్రిటిష్ హయాంలో 1931లో కులగణన జరిగిందని అన్నారు. స్వతంత్ర భారతదేశంలో మొదటి కులగణన తెలంగాణలో చేసినట్లు సీఎం పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చేసిన సమగ్ర సామాజిక, ఆర్థిక, కుల సర్వేలో బీసీలు 56.32 శాతం ఉన్నట్లు తేలిందన్నారు. కులగణన నివేదిక ప్రకారం ఓబీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేసినట్లు పేర్కొన్నారు.

## కులగణనకు గ్రీన్ సిగ్నల్ కేంద్రానికి ధన్యవాదాలు
### జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం



జాతీయ జనగణనలో కులగణనను చేర్చాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని మా పూర్తి మద్దతుతో స్వాగతిస్తున్నాము. సామాజిక న్యాయం, సమతా స్థాపన దిశగా ఇదొక గొప్ప ముందడుగు. 1931 తర్వాత దేశ చరిత్రలో ఇదే తొలిసారి కేంద్రం కులగణనపై స్పష్టమైన ప్రకటన చేసింది. దేశంలోని అనేక వర్గాలకు ఈ నిర్ణయం న్యాయాన్ని చేకూర్చనుంది. సమాజంలోని వాస్తవిక పరిస్థితులను పసిగట్టి, సముచిత ప్రాతినిధ్యం కల్పించే మార్గాన్ని ఇది తెరిచినట్టే. ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలో సుమారు 55% జనాభా ఓబిసిలుగా ఉన్నారన్న అంచనాలున్నా, వారి స్థితిగతులపై అధికారిక గణాంకాలు లేవు. పేదలు, వంచిత వర్గాల డేటా లేనిది, విధానాలు లక్ష్యాన్ని మిస్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో కులగణన వాస్తవాల వెలుగులోకి తీసుకురానుంది. ఈ నిర్ణయం ద్వారానే ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారుల దాకా చేరే అవకాశం ఉంది. నిస్సందేహంగా ఇది సామాజిక సమతా సాధనలో మైలురాయి. దీనివల్ల వృాఎద్ధి, ప్రగతిలో భాగస్వామ్యం కల్పించే మార్గాలు విస్తృాఎతంగా మారనున్నాయి. జాతీయ బీసీ సంక్షేమ సంఘం తరఫున ప్రధానమంత్రి మోడీ, కేంద్ర మంత్రివర్గానికి మనఃపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

### దేశంలోని ఇతర రాష్ట్రాలకు
# భూభారతి ఆదర్శం

● సీఎం కోసమో, నా కోసమో కొత్త చట్టాన్ని తీసుకు రాలేదు
● ఇకపై భూ సమస్యలతో ఒక్కరైతు కూడా బాధ పడకూడదనే భూ భారతిని తెచ్చాం ● మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వంలోని ప్రజా పాలనలో కొత్తగా అమలు చేస్తున్న భూ భారతి చట్టాన్ని దేశంలోని ఏ రాష్ట్రమైన ఆదర్శంగా తీసుకునే విధంగా రూపొందించడం జరిగిందని రాష్ట్ర రెవెన్యూ, గృ్యాఎహ నిర్మాణ, పౌర సంబంధాల సమాచారం శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గత ధరణి 2020 చట్టాన్ని నలుగురు వ్యక్తులు, నాలుగు గోడల మధ్య వారి కుటుంబానికి లాభం జరిగేలా దొరలు తెచ్చారని. కానీ తమ ప్రజా ప్రభుత్వం దేశంలోని 18 రాష్ట్రాలకు చెందిన రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి, దేశానికి రోల్ మోడల్ గా భూభారతి చట్టాన్ని రాష్ట్రంలో అమల్లోకి తీసుకు వచ్చామని,భూ సమస్యల పరిష్కారానికి అద్భుతమైనది భూభారతి చట్టం అని ఆయన పేర్కొన్నారు.

బుధవారం మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలోని చిన్న చింత కుంట మండలం అమ్మాపూర్ సమీపంలోని కురుమూర్తి దేవస్థాన సమీపంలో చిన్న చింతకుంట, కౌకుంట్ల మండలాల రైతుల కు భూ భారతి చట్టంపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారానికి అద్భుతమైన చట్టాన్ని అందించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదలకు ఉపయోగపడే విధంగా చట్టాలను అమల్లోకి తీసుకువస్తుందన్నారు. ఈ చట్టంలో ఫలితాలను చూడాలని రాష్ట్రంలోని నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసినట్లు తెలిపారు. భూభారతి చట్టం పై రాష్ట్రం లోని అన్నీ మండలాల్లో అవగాహన సదస్సులను నిర్వహించి కలెక్టర్లు కొత్త చట్టం గురించి రైతులకు చెప్పాలని ఆదేశించడం జరిగిందని, ఈ చివరి రోజు ఈ జిల్లాలో కురుమూర్తి వద్ద సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. నాలుగు పైలెట్ మండలాలలో వచ్చిన భూ సమస్య లను ఎలా పరిష్కరించగలుగుతామో జూన్ 2 తర్వాత మిగతా 28 జిల్లాల్లోని ఒక్కో మండలాన్ని పైలెట్ చేయబోతున్నామని తెలిపారు. రైతులకి పూర్తి భద్రత కల్పించే విధంగా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. 2020లో వచ్చిన ధరణి చట్టానికి మూడున్నర సంవత్సరాలైనా భూ సమస్యలను పరిష్కరించే ఎలాంటి రూల్స్ లేవన్నారు. దొర నోటి నుంచి ఏది వస్తే అదే రూల్, రెగ్యులరేషన్ అని మంత్రి విమర్శించారు. కానీ ప్రతి భూ సమస్య పరిష్కారానికి భూభారతి చట్టంలో మార్గాలు ఉన్నాయన్నారు. జనవరి 4న చట్టాన్ని ఏర్పాటు చేసి వందరోజులలో విధి విధానాలు తయారుచేసి ఏప్రిల్ 14న భూ భారతి చట్టాన్ని ప్రజలకు అంకితం చేశామని ఆయన స్పష్టం చేశారు. సాదా బైనమా అంశాలను ధరణిలో పొందు పరచలేదన్నారు. ఆ చట్టం అమలు కు ముందు, తర్వాత రెండు అప్పటి సీఎం కేసీఆర్ సాదా బైనామా ల కోసం ఆన్ లైన్ లో అప్లికేషన్ చేసుకోమని చెబితే రాష్ట్రవ్యాప్తంగా 9.26 లక్షల మంది సాదా బైనామాల పరిష్కారానికి అప్లికేషన్ చేసుకున్న రైతులు తహసిల్దార్ నుంచి కలెక్టర్, హైదరాబాద్ సిసిఎల్ఏ వరకు చెప్పులు అడిగేలా తిరిగిన బక్క చిక్కిన రైతు తన పెళ్ళాం మెడలోని మంగళ సూత్రాన్ని తాకట్టుపెట్టి హైకోర్టు కు వెళ్తే ధరణి లో అసలు సాదా బైనామా ల పరిష్కారానికి ప్రొవిజనే పెట్ట లేదని కోర్టు పేర్కొందని కానీ తాము తెచ్చిన కొత్త చట్టం లో సాదా బైనామా ల పరిష్కారానికి ప్రొవిజన్ ఉందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో అప్పుల భారం ఉన్నా కూడా పేదవాడి కలను సాకారం చేసేందుకు నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. పేదవారికి చెందిన భూమిని పేదవారికే ఇచ్చేందుకు భూ భారతి చట్టం తోడ్పడుతుందన్నారు. ఏ ఒక్క నిరుపేద రైతన్న ఏ ఆఫీస్ చుట్టూ తిరిగినవసరం లేదని, మీ ముందుకే అధికారులు వస్తారని అన్నారు. రైతులకు ఒక్క పైసా కూడా ఖర్చు లేనివిధంగా భూ భారతి చట్టం ద్వారా భూ సమస్య పరిష్కారానికి ఉపయోగ పడుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 6000 మంది సర్వేయర్లను నియమించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. ప్రతి మండలానికి 10 మందికి తగ్గకుండా ప్రైవేట్ సర్వేయర్లను పంపిస్తామని, ప్రస్తుతం 362 మంది ప్రభుత్వ సర్వేయర్లు ఉన్నారని ఆయన తెలిపారు. అలాగే మరో వెయ్యి మందిని అపాయింట్మెంట్ చేస్తాం అన్నారు. దొర చెప్పిన మాట వినలేదని వీఆర్ఏలను రోడ్డున పడేశారని, అసలు రెవెన్యూ వ్యవస్థనే లేకుండా చేశారని విమర్శించారు. ఇప్పుడు మళ్ళీ రెవెన్యూ వ్యవస్థను తాము గాడిన పెడతామని, రాష్ట్రంలోని 10,956 రెవెన్యూ గ్రామాలకు గ్రామ రెవెన్యూ అధికారులను పంపిస్తామని, వారు ప్రతి ఏడాది డిసెంబర్ 31న జామా బందీ పద్ధతిలో ఆన్ లైన్ లో ఉన్న పాసుబుక్కు పహానిల ప్రింట్ తీసి, ఆ ఏడాదిలో జరిగిన భూమి అమ్మకాలు కొనుగోలు వివరాలను భద్రంగా పొందుపరుస్తారని మంత్రి వెల్లడించారు. ప్రతి రైతు కు పూర్తి భద్రత, నమ్మకం, విశ్వాసం కలిగే విధంగా మంచి చట్టాన్ని తీసుకువచ్చి అసెంబ్లీలో ప్రవేశపెడితే దొరల బండారం ఎక్కడ బయట పడుతుందో అని కొత్త చట్టాన్ని అడ్డుకునేందుకు అచ్చోసిన ఆంబోత్తులా రెండు రోజుల క్రితం జరిగిన బి ఆర్ ఎస్ సభలో మాజీ ముఖ్యమంత్రి తనకు దుఃఖం వస్తుందని అన్నారని , దుఃఖం మహబూబ్నగర్ జిల్లా నుంచి మిమ్మల్ని ప్రశ్నిస్తున్న కే సి ఆర్ అసలు కేసీఅర్ కు ఎందుకు వస్తుంది ? తమ ప్రభుత్వం నిరుపేదలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు ఇస్తున్నందుకా?. లేక మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పిస్తున్నందుకా.? 500 గ్యాస్ సబ్సిడీ ఇస్తున్నందుకా? పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నందుకా?.పేదలకి 10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం లేక నీ సీఎం ఉద్యోగాన్ని పీకేశారని దుఃఖం వస్తుందా అని మంత్రి పొంగులేటి ఎద్దేవా చేశారు. కేసీఆర్ ఒకసారి ఆత్మ పరిశీల చేసుకోవాలని, ధనిక రాష్ట్రాన్ని అప్పులు చేసిపోతే, రాష్ట్ర పరిస్థితి ఆర్థికంగా బాగా లేకపోయినా తల తాకట్టుపెట్టి ప్రజల ముఖంలో సంతోషం చూడాలని ఇందిరమ్మ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే కేసిఆర్ కు దుఃఖం వస్తుందట అని విమర్శించారు. ఇప్పటికైనా విషం కక్కే తాపత్రయాన్ని కెసిఆర్ మానుకుంటే మంచిదని ఆయన హితవు పలికారు.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
సూపరింటెండింగ్ ఇంజనీర్, సికింద్రాబాద్ జోన్, GHMC
టెండరు ప్రకటన
నిట్ నెం.06/SE(M)/SBZ/GHMC/2025-26, తేది: 30-04-2025
**క్రమ సంఖ్య: 1. పని పరిధి:** సికింద్రాబాద్ జోన్, GHMC లోని వివిధ ప్రధాన నీటి నిల్వ పాయింట్ల వద్ద సాధ్యాసాధ్యాల ప్రకారం నీటి స్తబ్దతలను తొలగించడానికి ప్రీ-కాస్ట్ రెయిన్ వాటర్ హోల్డింగ్ నిర్మాణాల నిర్మాణం మరియు ఇతర తగిన పనులకు కన్సల్టెంట్ నియామకం. **బిడ్స్ స్వీకరణకు** RFP **నుండి డౌన్‌లోడ్ చేసుకొనుటకు ప్రారంభ తేది మరియు సమయం :** 01-05-2025 మ॥ 1.00 గం॥లకు. **బిడ్స్ సమర్పించుటకు చివరి తేది మరియు సమయం:** 05-05-2025 మ॥ 1.00 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** సూపరింటెండింగ్, సికింద్రాబాద్ జోన్, GHMC, సెల్ నెం.: 9963550657. తదుపరి వివరములను www.tender.telangana.gov.in వెబ్‌సైట్ నందు చూడవచ్చును.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, సికింద్రాబాద్ జోన్, GHMC
DIPR.RO.No.1132-PP/CL/Advt/1/2025-26 , Dt: 30-04-2025

తెలంగాణ ప్రభుత్వం
ఉద్యానవన శాఖ,
ఆసక్తి వ్యక్తీకరణ (EOI)
File నెం. HFs/64/2025, తేది: 30-04-2025
తెలంగాణ ప్రభుత్వంలోని ఉద్యానవన శాఖ **2022-23, 2023-24 & 2024-25** సంవత్సరాలకు 18 హార్టికల్చర్ ఫామ్స్ (HFలు), 2 సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ (CoEలు) జీడిమెట్ల & ములుగు, కమర్షియల్ నర్సరీ, హైదరాబాద్ మరియు **సొసైటీ ఫర్ హార్టికల్చర్ నర్సరీస్** (SHN) కింద ప్రధాన కార్యాలయాల చట్టబద్ధమైన ఆడిట్ నిర్వహించడానికి ఆసక్తిగల రిజిస్టర్డ్ చార్టెడ్ అకౌంటెంట్స్ సంస్థ / ఆడిట్ సంస్థ నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. చార్టెడ్ అకౌంటెంట్స్ సంస్థ / ఆడిట్ సంస్థ నిర్దేశించిన ఫార్మాట్‌లో దరఖాస్తు చేసుకోవాలి, దీనిని డిపార్ట్‌మెంట్ వెబ్‌సైట్ www.horticulture.tg.nic.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దరఖాస్తులను **5వ తేదీ మే 3, 2025 నుండి 22వ తేదీ మే 2025 వరకు సా॥ 05:00 గంటల** వరకు **హార్టికల్చర్ డైరెక్టర్, టి.జి., పబ్లిక్ గార్డెన్స్, నాంపల్లి, హైదరాబాద్** కార్యాలయంలో సమర్పించాలి. చట్టబద్ధమైన ఆడిట్ నిర్వహించడానికి సంబంధించిన నిబంధనలు మరియు షరతులు వెబ్‌సైట్‌లో వివరంగా పేర్కొనబడ్డాయి. దరఖాస్తులను కార్యాలయ వేళల్లో అంటే ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు పని దినాలలో మాత్రమే సమర్పించాలి. దరఖాస్తులను 23వ తేదీ మే 2025న మధ్యాహ్నం 03:00 గంటలకు O/o డైరెక్టరేట్ ఆఫ్ హార్టికల్చర్, పబ్లిక్ గార్డెన్స్, నాంపల్లి, హైదరాబాద్ - 500004 వద్ద తెరవడం జరుగుతుంది.దరఖాస్తు రుసుము రూ.500/- (తిరిగి చెల్లించబడదు) EMD రూ.10,000/- (తిరిగి చెల్లించదగినది) సంప్రదించు నంబర్: 8977714463.
సం/- డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్, తెలంగాణ
DIPR.RO.No.1125-DP/CL/Advt/1/2025-26 , Dt: 30-04-2025

## భారత్ -కెనడా బంధాలు బలపడబోతున్నాయా ?

కెనడా కొత్త ప్రధానమంత్రి మార్క్ కార్నీ నాయకత్వంలో భారత్–కెనడా సంబంధాలు పునరుద్ధరించబడే అవకాశాలు పెరిగాయి. ఇటీవల ఈ రెండు దేశాల మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నప్పటికీ, కార్నీ నాయకత్వంలో వాటిని మరల సానుకూల దిశలో తీసుకెళ్లగలగడం సాధ్యమే. ఆయనకు ఉన్న ఆర్థిక, అంతర్జాతీయ అనుభవం, భారత్తో ఉన్న వ్యాపార సంబంధాల పట్ల సానుకూల దృక్కోణం ఈ మార్పును సాధ్యపడుతుంది. భారత్ మరియు కెనడా మధ్య సంబంధాలు 1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచే కొనసాగుతున్నాయి. ఈ రెండు దేశాలు ప్రజాస్వామ్యం, న్యాయ పాలన, మానవ హక్కులు, బహుళత్వం వంటి విలువలను పంచుకుంటూ వచ్చాయి. అంతర్జాతీయ వేదికలపై కూడా ఈ దేశాలు కలిసి పని చేస్తున్నాయి. ఉదాహరణకు, వాణిజ్యం, విద్య, వలసదారుల హక్కుల విషయంలో కలిసి ముందుకు సాగాయి. 2023 నాటికి, ఈ దేశాల మధ్య వాణిజ్యం దాదాపు 9.36 బిలియన్ల డాలర్లకు చేరింది. పైగా, కెనడా భారత్లో 3.3 బిలియన్ల డాలర్లకు పైగా నేరుగా పెట్టుబడులు పెట్టింది. కెనడాలో సుమారు 1.8 మిలియన్ల మంది భారతీయ మూలాలు కలిగిన వారు నివసిస్తున్నారు, ఇది ప్రపంచంలోనే అతిపెద్ద భారతీయ డయాస్పోరాల్లో ఒకటి.

అయితే, 2023లో ఈ సంబంధాలు గణనీయంగా దెబ్బతిన్నాయి. కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో భారతీయ గూఢచారులపై ఖలిస్తాన్ అనుచరుడు హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు పాల్పడ్డారని ఆరోపించారు. భారత్ ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండించింది. ఈ ఘర్షణల కారణంగా రెండు దేశాలు పరస్పరం దౌత్యవేత్తలను బహిష్కరించుకున్నాయి, అలాగే వీసా సేవలు తాత్కాలికంగా నిలిపివేయబడ్డాయి. ఇది ద్వైపాక్షిక సంబంధాలలో తీవ్ర సంక్షోభానికి దారితీసింది. ఇప్పుడు, మార్క్ కార్నీ నాయకత్వంలో ఈ స్థితి మారే అవకాశం ఉంది. కార్నీ, కెనడా మరియు ఇంగ్లాండ్ కేంద్ర బ్యాంకుల గవర్నర్గా పని చేసిన అనుభవం కలిగినవాడు. అలాగే బ్రూక్ఫీల్డ్ అసెట్ మేనేజ్మెంట్ ఛైర్మన్గా ఉన్నప్పుడు, భారతదేశంలో రియల్ ఎస్టేట్, పునరుత్పత్తి శక్తి రంగాలలో 30 బిలియన్ల డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టారు. ఆయనకు భారత ఆర్థిక వ్యవస్థపై అంచనా, అవగాహన ఉన్నాయి. అందువల్ల ఆయనకు భారత్తో సంబంధాలను పునరుద్ధరించడంలో వ్యక్తిగత ఆసక్తి మరియు ఆర్థిక ప్రయోజనం ఉంది.

కార్నీ మాట్లాడుతూ, భారత్తో వాణిజ్య ఒప్పందాలను మరల చర్చల్లోకి తీసుకురావాలన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆయన ఈ విషయంలో ఆచరణాత్మక దృష్టిని ప్రదర్శిస్తున్నారని పలువురు విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. దీంతో సిఈపి ఏ వంటి వాణిజ్య ఒప్పందాలు తిరిగి చర్చల్లోకి వచ్చే అవకాశం ఉంది. ఇది రెండు దేశాల మధ్య పెట్టుబడులకు మరియు వ్యాపారానికి మరింత బలాన్ని చేకూర్చుతుంది.

భారత్–కెనడా ఆర్థిక సంబంధాలు గత రెండు దశాబ్దాలలో స్థిరంగా ఎదుగుతున్నాయి. 2023 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యం 9 బిలియన్ల డాలర్లను దాటి, ఆర్థికపరస్పరతకు గట్టి ఆధారాన్ని ఏర్పరచింది. ఈ సంబం ధాల్లో ముఖ్యమైన అంశం – పెట్టుబడులు. కార్నీ బ్రూక్ఫీల్డ్ అసెట్ మేనేజ్మెంట్ ఛైర్మన్గా ఉన్నప్పుడు భారతదేశంలోని ఇన్ఫ్రాస్ట్రక్చర్, గ్రీన్ ఎనర్జీ, మరియు రియల్ ఎస్టేట్ రంగాల్లో భారీగా పెట్టుబడులు పెట్టారు. ఆయనకు భారత మార్కెట్లపై విశదమైన అవగాహన ఉంది. ఇది కెనడా సంస్థలను భారత మార్కెట్లోకి మరింతగా ఆకర్షించేలా చేస్తుంది. ముఖ్యంగా గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో గ్లోబల్ పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఉండటం, ఈ అవకాశాన్ని మెరుగుపరుస్తుంది.

భారత్ నుండి ఔషధాలు, ఐటీ సేవలు, వ్యవసాయ ఉత్పత్తులు కెనడాకు రవాణా చేయగలిగే అవకాశం ఉంది. అలాగే, కెనడా నుండి దిగుమతయ్యే ఎరువులు, ద్రవ ఇంధనాలు, ఖనిజాలు భారత రైతులకు మరియు పారిశ్రామిక రంగాలకు మేలు చేస్తాయి. ఈ ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాల వల్ల రెండు దేశాల మధ్య ఆర్థిక సంబంధాలు ఇంకా బలపడే అవకాశాలు ఉన్నాయి. భవిష్యత్తులో భారత్–కెనడా సంబంధాలు మరింత మెరుగయ్యే మార్గాలు అనేకం ఉన్నాయి. మొదటిగా, ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలను పునఃప్రారంభించవచ్చు. ఇది ఇరు దేశాల మధ్య దిగుమతులు, ఎగుమతులకు అనుకూలంగా ఉంటుంది. ద్వైపాక్షిక దౌత్య సంబంధాల పునరుద్ధరణ ద్వారా రాజకీయ స్థాయిలో పరస్పర నమ్మకం పెరుగుతుంది. భద్రతా సహకారం పరంగా, ఖలిస్తాన్ వంటి సమస్యలపై సంయుక్తంగా పని చేయడం అవసరం. ఇది అర్థవంతమైన సంబంధాలకు దారితీయగలదు. విద్య మరియు సాంకేతిక రంగాల్లో కూడా సహకారం పెంచుకోవచ్చు. భారతీయ విద్యార్థుల కోసం కెనడా అత్యంత ప్రజాదరణ గల గమ్యస్థానంగా మారింది. సంవత్సరానికి దాదాపు 2 లక్షల మంది విద్యార్థులు కెనడాకు వెళ్లుతున్నారు. అయితే, ఇటీవల రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో వీసా జారీ ప్రక్రియలు నెమ్మదించబడ్డాయి. కార్నీ, ఒక ప్రగతిశీల నేతగా విద్యను ప్రాధాన్యతనిచ్చే మనస్తత్వం కలిగినవారు. ఆయన ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రవాసాన్ని మరల వేగవంతం చేసే అవకాశం ఉంది.

దీని వల్ల విద్యార్థులకు అంతర్జాతీయ అనుభవం, పరిశోధన ప్రాజెక్టులలో పాల్గొనే అవకాశాలు లభిస్తాయి. భారతదేశంలోని విద్యాసంస్థలతో కెనడియన్ విశ్వవిద్యాలయాలు భాగస్వామ్యాలు చేసుకుంటే, డ్యూయల్ డిగ్రీలు, ఇంటర్న్షిప్ ప్రోగ్రాములు మరింత విస్తరించవచ్చు. ఇది యువతకి ప్రపంచ స్థాయి ఉద్యోగ అవకాశాలను తెరవగలదు. విద్యా, పరిశోధన సహకారం వంటి అంశాలు ఇరు దేశాల మధ్య సామాజిక సంబంధాలను బలోపేతం చేస్తాయి. పునరుత్పత్తి శక్తి, పర్యావరణ పరిరక్షణ రంగాల్లోనూ ఇరుదేశాలు కలిసి పనిచేయవచ్చు. భారతదేశంలో ఉన్న భారీ స్థాయి గ్రీన్ ఎనర్జీ అవకాశాలను కెనడా వంటి దేశాలు ఉపయోగించుకోగలవు.

ఇంతటితో కాకుండా, డయాస్పోరా పాత్ర కూడా కీలకం. కెనడాలో ఉన్న భారతీయ మూలాల ప్రజలు రెండు దేశాల మధ్య సాంస్కృతిక, ఆర్థిక బంధాలను మెరుగుపరచడంలో మాధ్యమంగా పనిచేయగలరు. మార్క్ కార్నీ, వారి సమస్యలను అర్థం చేసుకునే స్థాయిలో అనుభవం కలిగిన నాయకుడు కావడం, ఈ సంబంధాలలో సానుకూలతను తీసుకురాగలదు. ఈ సమగ్ర దృష్టితో చూస్తే, మార్క్ కార్నీ ప్రధానమంత్రిగా మారడం ద్వారా భారత్–కెనడా సంబంధాలు పునరుద్ధరించబడే అవకాశాలు చాలా ఉన్నాయి. భవిష్యత్తులో ఈ బంధం తిరిగి బలపడేందుకు అనేక రంగాలలో అవకాశాలున్నాయి, వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత ఇరుదేశాల నాయకులదే.

# సమగ్రసమర వ్యూహాలతో / అస్త్రశస్త్రాలతో యుద్ధానికి సిద్ధమైన భారత్



- పహల్గామ్ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన 26 మంది అమాయక పౌరులు
- దాడికి స్పందనగా ప్రధాని మోదీ అత్యవసర భద్రతా సమీక్ష
- సైనికాధికారులు సమయాల్లో, వ్యూహాల్లో చొరవ తీసుకునే స్వాతంత్ర్యం
- రక్షణకోసమే కాదు౹ అవసరమైతే ముందుగా దాడిచేసే అవకాశం
- భారీగా ఆయుధ సంపత్తులు సమకూర్చుకుంటున్నభరతావని

తేజస్వి
హైదరాబాద్

భారతదేశం పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్పై చర్యలు తీసుకునేందుకు తన సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చింది. ఈ నిర్ణయం, భారత ప్రభుత్వం దృష్టిలో దాడి తీవ్రతను ప్రతిబింబిస్తుంది. పహల్గామ్ ఘటనలో 26 మంది అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోయారు, ఇది దేశవ్యాప్తంగా ఆవేశానికి దారి తీసింది. ఈ దాడికి పాకిస్తాన్తో సంబంధాలున్న ఉగ్రవాద సంస్థలే కారణమని భారత నిఘా సంస్థలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో, ప్రభుత్వం భారత సైన్యానికి అవసరమైనంత స్వేచ్ఛను ఇచ్చి, వేగంగా ప్రతిస్పందించేందుకు మార్గం సుగమం చేసింది.

ఈ దాడికి స్పందనగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అత్యవసర భద్రతా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్, హోంశాఖ మంత్రి అమిత్ షా, విదేశాంగ మంత్రి జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ తదితరులు పాల్గొన్నారు. దీనితో పాటు కేబినెట్ సెక్యూరిటీ కమిటీ (సి సి ఎస్ ) కూడా భద్రతా పరిణామాలపై సమీక్ష నిర్వహించింది. ఈ అన్ని సమీక్షల తర్వాత, భారత ప్రభుత్వం సైన్యానికి పాకిస్తాన్కు వ్యతిరేకంగా అవసరమైన చర్యలు తీసుకోవడానికి పూర్తి స్వేచ్ఛనిచ్చింది. పూర్తి స్వేచ్ఛ అంటే రాజకీయ నిర్ణయాలకోసం ఆగకుండా, సైనికాధికారులు అవసరమని భావించే స్థలాల్లో, సమయాల్లో, వ్యూహాల్లో చొరవ తీసుకునే స్వాతంత్ర్యం. ఇది ఉదాహరణకు సర్జికల్ స్ట్రైక్స్ (2016 ఉరీ ఘటన తర్వాత) లేదా బాలాకోట్ ఎయిర్ స్ట్రైక్స్ (2019 పుల్వామా తర్వాత) సమయంలో ఇవ్వబడిన విధంగా ఉంటుంది. అంటే, కేవలం రక్షణకోసమే కాదు ౹ అవసరమైతే ముందుగా దాడిచేసే అవకాశం కూడా ఉంటుంది.

ఈ నిర్ణయం తీసుకోవడానికి ప్రధాన కారణాల్లో ఒకటి, ప్రజలలో జాతీయ భద్రత విషయంలో ఉన్న ప్రమాదం,అలాగే ప్రభుత్వం ఇలాంటి హేయమైన చర్యకు గట్టిగా బదులిచ్చి భారత్ తో ఆటలు సాగవని పాకిస్తాన్ కి చెప్పాల్సిన అవసరం ఉండటం వల్లే. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇప్పటికే ఉగ్రవాదాన్ని సంపూర్ణంగా అంతమొందించాలని ప్రకటించగా, ఈ దాడికి తక్షణం కఠిన ప్రతిస్పందన అవసరమైంది. గతంలో కూడా, యూరీ మరియు పుల్వామా దాడుల అనంతరం, భారత్ "సర్జికల్ స్ట్రైక్స్" మరియు "ఎయిర్ స్ట్రైక్స్" లాంటి నిర్ణయాలు తీసుకుంది. ఈ సందర్భాల్లో కూడా సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వబడిన దాఖలాలు ఉన్నాయి. ఈసారి కూడా ఆ విధానాన్ని పునరావృతం చేస్తూ సైనిక నిర్ణయాలపై రాజకీయ జోక్యం లేకుండా ముందుకు సాగనున్నారు.

భారతదేశానికి ఈ విధంగా సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వడం కొన్ని సానుకూల ఫలితాలను తీసుకురావచ్చు. మొదటిగా, ఇది దేశీయ రాజకీయం మీద ప్రభావం చూపుతుంది. జాతీయత భావం బలపడుతుంది, ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుంది. ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడం వల్ల భవిష్యత్తులో జరగే దాడులను నియంత్రించే అవకాశం ఉంటుంది. అంతేకాదు, భారత్ ఉగ్రవాదంపై పోరాటంలో నైతిక ఆధిక్యం సాధించవచ్చు. సరైన ఆధారాలు ఉంటే, అంతర్జాతీయ మద్దతు కూడా పొందగలదు.

ఈ యుద్ధంలో భాగంగా సైనిక చర్యల సాధ్యమైన రూపాలు ఈ రకంగా ఉండే అవకాశం ఉంది.

ఎయిర్ స్ట్రైక్స్: పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ లేదా పాక్ భూభాగాల్లో ఉగ్రవాద శిక్షణా కేంద్రాలపై వైమానిక దాడులు.

సర్జికల్ స్ట్రైక్స్: భద్రతా బలగాలు సరిహద్దు దాటి, లక్ష్యాలను ఖచ్చితంగా ధ్వంసం చేసి తిరిగి వచ్చేది.

సైబర్ వార్ఫేర్: పాకిస్తాన్ రక్షణ, నిఘా వ్యవస్థలపై సైబర్ దాడులు.

సముద్ర వ్యూహాలు: భారత నౌకాదళం ద్వారా సముద్ర మార్గాల అడ్డుగట్టడం.

రహస్య మిషన్లు: రా వంటి ఏజెన్సీలు వ్యూహాత్మక చర్యలు తీసుకునే అవకాశం.

అయితే, ఇదే సమయంలో, ఈ నిర్ణయానికి కొన్ని ప్రతికూల ప్రభావాలూ ఉంటాయి. సైనిక ఘర్షణ తీవ్రమవడమే కాకుండా, సరిహద్దుల్లో నివసించే పౌరుల జీవితాలకు కొంత ప్రమాదం ఉండొచ్చు. యుద్ధం జరిగితే భారీ నష్టం జరగవచ్చు. దీని వల్ల ఆర్థిక ఒత్తిడులు ఏర్పడతాయి. రక్షణ ఖర్చులు పెరగడం, విదేశీ పెట్టుబడులు వెనక్కి పోవడం, స్టాక్ మార్కెట్ల పతనం వంటి ఆర్థిక ప్రభావాలు ఎదురవుతాయి. అంతేకాక, యుద్ధానికి దారి తీసే చర్యలపై అంతర్జాతీయ ఒత్తిడులు కూడా ఎదురవుతాయి. ఐక్యరాజ్యసమితి, అమెరికా, చైనా వంటి దేశాలు పరస్పర చర్యలపై క్రమశిక్షణ విధించవచ్చు.

ఇక పాకిస్తాన్ పరంగా చూస్తే, ప్రస్తుతం ఆ దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి నుండి అప్పులు తీసుకోవాల్సిన పరిస్థితి ఉంది. ఈ సమయంలో సైనిక స్థాయిలో ప్రతిస్పందించాల్సిన ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. ఐ ఏసీ ఐ మరియు పాకిస్తాన్ ఆర్మీ, భారత దాడికి ప్రతిస్పందన ఇవ్వాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవచ్చు. ఇది రాజకీయంగా మరియు మానవ హక్కుల పరంగా పాకిస్తాన్ను మరింత ఒంటరిగా మారుస్తుంది. ఇప్పటికే పాకిస్తాన్ ఉగ్రవాద మద్దతుదారుడిగా భావించబడుతోంది. ఇప్పుడు భారత చర్యలతో అది అంతర్జాతీయంగా మరింత స్పష్టమవుతుంది.

భారత్ మరియు పాకిస్తాన్ మధ్య ఏవైనా ఘర్షణలు జరిగితే, దాని ప్రభావం కేవలం ఈ రెండు దేశాలకే పరిమితం కాదు. ప్రపంచ భద్రతపై కూడా ఇది ప్రభావం చూపుతుంది. రెండు దేశాలూ అణ్వాయుధ సామర్థ్యం కలిగినవిగా గుర్తించబడ్డాయి. అలాంటప్పుడు ఎలాంటి తప్పుడు అంచనాలు లేదా అప్రమత్తత లోపాలు ఉంటే, అది గంభీర పరిణామాలకు దారి తీస్తుంది. ప్రత్యేకించి కాశ్మీర్, పంజాబ్ వంటి సరిహద్దు ప్రాంతాల్లోని ప్రజలు దీని ప్రభావాన్ని ఎక్కువగా అనుభవిస్తారు. వారి జీవితాలు, ఉపాధి, విద్య మరియు భద్రత అన్నీ కూడా సంకటంలో పడతాయి.

ఇవన్నీ కాకుండా, ఈ పరిణామాల వల్ల చైనా, అమెరికా, రష్యా వంటి శక్తివంతమైన దేశాల దృష్టి కూడా దక్షిణాసియాపై పడుతుంది. వీరు ప్రత్యక్షంగా కాకపోయినా, పరోక్షంగా మధ్యవర్తిత్వం చేయాల్సిన పరిస్థితి వస్తుంది. అమెరికా భారతదేశానికి భద్రతా మిత్రుడిగా ఉండగా, చైనా పాకిస్తాన్కు మద్దతుగా ఉంటుంది. ఇలా గ్లోబల్ రాజకీయాల్లో ఈ పరిణామాలు ఆర్థిక మరియు వ్యూహాత్మక ప్రభావాలు కలిగించగలవు. భారతదేశం, అనేక అంతర్జాతీయ సంస్థలలో భాగస్వామిగా, అమెరికా, ఫ్రాన్స్, ఇజ్రాయెల్ వంటి దేశాల మద్దతు పొందుతోంది. పాకిస్తాన్కు అంతటి స్థాయిలో అంతర్జాతీయ మద్దతు లేదు. అమెరికా గతంలో మద్దతిచ్చినా, ఇటీవల ఉగ్రవాద సంస్థలకు మద్దతు కారణంగా దూరంగా ఉంది.

ఈ నేపథ్యంలో, ఒకవైపు భారత్ జవాబుదారీతనంతో ముందుకు వెళు_న్నా, మరొకవైపు పరిష్కార మార్గాల కోసం శాంతియుత చర్చలు కూడా అవసరమే. భారత్ చర్యలు తీసుకోవడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. శత్రుపక్షాన్ని అణచివేయడమే లక్ష్యంగా కాకుండా, భవిష్యత్తులో మరిన్ని ప్రాణనష్టం జరగకుండా ఉండాలన్న దృష్టితో వ్యూహం రూపొందించాలి. సైనిక స్వేచ్ఛ అంటే దౌర్జన్యానికి ఇచ్చే స్వేచ్ఛ కాదుబీ అది ఖచ్చితమైన వ్యూహాత్మక చర్యలకు అవకాశం మాత్రమే.

మొత్తంగా చూస్తే, పహల్గామ్ దాడిపై ఈ యుద్ధం ఒక కీలక మలుపు. భారత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశ భద్రతపై ఉన్న దృఢ సంకల్పాన్ని చూపిస్తుంది. కానీ దీని ప్రభావం మరింత విస్తృతమైనది ౹ దేశీయ రాజకీయాల నుండి అంతర్జాతీయ చర్చల వరకు వ్యాపిస్తుంది. అందువల్ల, ఈ చర్యలు వెంటనే కాకపోయినా, దశల వారీగా రెండు దేశాల భవిష్యత్తును మలుపు తిప్పేలా ఉండొచ్చు.

ఏది ఏమైనప్పటికీ భారత్ సత్తా ప్రపంచానికి చాటి చెప్పే సందర్భంగా ఈ యుద్ధాన్ని చూడాలన్నది మాత్రం కాదనలేని సత్యం.

### భారత్ బలాలు :

**సైనిక బలగాల పరంగా భారతదేశం ఆధిక్యం**

భారతదేశానికి సుమారు 14 లక్షల యాక్టివ్ సైనికులు ఉన్నారు. దీనితో పాటు, 11 లక్షల రిజర్వ్ సైనికులు, మరియు 10 లక్షల పైగా పారామిలిటరీ బలగాలు ఉన్నాయి. పాకిస్తాన్కు అయితే సుమారు 6.5 లక్షల యాక్టివ్ సైనికులు మరియు 5 లక్షల రిజర్వ్ బలగాలు మాత్రమే ఉన్నాయి. వాయుసేనలో ఆధునికత:

**భారత వాయుసేన (ఐ ఎ ఎఫ్ )**

ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద వాయుసేన. సూ–30 ఎం కె ఐ , రఫాలే , మిరేజ్ 2000, తేజాస్ వంటి ఆధునిక యుద్ధ విమానాలతో పాటు, డి ఆర్ డి ఓ అభివృద్ధి చేసిన ఎ ఈ డబ్ల్యు అండ్ యు వ్యవస్థలు, ఐ ఎల్ –76 ఫాల్కన్ వంటి ఎయిర్బోర్న్ కమాండ్ సెంటర్లతో భారత వాయుసేన చాలా బలంగా ఉంది. పాకిస్తాన్ వైమానిక దళంలో జే ఎఫ్ –17, ఎఫ్ –16 వంటి విమానాలున్నా, వాటి నాణ్యత మరియు స్థాయిలో భారత ఐ ఏ ఎఫ్ కంటే వెనుకబడినదే.

**బలమైన నౌకాదళం:**

భారతదేశానికి రెండు ఎయిర్క్రాఫ్ట్ కేరియర్లు ఉన్నాయి . మొదటిది ఐ ఎన్ ఎస్ విక్రమాదిత్య, రెండోది స్వదేశీగా తయారు చేసిన ఐ ఎన్ ఎస్ విక్రాంత్. ఇవి భారత్కు తీర ప్రాంతాల ఆధిపత్యంలో మరింత బలంగా నిలబెడతాయి. ఐ ఎన్ ఎస్ అరిహాంత్ వంటి అణు జలాంతర్గాములతో భారత్ సుదూర యుద్ధాల్లోనూ పాత్ర పోషించగలదు. పాకిస్తాన్ నౌకాదళం మాత్రం పరిమిత స్థాయిలో ఉండి, తీరాన్ని రక్షించుకునే స్థాయికే పరిమితమవుతుంది.

**అణ్వాయుధ సామర్థ్యం**

భారతదేశానికి 160–170 అణు ఆయుధాలున్నాయని అంచనాపాకిస్తాన్కు కూడా సుమారు అంతే సంఖ్యలో అణు ఆయుధాలున్నా, వారు ముందుగా దాడి చేసే అవకాశాన్ని ఖండించరు. కానీ వ్యూహాత్మకంగా చూస్తే, భారత్కు ఉన్న అగ్ని వి వంటి బాలిస్టిక్ మిస్సైళ్ల సామర్థ్యం, బ్రహ్మోస్ వంటి సూపర్సోనిక్ క్రూయిజ్ మిస్సైళ్ల శక్తి పాకిస్తాన్తో పోలిస్తే చాలా అధికం.

**ఆర్టిలరీ, ట్యాంకులు మరియు డ్రోన్లు**

భారత ఆర్మీకి 4,500 కంటే ఎక్కువ ట్యాంకులు ఉన్నాయి, వీటిలో ముఖ్యంగా టి –90,అర్జున్ ఎం బి టి ఉన్నాయి. పాకిస్తాన్కు సుమారు 2,500 ట్యాంకులే ఉన్నాయి. భారత్ లోని కె 9 వజ్రా , బోఫోర్స్ మరియు ధనుష్ లాంటి ఆధునిక ఆర్టిలరీ వ్యవస్థలు కూడా కీలకపాత్ర పోషిస్తున్నాయి. డ్రోన్ టెక్నాలజీలో భారతదేశం ఎం క్యు –9 బి , హెరాన్ వంటి ఆధునిక డ్రోన్లను వినియోగిస్తోంది. పాకిస్తాన్ చైనా ద్వారా వింగ్ లూంగ్ II వంటి డ్రోన్లను పొందుతున్నా, వాటి సామర్థ్యం పరిమితంగా ఉంటుంది.

# ఆరోగ్య భారతావని దిశగా అలుపెరుగని యాత్ర

జనక మోహన రావు దుంగ
8247045230

- డిజిటల్ వెలుగులో నవ పథం - ఆయుష్మాన్ భారత్
- ప్రతి పౌరుడి ఆరోగ్య భద్రతకు భరోసా ఇస్తూ నవ భారత్ నిర్మాణం
- దేశ జనాభాలో అత్యంత బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్న పథకం ఇది
- 2018 సెప్టెంబర్ 23న ఆరంభమైన ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య హామీ
- మాతా, శిశు ఆరోగ్య సేవలో తరిస్తున్న 1.5 లక్షల కేంద్రాలు

ఆరోగ్యమే మహా భాగ్యం అంటారు. కానీ దేశంలో కోట్లాది మందికి ఆ భాగ్యం అందని ద్రాక్షగానే మిగిలింది. స్వాతంత్ర్య ఫలాలు అందినా, వైద్యం చేయించుకోవాలంటే ఆస్తులు అమ్ముకోవాల్సిన దయనీయ స్థితిని ఎందరో అనుభవిస్తున్నారు. ఈ దుస్థితికి తెరదాలుస్తూ, పేదరికం వైద్యానికి అడ్డుకాకూడదనే దృఢ సంకల్పంతో భారత ప్రభుత్వం ప్రారంభించిన అభినందనీయమైన పథకం ఆయుష్మాన్ భారత్ యోజన. ఇది కేవలం ఒక ఆరోగ్య బీమా పథకం కాదు. ప్రతి పౌరుడి ఆరోగ్య భద్రతకు భరోసా ఇస్తూ నవ భారత్ నిర్మాణంలో వేసిన ఒక విప్లవాత్మక అడుగు. ఏప్రిల్ 30న జరుపుకునే ఆయుష్మాన్ భారత్ దివాస్ ఈ మహత్తర లక్ష్యాన్ని గుర్తుచేస్తూ ప్రజల్లో అవగాహన పెంపొందించడానికి ఒక సువర్ణావకాశం.

**అవశ్యకత:** ఆర్థిక భారం లేని ఆరోగ్య భద్రత ఆర్థిక అసమానతలు ఆరోగ్య సంరక్షణ లభ్యతపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. నాణ్యమైన వైద్యం ఖరీదైన వ్యవహారంగా మారిన నేపథ్యంలో పేద, మధ్యతరగతి కుటుంబాలకు అనారోగ్యం ఒక శాపంగా పరిణమిస్తోంది. ఈ సవాలును అధిగమించి జాతీయ ఆరోగ్య విధానం 2017 సిఫార్సుల మేరకు యూనివర్సల్ హెల్త్ కవరేజ్ సాధించాలనే దార్శనికతతో ఆయుష్మాన్ భారత్ రూపుదిద్దుకుంది. "ఎవరినీ వదిలిపెట్టకూడదు" అనే స్థిరమైన అభివృద్ధి లక్ష్యానికి అనుగుణంగా ఈ పథకం దేశ జనాభాలో అత్యంత బలహీన వర్గాలకు అండగా నిలుస్తోంది.

**ప్రారంభం, విస్తరణ:** ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య హామీ 2018 సెప్టెంబర్ 23న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జార□ండ్లోని రాంచీలో ఈ పథకాన్ని ప్రారంభించినప్పుడు, అది ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికింది. ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన గానూ పిలువబడే ఈ పథకం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రభుత్వ నిధులతో నడిచే ఆరోగ్య బీమా పథకంగా చరిత్ర సృష్టించింది. ఆరోగ్య సేవల పంపిణీలో సమగ్ర విధానాన్ని అవలంబిస్తూ, ప్రాథమిక స్థాయి నుండి తృతీయ స్థాయి వరకు (నివారణ, ప్రోత్సాహం, వైద్య సంరక్షణ) వ్యవస్థను బలోపేతం చేయడం దీని లక్ష్యం. ఆయుష్మాన్ భారత్ రెండు ప్రధాన భాగాలతో కూడిన నిరంతర సంరక్షణ స్వరూపం:

**ఆరోగ్య వెల్నెస్ కేంద్రాలు:** ఫిబ్రవరి 2018లో ప్రారంభించిన ఈ కేంద్రాలు, ఇప్పటికే ఉన్న ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రాలుగా రూపాంతరం చెందిస్తున్నాయి. సుమారు 1.5 లక్షల కేంద్రాల ఏర్పాటు లక్ష్యంతో, ఇవి మాతా, శిశు ఆరోగ్య సేవలు, ఉచిత మందులు, రోగ నిర్ధారణ సేవలు, అంటువ్యాధి కాని వ్యాధుల నిర్వహణతో సహా విస్తృత శ్రేణి సేవలను అందించడం ద్వారా ప్రజల ఇళ్లకు వైద్య సేవలను చేరువ చేస్తున్నాయి. ఆరోగ్య ప్రచారం, నివారణపై దృష్టి సారించడం ద్వారా ప్రజలను ఆరోగ్యంగా ఉంచడమే వీటి ప్రధాన ఉద్దేశ్యం.

**ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన:** ఆయుష్మాన్ భారత్ యొక్క రెండవ, కీలక భాగం ఇది. దేశ జనాభాలో అట్టడుగున ఉన్న 40% మంది పేద, బలహీన కుటుంబాలకు (సుమారు 12 కోట్లకు పైగా కుటుంబాలు, అనగా 55 కోట్లకు పైగా లబ్ధిదారులు) ద్వితీయ, తృతీయ స్థాయి ఆసుపత్రి చికిత్సల కోసం ప్రతి కుటుంబానికి సంవత్సరానికి ₹5 లక్షల ఆరోగ్య కవరేజీని అందిస్తుంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల




సామాజిక–ఆర్థిక, వృత్తిపరమైన ప్రమాణాల ఆధారంగా లబ్ధిదారులను గుర్తించారు.

**లక్ష్యాలు:** దేశంలోని అత్యంత పేద, బలహీన వర్గాలకు ఆరోగ్య భద్రతను కల్పించడం.

ప్రతి కుటుంబానికి సంవత్సరానికి ₹5 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్సను అందుబాటులోకి తేవడం.

ద్వితీయ, తృతీయ స్థాయి ఆసుపత్రి చికిత్సల భారాన్ని తగ్గించడం.

ఆరోగ్య సంరక్షణను అందరికీ అందుబాటులోకి తేవడం ద్వారా జీవన ప్రమాణాలను మెరుగుపరచడం.

1.5 లక్షల ఆరోగ్య, సంరక్షణ కేంద్రాల ద్వారా సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సంరక్షణను అందించడం.

**సాధించిన ప్రగతి - విజయపథంలో మైలురాళ్లు:** ప్రారంభించిన స్వల్పకాలంలోనే ఆయుష్మాన్ భారత్ గణనీయమైన పురోగతిని సాధించింది. డిసెంబర్ 20, 2024 నాటికి, 55 కోట్లకు పైగా లబ్ధిదారులు ₹5 లక్షల ఆరోగ్య బీమా కవరేజీని పొందుతున్నారు. ఏప్రిల్ 3, 2025 నాటికి, 31,846 ఆసుపత్రులు (ప్రభుత్వ, ప్రైవేట్) ఈ పథకం కింద నమోదయ్యాయి. 40 కోట్లకు పైగా ఆయుష్మాన్ కార్డులు జారీ చేయబడ్డాయి, 8.50 కోట్లకు పైగా ఆసుపత్రి ప్రవేశాలు నమోదయ్యాయి. సీనియర్ సిటిజన్లు (70 ఏళ్లు పైబడినవారు), ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు కూడా ఈ పథకం పరిధిలోకి వచ్చారు. ఆసుపత్రిలో చేరడానికి ముందు 3 రోజుల ఖర్చులు, డిశ్చార్జ్ అయిన తర్వాత 15 రోజుల ఖర్చులు కూడా పథకం పరిధిలోకి వస్తాయి.

**డిజిటల్ స్పర్శ:** ఆరోగ్య సంరక్షణలో నవ శకం. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ ఈ పథకానికి సరికొత్త డిజిటల్ రూపాన్నిచ్చింది. ఇది రోగులు, వైద్యులు, ఆసుపత్రులను అనుసంధానించే ఒక ఏకీకృత డిజిటల్ ఆరోగ్య పర్యావరణ వ్యవస్థ. ఆరోగ్య రికార్డులను డిజిటల్గా నిర్వహించడం, ఆరోగ్య నిపుణులు, సౌకర్యాల నమోదు ప్రక్రియను సులభతరం చేయడం ద్వారా ఇది పారదర్శకతను, లభ్యతను పెంచుతుంది. ఏప్రిల్ 5, 2025 నాటికి, 76 కోట్లకు పైగా ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య ఖాతాలు సృష్టించబడ్డాయి. 5.95 లక్షలకు పైగా ఆరోగ్య సంరక్షణ నిపుణులు, 3.86 లక్షలకు పైగా ఆరోగ్య సౌకర్యాలు దీని కింద నమోదయ్యాయి. 52 కోట్లకు పైగా ఆరోగ్య రికార్డులు డిజిటల్గా అనుసంధానించబడ్డాయి.

**అమలు, నిధులు:** జాతీయ సంకల్పానికి ప్రతిబింబంఈ పథకాన్ని అమలుపరిచే బాధ్యత కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ హెల్త్ అథారిటీ పర్యవేక్షిస్తుంది. 2025–26 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ₹86,175 కోట్లు కేటాయించింది, ఇది ఆరోగ్య రంగానికి గణనీయమైన ప్రోత్సాహం. పథకం విజయవంతమైన అమలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం తప్పనిసరి. కర్ణాటక, గుజరాత్, రాజస్థాన్ వంటి రాష్ట్రాలు అమలులో ముందంజలో ఉండగా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కూడా తమ పరిధిలో ఎక్కువ మందికి లబ్ధి చేకూర్చేందుకు కృషి చేస్తున్నాయి. ఈ పథకం ప్రతి సంవత్సరం సుమారు 6 కోట్ల మంది భారతీయులు వైద్య ఖర్చుల వల్ల పేదరికంలోకి జారిపోకుండా రక్షిస్తోంది.

**సవాళ్లు, పరిష్కారాలు:** ముందడుగు వేస్తూ గొప్ప లక్ష్యంతో ప్రారంభించిన ఆయుష్మాన్ భారత్ అమలులో కొన్ని సవాళ్లను ఎదుర్కొంటోంది. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లేమి, నాణ్యమైన వైద్య సదుపాయాల కొరత, ముఖ్యంగా నిపుణులైన వైద్యులు, అధునాతన పరికరాల లభ్యత ఒక సమస్య. ప్రైవేట్ ఆసుపత్రుల పూర్తిస్థాయి భాగస్వామ్యం ఇంకా ఆశించిన స్థాయిలో లేదు. నిధుల విడుదల, మోసాల నివారణ, తీవ్రమైన వ్యాధుల చికిత్సలు పథకం పరిధిలోకి రాకపోవడం, పట్టణ–గ్రామీణ వ్యత్యాసాలు ఇతర సవాళ్లు.

**పరిష్కారాలు:** ఈ సవాళ్లను అధిగమించడానికి పరిష్కార మార్గాలు కూడా స్పష్టంగా ఉన్నాయి. ప్రజల్లో అవగాహన పెంచడానికి స్థానిక భాషల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలి. వైద్య సదుపాయాలను మెరుగుపరచడానికి పెట్టుబడులు పెంచి, టెలిమెడిసిన్ వంటి సాంకేతికతలను విస్తృతంగా ఉపయోగించాలి. ప్రైవేట్ ఆసుపత్రులకు ప్రోత్సాహకాలు అందించి, వారి భాగస్వామ్యాన్ని పెంచాలి. మోసాలను అరికట్టడానికి సాంకేతికత ఆధారిత నిఘా, పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలి. అవసరమైన అన్ని చికిత్సలను పథకం పరిధిలోకి తీసుకురావడానికి నిరంతరం సమీక్షించాలి. ఆసుపత్రుల పనితీరును అంచనా వేస్తూ, నాణ్యమైన వైద్యం అందించేలా కఠిన ప్రమాణాలు అమలు చేయాలి. పథకం అమలును పర్యవేక్షించడానికి, సమస్యలను పరిష్కరించడానికి ఒక బలమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలి.

**ఆరోగ్య భారతావని కల సాకారం దిశగా..** ఆయుష్మాన్ భారత్ యోజన భారతదేశ ఆరోగ్య సంరక్షణ రంగంలో ఒక చారిత్రాత్మక పథకం. దీనికి ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ తోడవ్వడం ఆరోగ్య సంరక్షణను మరింత సులభతరం, పారదర్శకం, అందుబాటులోకి తెస్తుంది. ఈ పథకం యొక్క పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవడానికి ప్రభుత్వం, సంబంధిత అధికారులు, ప్రజలు కలిసికట్టుగా కృషి చేయాలి. సవాళ్లను అధిగమిస్తూ, లోపాలను సరిదిద్దుకుంటూ ముందుకు సాగితే, ఆర్థిక భారం లేని ఆరోగ్య భారతావని కల త్వరలోనే సాకారమవుతుంది. ఆయుష్మాన్ భారత్ దివాస్ సందర్భంగా, ఈ మహత్తర యజ్ఞంలో మనందరం భాగస్వాములమవుదాం, ఆరోగ్యకరమైన, సుసంపన్నమైన భవిష్యత్తుకు బాటలు వేద్దాం.

# బిజినెస్

## మార్కెట్లకు స్వల్ప నష్టాలు

ముంబయి: దేశీయ మార్కెట్లు బుధవారం స్వల్ప నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు ఉన్నప్పటికీ.. భారత్-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు సూచీల పై ప్రభావం చూపించాయి. మదుపర్లు ఆచితూచి వ్యవహరించడంతో ట్రేడింగ్ ఆద్యంతం సూచీలు తీవ్ర ఊగిసలాటకు గురై చివరకు స్వల్పంగా నష్టపోయాయి.

ఈ ఉదయం 80,370 పాయింట్ల వద్ద ఉత్సాహంగానే ప్రారంభమైన సెన్సెక్స్ ఆరంభంలో కాసేపు లాభాల్లో పయనించింది. ఇంట్రాడేలో 80,525.61 గరిష్ఠ స్థాయిని తాకింది. అయితే, ఆ జోరు ఎంతో సేపు కొనసాగలేదు. మదుపర్ల లాభాల స్వీకరణతో ఒత్తిడికి గురైన సూచీ.. ఒక దశలో 79,879 కనిష్ఠ స్థాయికి పడిపోయింది. చివరకు కాస్త తేరుకుని 46.14 పాయింట్ల స్వల్ప నష్టంతో 80,242.24 వద్ద ముగిసింది. అటు నిఫ్టీ కూడా అత్యల్పంగా 1.75 పాయింట్లు తగ్గి 24,334.20 వద్ద స్థిరపడింది. డాలర్తో రూపాయి మారకం విలువ 47 పైసలు పెరిగి 84.49గా కొనసాగుతోంది. నిఫ్టీలో మారుతీ సుజుకీ, హెచ్డీఎఫ్సీ లైఫ్, భారతీ ఎయిర్టెల్, ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఏషియన్ పెయింట్స్, ఎవరెడీ కార్పొరేషన్ షేర్లు రాణించగా.. బజాజ్ ఫిన్సర్వ్, బజాజ్ ఫైనాన్స్, ట్రెంట్, టాటా మోటార్స్, ఎస్బీఐ షేర్లు ఒత్తిడికి గురయ్యాయి. రియల్టీ సూచీ 2 శాతం పెరగ్గా.. మీడియా, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సూచీలు 2శాతం మేర కుంగాయి.




## నాస్ డక్‌లో ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్



ప్రపంచ వేదికపై భారతీయ వైద్య సాంకేతికతకు ఒక నిర్ణయాత్మక ముందడుగులో, స్వదేశీ ఎస్ ఎస్ ఐ మంత్ర సర్జికల్ రోబోటిక్ సిస్టమ్ తయారీదారులు ఎస్ ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్ నాస్ డక్ లో జాబితా చేయబడింది. ఏప్రిల్ 25, 2025న ట్రేడింగ్ ప్రారంభమవుతుందని భావిస్తున్నారు, కంపెనీ షేర్లు 'ఎస్ ఎస్ ఐ ఐ' అనే టిక్కర్ చిహ్నం కింద జాబితా చేయబడ్డాయి.

డిసెంబర్ 31, 2024తో ముగిసిన సంవత్సరానికి SS ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్ అద్భుతమైన ఆర్థిక వృద్ధిని నమోదు చేసింది, ఆదాయాలు $ 20.6 మిలియన్లకు చేరుకున్నాయి – ఇది మునుపటి సంవత్సరం ఆదాయం %ు$5.9 మిలియన్ల నుండి 3.5 రెట్లు పెరుగుదల. స్థూల మార్జిన్లు కూడా గణనీయమైన మెరుగుదలను చూపించాయి, 2023లో 12.3% నుండి 40.9%కి పెరిగాయి, ఇది కంపెనీ యొక్క బలమైన ఆర్థిక పనితీరు మరియు విస్తరిస్తున్న మార్కెట్ ఉనికిని హైలైట్ చేస్తుంది., ఇది భారతదేశంలోని 75 ప్రదేశాలలో 80 ఆసుపత్రులలో స్థాపించబడింది, అలాగే నేపాల్, ఈక్వెడార్, గ్వాటెమాల, ఫిలిప్పీన్స్, ఇండోనేషియా, శ్రీలంక మరియు ఉక్రెయిన్‌తో సహా దేశాలలో దాని అడుగుజాడలను విస్తరిస్తోంది.

ఎస్ ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్ నాస్ డక్‌లో అరంగేట్రం చేయడం పట్ల అపారమైన ఆనందం మరియు కృతజ్ఞతను వ్యక్తం చేస్తూ, వ్యవస్థాపకుడు, ఛైర్మన్ మరియు సిఈఓ డాక్టర్ సుధీర్ శ్రీవాస్తవ మాట్లాడుతూ, "నాస్ డక్ లో అధికారిక లిస్ట్ చేయడం SS ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్‌కు ఒక ఉత్తేజకరమైన మైలురాయిని సూచిస్తుంది మరియు ప్రపంచ స్థాయి %ు×% మంత్ర సర్జికల్ రోబోటిక్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయడంలో మా బృందం సాధించిన విజయాలను ప్రతిబింబిస్తుంది. ఈ వ్యవస్థ అత్యున్నత స్థాయి నాణ్యత, భద్రత, సామర్థ్యం మరియు సరసతను అందిస్తుంది, ప్రపంచ వ్యాప్తంగా విస్తృత శ్రేణి రోగులకు అత్యాధునిక రోబోటిక్ సర్జికల్ విధానాలను అనుమతిస్తుంది. గర్వించదగిన 'మేడ్ ఇన్ ఇండియా ఫర్ వరల్డ్' ఆవిష్కరణగా, ప్రపంచ ఆరోగ్య సంరక్షణ రంగంలో భారతదేశం యొక్క ఉనికిని పెంచడంలో మేము సహాయం చేస్తున్నాము." అని అన్నారు.

## మైక్ ఎలక్ట్రానిక్స్ ఉద్యోగుల భద్రత



హైదరాబాద్ : ఎల్ ఈడి డిస్ప్లే మరియు లైటింగ్ పరిష్కారాల్లో అగ్రగామి సంస్థ మైక్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ ప్రముఖ ఐఎస్ఓ 14001:2015 (పర్యావరణ నిర్వహణ వ్యవస్థ) మరియు ఐఎస్ఓ 45001:2018 (ఉద్యోగుల ఆరోగ్యం మరియు భద్రత నిర్వహణ వ్యవస్థ) అంతర్జాతీయ ప్రమాణపత్రాలను అందుకున్నట్లు ఈ రోజు గర్వంగా ప్రకటించింది. ఈ గ్లోబల్ గుర్తింపులు మైక్ సంస్థ తన ఆపరేషన్లలో స్థిరత్వం మరియు ఉద్యోగుల సంక్షేమం పట్ల ఉన్న అఖండ నిబద్ధతకు కీలక మైలురాయిగా నిలుస్తున్నాయి. ఇక ఐఎస్ఓ 45001:2018 సర్టిఫికేషన్ సంస్థ ఉద్యోగులకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన పని వాతావరణం కల్పించేందుకు తీసుకుంటున్న చర్యలను తెలియజేస్తుంది. ఈ విజయంపై మైక్ ఎలక్ట్రానిక్స్ సీఈఓరక్షిత్ మథూర్ మాట్లాడుతూ," స్థిరత్వం మరియు మా ఉద్యోగుల భద్రత ఎప్పుడూ మైక్ ఎలక్ట్రానిక్స్ యొక్క గుండెతుంటుగా ఉన్నాయి. ఈ సర్టిఫికేషన్లు మా బృందం చేసిన కృషికి మరియు నిబద్ధతకు ప్రతిబింబంగా నిలుస్తున్నాయి. మన పరిసరాలపై, మన ఉద్యోగులపై, మన సమాజంపై సానుకూల ప్రభావం చూపించేందుకు మేము తీసుకుంటున్న ప్రయత్నాలకు ఇవి ఒక గుర్తింపుగా ఉన్నాయి. ఇది మమ్మల్ని మరింత బాధ్యతగల పరిశ్రమలో మార్గదర్శకులుగా ముందుకు నడిపేందుకు ప్రేరేపిస్తోంది." అన్నారు.

## భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ నుండి అవంటెల్ కు 17.7 కోట్ల ఆర్డర్

హైదరాబాద్ : అవాంటెల్ లిమిటెడ్ భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ నుండి ₹17.7 కోట్ల విలువైన కొనుగోలు ఆర్డర్‌ను అందుకుంది, ఇది ఏరోస్పేస్ మరియు రక్షణ రంగాలలో భారతదేశం యొక్క స్వావలంబన పట్ల తన నిబద్ధతను మరింత బలోపేతం చేస్తుంది. ఈ ఒప్పందంలో గ్రౌండ్ మరియు ఏరోస్పేస్ అప్లికేషన్ల కోసం 01 కె డబ్ల్యూ హెచ్ ఎఫ్ సాఫ్ట్‌వేర్ డిఫైన్డ్ రేడియోల సరఫరా, సంస్థాపన మరియు కమీషన్ చేయడం ఉంటుంది. ఈ ఆర్డర్‌ను సెప్టెంబర్ 20, 2028 నాటికి అమలు చేయాలి మరియు ఒప్పందం ముఖ్యమైన వ్యవధిలో 3% పనితీరు బ్యాంక్ గ్యారెంటీ ఉంటుంది.

ఈ సహకారం ద్వారా, అవాంటెల్ మేక్ ఇన్ ఇండియా మరియు ఆత్మనిర్భర్ భారత్ చొరవలకు మద్దతు ఇస్తూనే ఉంది, దేశీయ రక్షణ పరిశ్రమలో వృద్ధిని పెంపొందిస్తూ జాతీయ భద్రతకు దోహదపడుతుంది. భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, భారత సాయుధ దళాల కోసం అత్యాధునిక ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు మరియు వ్యవస్థలను తయారు చేస్తుంది.

"భారతదేశం యొక్క స్వదేశీ రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేయాలనే మా ఉమ్మడి దృక్పథాన్ని బలోపేతం చేసే ఈ ముఖ్యమైన ఆర్డర్‌పై భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్‌తో సహకరించడం మాకు గర్వకారణం" అని అవాంటెల్ లిమిటెడ్ డైరెక్టర్ సిద్ధార్థ అబ్బూరి అన్నారు. ఈ భాగస్వామ్యం దేశ అంతరిక్ష మరియు రక్షణ రంగాల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చే అధునాతన సాంకేతిక పరిష్కారాలను అందించడంలో ఆవిష్కరణ మరియు శ్రేష్ఠత పట్ల అవాంటెల్ యొక్క నిరంతర నిబద్ధతను హైలైట్ చేస్తుంది. మేక్ ఇన్ ఇండియా ఆత్మనిర్భర్ భారత్ చొరవలకు అర్థవంతంగా సహకరించడానికి మేము అంకితభావంతో ఉన్నాము."అని అన్నారు.

## దిశ హోమ్ లోన్స్‌ను ప్రవేశపెట్టిన యాక్సిస్ ఫైనాన్స్

AXIS FINANCE

ముంబై: భారతదేశపు అగ్రశ్రేణి నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీల్లో (ఎన్‌బీఎఫ్‌సీ) ఒకటైన యాక్సిస్ ఫైనాన్స్, అక్షయ తృతీయ సందర్భంగా తమ యాక్సిస్ ఫైనాన్స్ దిశ హోమ్ లోన్స్‌ను ఆవిష్కరించింది. ఆర్థికంగా బలహీన వర్గాలు (ఈడబ్ల్యూఎస్) మరియు అల్పాదాయ వర్గాల (ఎల్ఐజీ) గృహ కొనుగోలు ఆకాంక్షలను తీర్చే విధంగా ఇది రూపొందించబడింది.

కస్టమర్ల అవసరాలకు అనుగుణంగా స్పందిస్తూ, ప్రక్రియను వేగవంతం చేసే విధమైన సిస్టమ్‌ల దన్నుతో భౌగోళికంగా వివిధ ప్రాంతాలవ్యాప్తంగా రుణప్రక్రియ యావత్తూ నిరాటంకంగా సాగేలా దిశ హోమ్ లోన్స్ రూపొందించబడ్డాయి.

శాలరీడ్ (రెసిడెంట్ ఎన్నారై), స్వయం ఉపాధి పొందుతున్న వారు, ఇలా వివిధ వరాలకు అనువైన విధంగా ఇది తీర్చిదిద్దబడింది. సంఘటిత, సెమీ-సంఘటిత లేదా అసంఘటిత ఆదాయ పత్రాలు ఉన్న వారు, ఆర్థిక సహాయం కోసం అన్వేషిస్తున్న వారి అవసరాలను ఇది తీరుస్తుంది. సిద్ధంగా ఉన్న/నిర్మాణ దశలో ఉన్న/రీసేల్ ప్రాపర్టీల కొనుగోలుకు, ప్లాట్ ం నిర్మాణం, స్వయంగా నిర్మించుకోవడం. హోమ్ రెనోవేషన్ / ఎక్స్‌టెన్షన్ ఇలా వివిధ అవసరాల కోసం ఈ రుణాన్ని పొందవచ్చు."అక్షయ తృతీయ పర్వదినం సందర్భంగా 'యాక్సిస్ ఫైనాన్స్ దిశ హోమ్ లోన్స్‌ను ఆవిష్కరించడమనేది గృహ కొనుగోలు ప్రక్రియను మరింత అందుబాటులోకి తేవాలనే మా లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. గృహాన్ని కొనుగోలు చేయాలన్న ఆర్థికంగా బలహీన వర్గాల ఆకాంక్షలకు, వాటిని సాకారం చేసుకోవడానికి మధ్య ఉండే ఆర్థిక అంతరాలను భర్తీ చేసేందుకు ఇది తోడ్పడుతుంది. ఈ సెగ్మెంట్లో హౌసింగ్ ఫైనాన్స్‌ను మరింత అందుబాటులోకి తేవాలన్న ప్రభుత్వ కృషికి అనుగుణంగా ఇది ఉంటుంది. వివిధ భౌగోళిక ప్రాంతాల వ్యాప్తంగా కస్టమర్ల వైవిధ్య అవసరాలకు అనుగుణంగా, అనుకూలీక రించిన విస్తృతమైన సొల్యూషన్స్‌ను దిశ హోమ్ లోన్స్ అందిస్తాయి" అని యాక్సిస్ ఫైనాన్స్ ఎండీ – సీఈవో సాయి గిరిధర్ తెలిపారు.

## పెయింట్ స్టూడియోను ప్రారంభించిన బిర్లా ఓపస్



హైదరాబాద్: ఆదిత్య బిర్లా గ్రూప్ కంపెనీ గ్రాసిమ్ ఇండస్ట్రీస్‌లో భాగమైన బిర్లా ఓపస్ పెయింట్స్, ఈరోజు హైదరాబాద్‌లో తన బిర్లా ఓపస్ పెయింట్ స్టూడియోను (కంపెనీ యాజమాన్యంలోని మరియు కంపెనీ ఆపరేటెడ్ ఎక్స్‌పీరియన్స్ స్టోర్) ప్రారంభించామని ప్రకటించింది. గురుగ్రామ్, లక్నో, ముంబయి, నవీ ముంబయి, బెంగళూరులో ఇప్పటికే విజయవంతంగా ప్రారంభించిన అనంతరం, పెయింట్ మరియు డెకర్ పరిశ్రమను ఆవిష్కరణ, ప్రీమియం ఆఫర్‌లు మరియు నిజంగా లీనమయ్యే కస్టమర్ అను భవం ద్వారా మార్చాలనే బ్రాండ్ నిబద్ధతను ఈ విస్తరణ మరింత బలోపేతం చేస్తుంది.

బిర్లా ఓపస్ పెయింట్స్ హైదరాబాద్ స్టూడియో సాధారణ రిటైల్ ప్రయాణాన్ని స్ఫూర్తిదాయకమైన, లీనమయ్యే అనుభవంగా మార్చడానికి ఆలోచనాత్మకంగా రూపొందించారు. ఈ పెయింట్ స్టూడియో సంప్రదాయ పెయింట్ దుకాణాలకు అతీతంగా సృజనాత్మకతకు కేంద్రంగా తీర్చిదిద్దారు. ఇది ఒక ఎక్స్‌పీరియన్స్ కేంద్రం. ఇది విని యోగదారుల సృజనాత్మకతను మరింత కొత్తగా ఆవిష్కరిం చుకునేందుకు, నిజ జీవిత వాతావరణంలో రంగులను తాకడానికి, అనుభూతి చెందడానికి మరియు ఆస్వాదించేందుకు అనుమతిస్తుంది. వినియోగదారుల వ్యక్తిగతీకరించిన గైడ్ ద్వారా షేడ్ ఎంపిక, టెక్చర్‌లు, వినియోగించే నైపుణ్యాలపై నిపుణుల నుంచి ఉచిత మార్గదర్శకత్వాన్ని కూడా పొందవచ్చు. అధునాతన విజువలైజేషన్ సాధనాలు ఇంటి యజమానులు వారు ఎంచుకున్న రంగులు నిజ జీవిత సెట్టింగ్‌లలో ఎలా కనిపిస్తాయో ముందస్తుగా వీక్షించేందుకు సహాయపడతాయి..

బిర్లా ఓపస్ పెయింట్స్ సీఈఓ రక్షిత్ హర్గవే మాట్లాడుతూ, "హైదరాబాద్‌లోని మా కొత్త పెయింట్ స్టూడియో కేవలం రిటైల్ స్థలం మాత్రమే కాదు, ఇది మీ పెయింటింగ్ అవసరాలకు ఒక అనుభవ కేంద్రం. అత్యాధునిక సాంకేతికత నుంచి స్థానికంగా ప్రేరణ పొందిన షేడ్ ప్యాలెట్‌ల వరకు, వినియోగదారులు, నిపుణులు అన్వేషించేందుకు, ప్రయోగాలు చేయడానికి, వ్యక్తీకరించడానికి మేము ఒక స్థలాన్ని సృష్టిస్తున్నాము. పెయింట్‌లతో నిమగ్నమయ్యే విధానాన్ని మార్చడానికి, పెయింటింగ్ ప్రయాణాన్ని మరింత వ్యక్తిగతీకరించేందుకు, లీనమయ్యేలా మరియు స్ఫూర్తిదాయకంగా మార్చడానికి మా నిబద్ధతను ఈ స్టూడియో ప్రతిబింబిస్తుంది" అని వివరించారు. .

## దేవూ లూబ్రికెంట్లను ప్రారంభించిన దేవూ & మిల్డు




ఇంజనీరింగ్ అత్యుత్తమ వారసత్వానికి పేరుగాంచిన ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన బ్రాండ్ దేవూ, న్యూఢిల్లీలోని లే మెరిడియన్‌లో జరిగిన అద్భుతమైన లాంచ్ ఈవెంట్‌తో భారతీయ ఆటోమోటివ్ లూబ్రికెంట్ రంగంలోకి అధికారికంగా ప్రవేశించింది. దేవూ లూబ్రికెంట్స్ ఇప్పుడు భారతదేశంలో అందుబాటులోకి రావడంతో, భారతీయ తయారీ రంగంలో విశ్వసనీయ పేరుగాంచిన మంగళి ఇండస్ట్రీస్ లిమిటెడ్‌తో వ్యూహాత్మక లైసెన్సింగ్ సహకారంతో ఈ ఆవిష్కరణ పరిశ్రమలో ఒక కీలకమైన ఘట్టాన్ని సూచిస్తుంది.

భారత ఆటోమోటివ్ మార్కెట్లోకి అధికారిక ప్రవేశాన్ని సూచిస్తూ, దేవూ లూబ్రికెంట్స్, ద్విచక్ర వాహనాలు మరియు ప్యాసింజర్ కార్ల నుండి వాణిజ్య మరియు వ్యవసాయ వాహనాల వరకు అనేక రకాల వాహనాల కోసం రూపొందించబడిన అధిక పనితీరు గల లూబ్రికెంట్ల ప్రీమియం శ్రేణిని ప్రారంభించింది. ఇంజనీరింగ్ నైపుణ్యం మరియు ఆవిష్కరణల వారసత్వంతో, దేవూ విశ్వసనీయమైన, మన్నికైన, వినియోగదారు-స్నేహపూర్వక ఉత్పత్తులను ఉత్పత్తి చేయడంలో గుర్తింపు పొందింది, ఎందుకంటే బ్రాండ్ విస్తృత శ్రేణి వినియోగదారులకు నాణ్యతను అందుబాటులోకి తీసుకురావడానికి ప్రాధాన్యత ఇస్తుంది. దేవూ లూబ్రికెంట్ల ఆవిష్కరణ భారతదేశ లూబ్రికెంట్ రంగంలో ఒక కొత్త బెంచ్‌మార్క్‌ను నెలకొల్పుతుంది, భారతీయ డ్రైవింగ్ పరిస్థితులకు అనుగుణంగా ప్రపంచ స్థాయి నాణ్యతను అందిస్తుంది.

దేవూ లూబ్రికెంట్లను ఆవిష్కరించిన సందర్భంగా, దేవూ స్ట్రాటజీ %ఀ% గ్రోత్ డైరెక్టర్ శ్రీ వినీత్ సింగ్ మాట్లాడుతూ, "దేవూ ఎల్లప్పుడూ ఆవిష్కరణ, నమ్మకం మరియు పనితీరుకు అండగా నిలుస్తుంది. దేవూ మరియు మంగళి ఇండస్ట్రీస్ లిమిటెడ్ మధ్య ఈ శక్తివంతమైన కూటమి ద్వారా, ప్రపంచంలోని అత్యంత డైనమిక్ మరియు డిమాండ్ ఉన్న మార్కెట్లలో ఒకటైన అధిక-పనితీరు గల లూబ్రికెంట్ల భవిష్యత్తును మేము రూపొందిస్తున్నాము. ఈ ఆవిష్కరణతో, భారతీయ ఆటోమోటివ్ పరిశ్రమను సాధికారపరచడానికి అంకితమైన దీర్ఘకాలిక ప్రయాణాన్ని మేము ప్రారంభిస్తాము."

## తప్పుదోవ పట్టించే మ్యాజిక్ బ్రిక్లపై ఎన్ఏఆర్-ఇండియా ఆదేశాలు

NATIONAL ASSOCIATION OF REALTORS - INDIA
CREDIBLE VOICE OF REALTORS

న్యూఢిల్లీ : భారతదేశం అంతటా రెరా-రిజిస్టర్డ్ మరియు లైసెన్స్ పొందిన రియల్ ఎస్టేట్ నిపుణులకు ప్రాతినిధ్యం వహిస్తున్న అత్యున్నత సంస్థ అయిన నేషనల్ అసోసియేషన్ ఆఫ్ రియల్టర్స్-ఇండియా (ఎన్ఏఆర్-ఇండియా) ఒక మైలురాయి మరియు అత్యవసర చర్యలో, మ్యాజిక్ బ్రిక్స్ రియాల్టీ సర్వీసెస్ లిమిటెడ్కు వ్యతిరేకంగా నాన్-ఎంగేజ్మెంట్ మరియు నాన్-కోఆపరేషన్ డైరెక్టివ్ను అధికారికంగా జారీ చేసింది. బ్రోకర్ సృష్టించిన జాబితాలు మరియు ఆదాయంపై ప్లాట్ఫాం యొక్క పునాది నిర్మించినప్పటికీ, రియల్ ఎస్టేట్ బ్రోకర్లను అగౌరవపరిచినందుకు, తప్పుగా ప్రాతినిధ్యం వహించినందుకు మరియు అట్టడుగున ఉంచినందుకు రియల్ ఎస్టేట్ రంగం అంతటా విస్తృతంగా విమర్శించబడిన మ్యాజిక్ బ్రిక్స్ విడుదల చేసిన ఇటీవలి వీడియోల నేపథ్యంలో ఈ అపూర్వమైన చర్య వచ్చింది.

సభ్యులకు ఎన్ఏఆర్-ఇండియా ఆదేశం (తక్షణమే అమలులోకి వస్తుంది)) మ్యాజిక్ బ్రిక్స్ తో అన్ని జాబితాలు, ప్రకటనలు మరియు వ్యాపార లావాదేవీలను నిలిపివేయండి. అధికారిక బహిరంగ క్షమాపణ మరియు వ్రాతపూర్వక నిబద్ధత జారీ చేయబడే వరకు ప్లాట్ఫామ్తో అన్ని నిశ్చితార్థాలను నివారించండి. తప్పుడు సమాచారాన్ని ఎదుర్కోవటానికి లైసెన్స్ పొందిన బ్రోకర్ల యొక్క ముఖ్యమైన మరియు నియంత్రిత పాత్ర గురించి ఖాతాదారులకు మరియు వినియోగదారులకు చురుకుగా అవగాహన కల్పించండి. అగౌరవం నమూనా బ్రేకింగ్ పాయింట్కు చేరుకుంటుందిరియల్ ఎస్టేట్ బ్రోకర్లు, ఏజెంట్లు మరియు నిపుణుల సహకారంతో మేజిక్ బ్రిక్స్ చారిత్రాత్మకంగా అభివృద్ధి చెందింది. ఏదేమైనా, వారి ఇటీవలి మార్కెటింగ్ ప్రచారాలు ఒక హద్దును దాటాయి, అదే పర్యావరణ వ్యవస్థ నుండి లాభాలను కొనసాగిస్తూ బ్రోకరేజ్ వృత్తిని బలహీనపరిచే కథనాన్ని ప్రదర్శించాయి.

ఎన్ఏఆర్-ఇండియా తీవ్రమైన నైతిక మరియు వృత్తిపరమైన ఆందోళనను వ్యక్తం చేసింది, ఈ మార్పును "వాణిజ్యపరంగా దోపిడీ" మాత్రమే కాకుండా దేశంలోని అతిపెద్ద రియల్ ఎస్టేట్ ప్లాట్ఫామ్లలో ఒకటి "నమ్మక ద్రోహం" అని పేర్కొంది. ఈ వైఖరి గురించి ఎన్ఏఆర్-ఇండియా చైర్మన్ సుమంత్ రెడ్డి మాట్లాడుతూ, "ఇది కేవలం ఒక ప్రచారం గురించి కాదు-ఇది సంవత్సరాలుగా నిశ్శబ్దంగా అణగదొ క్కడం గురించి చివరకు పిలవబడుతోంది. భారతీయ రియల్ ఎస్టేట్లో బ్రోకర్లు ఐచ్ఛిక భాగస్వాములు కాదుబీ వారు వెన్నెముక. వేదికలు దానిని గుర్తించి గౌరవించాలి. ఈ ఆదేశం గౌరవం, న్యాయబద్ధత మరియు మన వృత్తి యొక్క భవిష్యత్తు కోసం సమిష్టి వైఖరి "అవలంబిస్తామన్నారు.

## సంగారెడ్డిలో ప్యూర్ కొత్త షోరూమ్




సంగారెడ్డి: స్వరాష్ట్రంలో తమ కార్యకలాపాలను మరింత విస్తరించే దిశగా, ఎనర్జీ స్టోరేజ్ ఉత్పత్తుల అగ్రగామి మరియు ఈ-మొబిలిటీ ద్విచక్ర వాహనాల్లో ప్రముఖ సంస్థ అయిన ప్యూర్, సంగారెడ్డిలో తమ నూతన షోరూమ్ కెవి మోటార్స్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. కొత్త షోరూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సంగారెడ్డి కలెక్టర్ మరియు డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ శ్రీమతివి. క్రాంతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. షోరూమ్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ఈ సందర్భంగా కొనుగోలు చేసిన ప్రతి వాహనంపై కంపెనీ ప్రత్యేకంగా ఉచిత ఎక్స్‌టెండెడ్ వారంటీని అందిస్తోంది. కస్టమర్లకు దీర్ఘకాలికంగా మరింత విలువైన ప్రయోజనాలను అందించాలన్న బ్రాండ్ నిబద్ధతకు ఇది నిదర్శనంగా నిలుస్తుంది.

"సంగారెడ్డిలో కొత్త షోరూంను ప్రారంభించడం ద్వారా తెలంగాణలో మా కార్యకలాపాలను మరింతగా విస్తరించడంపై సంతోషిస్తున్నాం. హైదరాబాద్‌లో పుట్టిపెరిగిన సంస్థగా, ఈ ప్రాంతం ఎలక్ట్రిక్ మొబిలిటీ హబ్‌గా ఎదగడంలో మా వంతు తోడ్పాటు అందించడం మాకెంతో గర్వకారణమైన అంశం. పర్యావరణహిత రవాణా సొల్యూషన్స్‌కి పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చేందుకు ఈఎస్ఎస్‌లో మా సరికొత్త ఆవిష్కరణలను ప్యూర్‌పవర్ ప్రోడక్టుల ద్వారా సంగారెడ్డితో పాటు పొరుగు జిల్లాల్లోని వారికి మరింత అందుబాటులోకి తెచ్చేందుకు ఈ షోరూం ఉపయోగపడనుంది" అని ప్యూర్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో రోహిత్ వదేరా తెలిపారు.

## ఎన్‌సీడీ సిరీస్‌లో ముథూట్ ఫిన్‌కార్ప్ వి విడత



ముంబై: 138 ఏళ్ల ఘన చరిత్ర గల ముథూట్ పప్పచన్ గ్రూప్ (ముథూట్ బ్లూ) ఫ్లాగ్‌షిప్ కంపెనీ అయిన ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్ (ఎంఎఫ్ఎల్) %ు% విడత సెక్యూర్డ్, రిడీమబుల్ నాన్-కన్వర్టబుల్ డిబెంచర్లను (ఎన్‌సీడీ) జారీ చేస్తున్నట్లు ప్రకటించింది. 2025 ఏప్రిల్ 29న ఇవి జారీ చేయబడతాయి. వీటి ముఖ విలువ ఒక్కొక్కటి రూ. 1,000గా ఉంటుంది. లెండింగ్ మరియు ఫైనాన్సింగ్ కార్యకలాపాలు, ప్రస్తుత రుణాలపై వడ్డీ మరియు అసలు చెల్లింపు, సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం ఈ నిధులు ఉపయోగించుకోబడతాయి. రూ. 2,000 కోట్ల వరకు షెల్ఫ్ లిమిట్‌కి లోబడి రూ. 350 కోట్ల వరకు సమీకరించాలని ముథూట్ ఫిన్‌కార్ప్ లక్ష్యంగా పెట్టుకుంది.

"ఇన్వెస్టర్లకు సురక్షితమైన, అధిక రాబడినిచ్చే పెట్టుబడి అవకాశాన్ని కల్పించేలా కొత్త ఎన్‌సీడీ సిరీస్‌ను ప్రవేశపెట్టామని తెలియజేసేందుకు సంతోషిస్తున్నాం. మా 3,700 పైగా శాఖల ద్వారా, రూ. 5 లక్షల వరకు పెట్టుబడులకు ముథూట్ ఫిన్‌కార్ప్ వన్ మొబైల్ యాప్ ద్వారా, అలాగే మా భాగస్వామ్య నెట్‌వర్క్ ద్వారా ఇన్వెస్ట్ చేయొచ్చు. మా కస్టమర్ల మారుతున్న అవసరాలకు అనుగుణంగా వినూత్నమైన ఆర్థిక సాధనాలను అందించాలన్న నిబద్ధతకు ఈ సాధనం నిదర్శనంగా ఉంటుంది" అని ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్ సీఈవో షాజీ వర్గీస్ తెలిపారు.

### సెబీకి డిఆర్‌హెచ్ పి దాఖలు చేసిన

## కెనరా హెచ్ ఎస్ బిసి లైఫ్ ఇన్సూరెన్స్

Canara HSBC LIFE INSURANCE

భారతీయ జీవిత బీమా రంగంలో ప్రముఖ బ్యాంకు నేతృత్వంలోని ప్రైవేట్ ప్లేయర్ కెనరా HSBC లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, ప్రారంభ పబ్లిక్ ఆఫరింగ్ ( కోసం సెబీతో తన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ ను దాఖలు చేసిందిఈ ఆఫర్‌లో కెనరా బ్యాంక్ ("ప్రమోటర్ సెల్లింగ్ షేర్‌హోల్డర్") ద్వారా 137,750,000 వరకు ఈక్విటీ షేర్లతో సహా ఒక్కొక్కటి ₹10 ముఖ విలువ కలిగిన 237,500,000 వరకు ఈక్విటీ షేర్ల అమ్మకానికి ఆఫర్ ఉంటుందిబీ హెచ్ ఎస్ బిసి ఇన్సూరెన్స్ (ఆసియా-పసిఫిక్) హోల్డింగ్స్ లిమిటెడ్ ("ప్రమోటర్ సెల్లింగ్ షేర్‌హోల్డర్") ద్వారా 4,750,000 వరకు ఈక్విటీ షేర్లుబీ మరియు పంజాబ్ నేషనల్ బ్యాంక్ ("ఇన్వెస్టర్ సెల్లింగ్ షేర్‌హోల్డర్") ద్వారా 95,000,000 వరకు ఈక్విటీ షేర్లు.

ఎస్‌బిఐ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్, బిఎన్‌పి పారిబాస్, హెచ్ ఎస్ బిసి సెక్యూరిటీస్ %ఀ% క్యాపిటల్ మార్కెట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, జెఎం ఫైనాన్షియల్ లిమిటెడ్ మరియు మోతీలాల్ ఓస్వాల్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్ లిమిటెడ్ ఈ ఇష్యూకు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా ఉన్నాయి.

## డాక్టర్ రెడ్డీస్ తో సనోఫీ హెల్త్‌కేర్ భాగస్వామ్యం



హైదరాబాద్ %-% ప్రపంచ ఇమ్యునైజేషన్ వారం సందర్భంగా, ప్రపంచ ఔషధ సంస్థ అయిన డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ లిమిటెడ్‌బీ ఇకపై "డాక్టర్ రెడ్డీస్"గా సూచిస్తారు), భారతదేశంలో బెఫోర్టస్ (నిర్సెవిమాబ్) అనే నవల ఔషధాన్ని ప్రవేశపెట్టడానికి సనోఫీ హెల్త్‌కేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్తో తన వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విస్తరించింది. బెఫోర్టస్ మోనోక్లోనల్ యాంటీబాడీ నిర్సెవిమాబ్‌ను ముందుగా నింపిన ఇంజెక్షన్‌లో కలిగి ఉంది, ఇది నవజాత శిశువులు మరియు వారి మొదటి రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్ సీజన్‌లో జన్మించిన లేదా ప్రవేశించే శిశువులలో రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్ లోయర్ రెస్పిరేటరీ ట్రాక్ట్ డిసీజ్ నిరోధించడానికి ఉపయోగిస్తారు. ఇది 24 నెలల వయస్సు ఉన్న పిల్లలలో కూడా ఇవ్వబడుతుంది, వారు వారి రెండవ ఆర్ ఎస్ వి సీజన్ వరకు తీవ్రమైన రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్ వ్యాధికి గురవుతారు.

రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్ అనేది చాలా అంటువ్యాధి వైరస్, ఇది శిశువులలో తీవ్రమైన శ్వాసకోశ అనారోగ్యానికి దారితీస్తుంది. ముగ్గురు శిశువులలో ఇద్దరు వారి మొదటి సంవత్సరంలో రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్ బారిన పడుతున్నారు మరియు దాదాపు పిల్లలందరూ వారి రెండవ పుట్టినరోజు నాటికి ఈ వ్యాధి బారిన పడతారు. శిశువులలో బ్రోన్కియోలిటిస్ మరియు న్యుమోనియా వంటి లోయర్ రెస్పిరేటరీ ట్రాక్ట్ డిసీజ్ కి అత్యంత సాధారణ కారణం కావడంతో పాటు, ప్రపంచవ్యాప్తంగా శిశువులు ఆసుపత్రిలో చేరడానికి రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్ కూడా ఒక ప్రధాన కారణం, చాలా వరకు ఆసుపత్రిలో చేరడం ప్రసవానంతరం ఆరోగ్యకరమైన శిశువులలో జరుగుతుంది.

సనోఫీ వ్యాక్సిన్స్ (ఇండియా) అధిపతి నిత్య పద్మనాభన్ మాట్లాడుతూ, "బేఫోర్టస్‌ను భారతదేశానికి తీసుకురావడం అనేది ప్రతి బిడ్డను రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్ వంటి రోగనిరోధకత-నివారించగల వ్యాధుల నుండి రక్షించాలనే మా లక్ష్యంలో కీలకమైన భాగం. భారతదేశంలో, వ్యాధి భారం గణనీయంగా ఉండటం మరియు ముందస్తు రక్షణ చాలా ముఖ్యమైనది, డాక్టర్ రెడ్డీస్‌తో ఈ సహకారం మాకు వినూత్న పరిష్కారంతో తల్లిదండ్రులు మరియు ఆరోగ్య సంరక్షణ ప్రదాతలను చేరుకోవడానికి వీలు కల్పిస్తుంది. మేము కలిసి భారతదేశంలోని అనేక మంది పిల్లలకు రోగనిరోధకతకు సమాన ప్రాప్యతను మరియు నివారణ సంరక్షణను మెరుగుపరుస్తున్నాము. " అని అన్నారు.

## క్రాక్స్ గ్లోబల్ అంబాసిడర్‌గా రష్మిక మందాన్న




ది భారతదేశంలో క్రాక్స్ నిర్వహించే 'యువర్ క్రాక్స్, యువర్ స్టోరీ, యువర్ వరల్డ్' క్యాంపెయిన్ కు రష్మిక నాయకత్వం వహిస్తుంది. ఫన్ అండ్ ఇన్నోవేటివ్ ఫుట్ వేర్‌లో ప్రపంచ అగ్రగా మిగా ఉన్న సంస్థ క్రాక్స్. అద్భుతమైన డిజైన్ మరియు మన్నికతో ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమంది ఆదరణ చూరగన్న క్రాక్స్... ఇప్పుడు భారతదేశంలో మొట్ట మొదటి బ్రాం డ్ అంబాసిడర్‌గా నేషనల్ క్రష్ రష్మికను సెలెక్ట్ చేసుకుంది. ఈ సందర్భంగా క్రాక్స్ ఇంటర్నేషనల్ మార్కెటింగ్ హెడ్ యాన్ లె బోజెక్ గారు మాట్లాడుతూ, "రష్మిక క్రాక్స్ ప్రామాణికత, విశ్వాసం మరియు వ్యక్తిగత వ్యక్తీకరణను సూచిస్తుంది. భారతదేశం అంతటా, ముఖ్యంగా యువ వినియోగదారుల్లో ఆమెకున్న ఫాలోయింగ్ అద్భుతమైనది. స్థానిక వినియోగదారు లతో మా సంబంధాన్ని విస్తరించడానికి ఆమెను సరైన రాయబారిగా చేస్తుంది. రష్మిక మా ప్రచారానికి నాయకత్వం వహిస్తుండటంతో, క్రాక్స్ తో వారి వ్యక్తిత్వాన్ని జరుపుకోవడానికి కొత్త తరాన్ని ప్రేరేపించడానికి మేము ఉత్సాహంగా ఉన్నాము." అని అన్నారు

ఈ సందర్భంగా తన ఆలోచనలను పంచుకుంటూ కుల్ఫీ కలెక్టివ్ సీసీఓసహ వ్యవస్థాపకుడు అక్షత్ గుప్త మాట్లాడుతూ.. "క్రాక్స్ ఎల్లప్పుడూ చెప్పేది సెల్ఫ్ ఎక్స్‌ప్రెషన్ గురించే. ఈ క్యాంపెయిన్ ద్వారా, మేము జిబ్బిట్జ్‌ని కథగా చెప్పే పరికరంగా ఉన్నతీకరిం చాలనుకున్నాము. ఇది మన అనుభవాలు మనల్ని ఎలా మారుస్తాయో చెప్పే తీరు మనల్ని ఆకట్టుకుంటుంది. ఇది మీ ప్రపంచాన్ని, మీ మార్గాన్ని స్వంతం చేసుకోవడం గురించి చెప్తుంది. ఇదే అంశాన్ని రష్మిక మరింత అందంగా చెప్పింది." అని అన్నారు.

ఈ వ్యూహాత్మక భాగస్వామ్యంలో భాగంగా, అందుబాటులో ఉండే ఫ్యాషన్ కోసం పెరుగుతున్న డిమాండ్కు గుర్తించింది. రష్మిక యొక్క పాన్-ఇండియా అట్రాక్షన్ మరియు కల్చరల్ అప్పీల్ క్రాక్స్ బ్రాండ్ ను వినియోగదారులతో లోతైన సంబంధాలను ఏర్పరచుకో వడానికి అవకాశం కల్పిస్తుంది. వ్యక్తిత్వాన్ని కాపాడుకునే వారికి రోజువారీ స్టైల్ అవసరాలుగా ఉంచడం, ఉపయోగించని మార్కెట్లలో వృద్ధికి కొత్త మార్గాలను అన్లాక్ చేయడం లాంటివి చేస్తుంది.

"క్రాక్స్ ఎల్లప్పుడూ నాకు బాగా కనెక్ట్ అయ్యే బ్రాండ్. నాకు అందులోని రంగులు, విచిత్రమైన ఫోటోలు, అన్నింటికి మించి నిస్వార్థమైన వ్యక్తిత్వం అంటే చాలా ఇష్టం" అని అన్నారు రష్మిక మందన్న. అంతేకాకుండా "మీరు నన్ను తెలుసుకుంటే, నేను నన్ను వ్యక్తపరచడానికి ఎప్పుడూ వెనుకాడనని మీకు తెలుసు. అది కె-పాప్, కొరియన్ స్నాక్స్ లేదా సన్ఫ్లవర్స్ పట్ల నాకున్న ప్రేమ అయినా - నేను నా ప్రేమను వ్యక్తపరుస్తూనే ఉంటాను. క్రాక్స్ మరియు జిబ్బిట్జ్‌తో, నేను నాలోని సరికొత్త స్టైల్ కు, ఆనందానికి సిద్ధమయ్యాను. అంతేకాకుండా పూర్తిగా నా స్వంతమైనదాన్ని సృష్టించుకుంటాను. భారతదేశం అంతటా ఉన్న నా అభిమానులు 'యువర్ క్రోక్స్. యువర్ స్టోరీ. యువర్ వరల్డ్' క్యాంపెయిన్ ని చూసి, వారు క్రాక్స్ తో వారి స్వంత ప్రత్యేక శైలిని ఎలా వ్యక్తపరచవచ్చో తెలుసుకోవడం పట్ల నేను చాలా ఉత్సాహంగా ఉన్నాను." అని అన్నారు ఆమె.

# జాతీయ మైనారిటీల కమిషన్ చైర్మన్ గా జాన్ మస్కు?

జాతీయ మైనారిటీల కమిషన్ చైర్మన్ గా జాన్ మస్కు ను నియమించే అవకాశం ఉందని తెలుస్తోంది. జాన్ మస్కు చిన్ననాటి నుంచి ప్రజా ఉద్యమాలలో భాగంగా, క్రైస్తవ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితంగా పనిచేస్తూ, గత పది సంవత్సరాలుగా నేషనల్ క్రిస్టియన్ బోర్డ్ జాతీయ అధ్యక్షుడిగా విజయవంతంగా పనిచేస్తున్నారు.
ఎన్డీఏ కూటమిలోని అనేక ప్రభుత్వాలతో సమన్వయం కలిగి, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా – మైనారిటీ సెల్ జాతీయ అధ్యక్షుడిగా రామదాస్ అఠవాలే నాయకత్వంలో అనేక విజయాలను సాధించారు.
జాన్ మస్కు గారు దేశంలోని 29 రాష్ట్రాలలో క్రైస్తవ కమిటీలను స్థాపించి, సుమారు 40 లక్షల మంది ఇండిపెండెంట్ పాస్టర్లను సమీకరించారు. ఆయన నాయకత్వంలో నేషనల్ క్రిస్టియన్ బోర్డు దేశవ్యాప్తంగా గౌరవనీయ స్థానం పొందింది. దక్షిణ భారతదేశంలోని అన్ని క్రైస్తవ డినామినేషన్లను సమన్వయపరిచి పనిచేయడంలో ఆయన విశేషమైన అనుభవం ఉందిజ
హైదరాబాద్ పార్లమెంట్ స్థానానికి అభ్యర్థిగా పోటీ చేసిన అనుభవంతో పాటు, ముస్లిం సోదరులతో కలిసి పనిచేసిన సామరస్యత, బౌద్ధ, సిక్కు, జైన మైనారిటీల పట్ల కూడా సమానంగా సేవలు అందించారు. ఈ నేపథ్యంతో, జాన్ మస్కు గారిని లిజాతీయ మైనారిటీల కమిషన్ చైర్మన్ పదవికి ప్రభుత్వాలు పరిశీలిస్తున్నాయని, రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైందిలి .ఇది సాకారమైతే, మైనారిటీ హక్కుల పరిరక్షణలో క్రైస్తవుల తొలి పెద్ద విజయంగా, దేశ చరిత్రలో ఒక మైలురాయిగా నిలవనుందని క్రైస్తవ సమాజం భ ఆవిస్తోంది.



# కులగణనకు గ్రీన్ సిగ్నల్

**జనాభా లెక్కింపుతో పాటు కులగణన - ప్రధాని మోడీ అధ్యక్షతన కేంద్ర కేబినేట్ కులగణనకు ఓకే**
**సమావేశ వివరాలు వెల్లడించిన కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్**
**"కులగణను కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎప్పుడూ వ్యతిరేకిస్తూనే ఉన్నాయని ఆరోపణ**
**కొన్ని రాష్ట్రాలు చేసిన సర్వేలో పారదర్శకత లేదంటూ విసుర్లు**



న్యూఢిల్లీ : దేశంలో కులగణనపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే జన గణనలో కుల గణన అంశాన్ని చేర్చాలని కేంద్ర కేబినేట్ నిర్ణయించింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన మంత్రివర్గం సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు భేటీ అనంతరం కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. కులగణన విషయంలో కాంగ్రెస్ వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కులగణనను ఆ పార్టీ రాజకీయంగా వాడుకున్నట్లు విమర్శలు చేశారు.
"కులగణను కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎప్పుడూ వ్యతిరేకిస్తూనే ఉన్నాయి. 2010లో మాజీ




ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో కులగణనను కేబినెట్ పరిశీలిస్తుందని చెప్పారు. దీనిపై కేబినెట్ సబ్ కమిటీని సైతం నియమించారు. చాలా రాజకీయ పార్టీలు ఇందుకు మద్దతు తెలిపాయి. కాంగ్రెస్ పార్టీ, ఇండి కూటమి కులగణను కేవలం రాజకీయాల కోసమే వాడుకుంటాయి. కొన్ని రాష్ట్రాలు ఈ సర్వేలు బాగా చేశాయి. కానీ, మరికొన్ని రాష్ట్రాలు అటువంటి సర్వేలను పారదర్శకత లేకుండా కేవలం రాజకీయ కోణంలో మాత్రమే చేపట్టాయి. ఈ సర్వే వల్ల సమాజంలో చాలా అనుమానాలు రేకెత్తాయి." అని అశ్వినీ వైష్ణవ్, కేంద్ర మంత్రి అన్నారు.
కులగణన అంశం కేంద్రం పరిధిలోకి వస్తున్నప్పటికీ, కొన్ని రాష్ట్రాలు మాత్రం సర్వేల పేరుతో వాటిని నిర్వహించాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ విమర్శించారు. తదుపరి దేశవ్యాప్తంగా చేపట్టే జనాభా లెక్కల ప్రక్రియలో కులగణనను చేర్చి పారదర్శకంగా చేపట్టాలన్నదే మోదీ ప్రభుత్వ సంకల్పమని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. అయితే, ఏప్రిల్ 2020లోనే జనాభా లెక్కలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ కరోనా కారణంగా వాయిదా పడింది.
దేశంలో పలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు చెప్పారు. మేఘాలయ, అసోం జాతీయ రహదారుల ప్రాజెక్టులకు ఆమోదం తెలిపినట్లు వైష్ణవ్ వెల్లడించారు. 22 వేల 846 కోట్ల రూపాయలతో షిల్లాంగ్ నుంచి సిల్చార్ వరకు హైస్పీడ్ కారిడార్ ప్రాజెక్టుకు ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. క్వింటా చెరకుకు అదనంగా 15 రూపాయలను చెల్లించాలని నిర్ణయించినట్లు చెప్పారు. క్వింటా చెరకుకు 355 రూపాయలు మద్దతు ధర చెల్లించాలని మంత్రివర్గం నిర్ణయించిందని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. జాతీయ జనాభా లెక్కలతో కుల గణనను చేర్చడంపై కేంద్ర మంత్రి అశివిని వైష్ణవ్ మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎల్లప్పుడూ కుల గణనను వ్యతిరేకించాయి. 2010లో, దివంగత డాక్టర్ మన్మోహన్ సింగ్ క్యాబినెట్లో కుల గణన అంశాన్ని పరిగణించాలని అన్నారు. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకోవడానికి మంత్రుల బృందం ఏర్పడింది. చాలా రాజకీయ పార్టీలు కుల గణనను సిఫార్సు చేశాయి." అని అన్నారు.
కాంగ్రెస్ ప్రభుత్వంతో పాటు ఇండి కూటమి పార్టీలు కులగణను రాజకీయ సాధనంగా ఉపయోగించుకున్నాయని కేంద్రమంత్రి ఆరోపించారు. కొన్ని రాష్ట్రాలు కులాల గణనను బాగానే చేశాయని, మరొకొన్ని రాష్ట్రాలు మాత్రం పారదర్శకంగా లేని విధంగా రాజకీయ కోణం నుంచి మాత్రమే సర్వేలు నిర్వహించాయని అశ్విని వైష్ణవ్ ఆరోపించారు. ఇలాంటి సర్వేల వల్ల సమాజంలో సందేహాలు సృష్టించారని అన్నారు. మన సామాజిక నిర్మాణం రాజకీయాల వల్ల చెడిపోకుండా, సర్వేలకు బదులుగా కుల గణనను, జనాభా లెక్కల్లో చేర్చామని చెప్పారు.
కులగణన నిర్ణయంతో పాటు, 2025-26 చక్కర సీజన్లో చెరకుకు న్యాయమైన, లాభదాయకమైన ధర క్వింటాల్కి రూ. 355గా నిర్ణయించామని, ఇది బెంచ్ మార్క్ ధర అని, దీని కన్నా తక్కువ ధరకు కొనుగోలు చేయలేరని క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి చెప్పారు. షిల్లాంగ్ నుంచి సిల్చార్ వరకు రూ. 22,864 కోట్ల అంచానా వ్యయంతో హై స్పీడ్ కారిడార్ హైవేని నిర్మించేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

# పహల్గాం దాడి వెనక ఫరూఖ్ నెట్వర్క్..!



న్యూఢిల్లీ : పహల్గాంలో ఉగ్రవాదులు దాడి చేయడానికి కశ్మీర్ నుంచి పారిపోయి పాక్లో స్థిరపడిన ఓ ఉగ్రవాది నెట్వర్క్ సాయపడినట్లు జాతీయ దర్యాప్తు సంస్థ గుర్తించింది. లష్కరే తోయిబాకు చెందిన కమాండర్ఫరూఖ్ అహ్మద్ తేడ్వా కూడా ఈ దాడిలో కీలకపాత్ర పోషించినట్లు భావిస్తున్నారు. ఇటీవలే భద్రతా దళాలు కుప్వారాలో అతడి ఇంటిని పేల్చివేశాయి. గత రెండేళ్లలో కశ్మీర్లో చాలా ఉగ్రదాదులకు అతడు సాయం చేసినట్లు గుర్తించారు. ఫరూఖ్కు కశ్మీర్లోని పర్వతాలు, లోయల్లో మార్గాలపై పట్టు ఉంది. అతడే మూడు మార్గాల ద్వారా ఉగ్రవాదులు భారత్లోకి చొరబడేందుకు సాయం చేశాడు. ఇతడికి పాక్లో కూడా బలమైన సంబంధాలున్నాయి. 1990-2016 మధ్య ఇరుదేశాలకు పలుమార్లు ప్రయాణించాడు. పహల్గాంలోని ఉగ్రదాడి తర్వాత అతడికి సాయం చేసిన పలువురిని అదుపులోకి తీసుకొన్నారు. ప్రస్తుతం పాక్లో స్థిరపడిన ఫరూఖ్.. కశ్మీర్లోని తన నెట్వర్క్తో సంబంధాలు పెట్టుకొనేందుకు సెక్యూర్డ్ కమ్యూనికేషన్ యాప్సను వినియోగిస్తున్నాడు. ! దాడికి పాల్పడిన ఉగ్రవాదులు సాధారణంగా ట్రెక్కింగ్కు పర్వతారోహకులు వినియోగించే ఆల్పైన్ క్వెస్ట్ వంటి నేవిగేషన్ యాప్ను ఆఫ్లైన్ మోడ్లో వినియోగించినట్లు భావిస్తున్నారు. దీంతో ఉగ్రవాదులను గుర్తించడం కష్టంగా మారింది. దీనికితోడు ఉగ్రవాదుల వద్ద అల్ట్రాసెట్లు ఉన్నట్లు గుర్తించారు. 2023 నుంచి కశ్మీర్ లోయలో ముష్కరులు వీటిని వాడుతున్నారు. ఇవి సాధారణంగా జీఎస్ఎం, సీడీఎంఏ ఫోన్లలా పనిచేయవు. వీటిని ఫోన్లకు కూడా అనుసంధానించి.. ప్రత్యేకమైన రేడియో నెట్వర్క్ ద్వారా ఎన్క్రిప్టెడ్ సందేశాలను పంపించవచ్చు. గతంలో కేవలం మెసేజ్లు మాత్రమే వెళ్లేవి.. ఇప్పుడు వీటిద్వారా చిన్నచిన్న వాయిస్నోట్లు, వీడియోలు పంపించవచ్చు. ఒకవేళ అల్ట్రాసెట్ సిగ్నల్ను పసిగట్టినా.. అది కచ్చితమైన ప్రదేశం చూపించదు.. దీంతో దాదాపు 5-10 కిలోమీటర్ల వ్యాసార్థంలో గాలింపు చర్యలు చేపట్టాల్సిఉంది. పహల్గాం దాడి తర్వాత కూడా ఇలా సిగ్నల్స్ను పసిగట్టినా.. కచ్చితమైన ప్రదేశాన్ని మాత్రం గుర్తించలేదు

# మా ఒత్తిడితోనే కేంద్రం నిర్ణయం

**ఎట్టకేలకు మా విజన్ స్వీకరించినందుకు సంతోషం.. కేంద్రం కులగణన నిర్ణయంపై రాహుల్ గాంధీ..**



న్యూఢిల్లీ కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కింపుతో పాటు "కుల గణన" చేస్తామని బుధవారం సంచలన ప్రకటన చేసింది. అయితే, ఈ నిర్ణయంపై కాంగ్రెస్ ఎంపీ, లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. కాంగ్రెస్ ఒత్తిడి మేరకే కేంద్రం తలొగ్గిందని, కుల గణనకు అంగీకరించిందని ఆయన అన్నారు. "మేము కుల గణన నిర్వహిస్తామని పార్లమెంట్లో చెప్పాము. 50 శాతం రిజర్వేషన్ పరిమితిని కూడా రద్దు చేస్తామని అన్నాము. నరేంద్రమోడీ కేవలం 4 కులాలు ఉన్నాయని మాత్రమే చెప్పేవారు. ఏం జరిగిందో తెలియదు కానీ, 11 ఏళ్ల తర్వాత కులగణనను ప్రకటించారు. " అని అన్నారు. కులగణనపై ఎంత టైమ్ పడుతుందో కావాలని, దీనిపై మరింత తెలుసుకోవాలని అనుకుంటున్నామని అన్నారు.
ఇది మొదటి అడుగు మాత్రమే అని, తెలంగాణ కుల గణన కేంద్ర ప్రభుత్వానికి ఒక నమూనాలా, బ్లూ ప్రింట్గా మారవచ్చని ఆయన అన్నారు. కుల గణనకు ఈ ప్రభుత్వానికి మేము మద్దతు ఇస్తున్నామని, కుల గణనకు రెండు ఉదాహరణలు ఒకటి తెలంగాణ, రెండోది బీహార్ అని, ఈ రెండింటి మధ్య చాలా తేడా ఉందని రాహుల్ చెప్పారు. కుల గణన ద్వారా రిజర్వేషన్లు మాత్రమే కాదని, కొత్త అభివృద్ధి నమూనాను తీసుకురావడమే తమ దృక్పథమని అన్నారు. దేశంలో ఓబీసీలు, దళితులు, ఆదివాసీలు వారి భాగస్వామ్యం ఎంత అనేది కుల గణన ద్వారా కనుగొనబడుతుందని చెప్పారు. ఆర్టికల్ 15(5) ప్రకారం, ప్రైవేట్ విద్యా సంస్థల్లో రిజర్వేషన్లు ఇప్పటికే చట్టంగా ఉందని, ఎన్డీయే బీజేపీ ప్రభుత్వం దీనిని అమలు చేయాలని రాహుల్ గాంధీ కోరారు. ఉగ్రవాదంపై కేంద్రం కఠిన చర్యలు తీసుకోవాలని రాహుల్ గాంధీ కేంద్రాన్ని కోరారు. పెహల్గామ్ దాడికి పాల్పడినవారు సరైన మూల్యం చెల్లించుకోవాలని, ఉగ్రవాదంపై పోరుకు తమ మద్దతు ఉంటుందని చెప్పారు. ప్రధాన మంత్రి ఊగిసలాడకూడదని, అరకొర చర్యలు తీసుకోరాదని, పెహల్గామ్ ఉగ్రదాడిలో మరణించిన వారిని "అమరవీరులు"గా గుర్తించాలని కోరారు. ఈ విషయాన్ని బాధిత కుటుంబీకులు తన ద్వారా తెలియజేయాలని విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు.

# పీఓకే, గిల్గిత్ కి అన్ని విమానాలు రద్దు..

**పాక్ ఎయిర్పోర్టుల్లో హై అలర్ట్..**
**ఎయిర్ పోర్టుల్లో భద్రతా పోట్రోకాల్ పెంపు..**
**ఇస్లామాబాద్, రావల్పిండిలో ఎఫ్ -16లు మోహరింపు..**




న్యూఢిల్లీ : పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. మంగళవారం జరిగిన అత్యున్నత భేటీలో ప్రధాని నరేంద్రమోడీ ప్రతీకారం కోసం త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు. బుధవారం కూడా ప్రధాని వరస మీటింగ్లతో బిజీ బిజీగా ఉన్నారు. ఈ అన్ని పరిణామాలు చూస్తుంటే, భారత్ సైనిక చర్యకు ప్లాన్ చేస్తుందని స్పష్టంగా తెలుస్తోంది. అయితే, భారత్ ఎలా, ఎప్పుడు, ఎక్కడ దాడి చేస్తుందో అని దాయాది దేశం పాకిస్తాన్ హడలి చేస్తోంది.
ఇదిలా ఉంటే, పాకిస్తాన్ హై అలర్ట్ అవుతోంది. భారత్ ఏదో పెద్దగా ప్లాన్ చేస్తుందని అక్కడి ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో పాక్ ఆక్రమిత కాశ్మీర్(పీఓకే), గిల్గిట్-బాల్టిస్తాన్లోని పలు ప్రాంతాలకు విమానాలను క్యాన్సల్ చేసింది. గిల్గిట్, స్కర్దుతో పాటు పీఓకేలోని పలు ప్రాంతాలకు వెళ్లే అన్ని విమానాలను రద్దు చేసినట్లు స్థానిక మీడియా తెలిపింది. పాకిస్తాన్ ఇంటర్నేషనల్ ఎయిర్లైన్స్(పీఐఏ) కరాచీ, లాహోర్ నుంచి స్కర్దు వెళ్లే రెండు విమానాలను, ఇస్లామాబాద్ నుంచి స్కర్దు వెళ్లే రెండు విమానాలను, ఇస్లామాబాద్ నుంచి గిల్గిత్ వెళ్లే 4 విమానాలను రద్దు చేసింది.
భారత్తో పెరిగిన ఉద్రిక్తతలతో పాక్ తన గగనతలాన్ని హై అలర్ట్లో ఉంచింది. పాకిస్తాన్ అధికారులు అన్ని విమానాశ్రయాలను హై అలర్ట్లో ఉంచారు. భద్రత, నిఘా ప్రోటోకాల్ని గణనీయంగా పెంచారు. రావల్పిండి, ఇస్లామాబాద్లను రక్షించడానికి పాకిస్తాన్ ఎయిర్ ఫోర్స్ %ఖీ%-16 విమానాలను మోహరించింది. భారత్ దూకుడు వైఖరి కారణంగా పాకిస్తాన్ సియాల్కోట్ నుంచి ఆర్టిలరీ రెజిమెంట్ని ఇస్లామాబాద్కి తరలించింది. రావల్పిండిని రక్షించడానికి ఫైటర్ జెట్లను మోహరించినట్లు సమాచారం.

# ఎల్ఓసీ, అంతర్జాతీయ సరిహద్దు వెంబడి కాల్పులు..

**హాట్ లైన్ లో పాకిస్తాన్ కి స్ట్రాంగ్ భారత్.. వార్నింగ్**



పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్తాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. అయితే, ఎలాంటి కవ్వింపులు లేకుండానే పాకిస్తాన్ కాల్పు విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి కాల్పులు జరుపుతోంది. నియంత్రణ రేఖ(ఎల్ఓసీ) వెంబడి పదే పదే జరుగుతున్న కాల్పుల ఉల్లంఘనపై భారత్ పాకిస్తాన్కి గట్టి వార్నింగ్ ఇచ్చిందని రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి.
రెండు దేశాల సైనిక కార్యకలాపాల డైరెక్టర్ జనరల్స్(డీజీఎంఓలు) మంగళవారం హాట్లైన్లో భారత్ పాకిస్తాన్ని హెచ్చరించింది. మంగళవారం ఉదయం వరకు కాల్పుల విరమణ ఎల్ఓసీ వరకు మాత్రమే పరిమితమైంది. అయితే, రాత్రి జమ్మూ లోని పర్గ్వాల్ సెక్టార్లోని అంతర్జాతీయ సరిహద్దు వెంబడి పాకిస్తాన్ దళాలు కాల్పులు జరపడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. పాకిస్తాన్, భారత్ సైనిక చర్యలకు సిద్ధమైందని, తమ ఆర్మీ, నేవీ సిద్ధంగా ఉందని ప్రకటించిన కొద్దిసేపటికే భారత్ వార్నింగ్ ఇచ్చింది. భారత్ దాడి చేస్తుందనే భయంతో పాకిస్తాన్ తన కరాచీ పోర్టులో నేవీ షిప్లను, జలంతర్గాముల్ని మోహరించింది. దేశంలో విమాన కార్యకలాపాలను ఆ దేశ ఎయిర్ఫోర్స్ 50 శాతానికి తగ్గించింది. పాక్ మంత్రి ఒకరు ఇప్పటికే భారత్ రాబోయే 24-36 గంటల్లో దాడి చేస్తుందనే సమాచారం తమ వద్ద ఉందని అన్నారు. అంతర్జాతీయ సరిహద్దు వెంబడి పర్గ్వాల్ సెక్టార్లో పాక్ ఉల్లంఘటన తర్వాత భారత దళాలు వేగంగా స్పందించాయి. అదనపు బీఎస్ఎఫ్ సిబ్బందిని మోహరించారు. మరోవైపు, ఎల్ఓసీ వెంబడి రాజౌరీ జిల్లాలోని నౌషేరా, సుందర్ బానీ సెక్టార్, జమ్మూ లోని అఖ్నూర్ సెక్టార్ , కాశ్మీర్ బారాముల్లా, కుప్వారా జిల్లా సరిహద్దుల్లో కూడా పాక్ కాల్పులకు తెగబడింది.

**హిందూ నేత చిన్మోయ్ కృష్ణ దాస్కు**

# బంగ్లా కోర్ట్ బెయిల్

**గతేడాది దేశద్రోహం కేసులో అరెస్ట్..**
**హిందువులపై హింసకు వ్యతిరేకంగా ఉద్యమం చేసిన దాస్**



బంగ్లాదేశ్లో దేశద్రోహం కేసులో అరెస్ట్ అయిన హిందూ నేత చిన్మోయ్ కృష్ణ దాస్కి బంగ్లాదేశ్ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఇస్కాన్ మాజీ నాయాకుడు, బంగ్లాదేశ్ సమ్మిలిత్ సతానత జాగ్రన్ జోట్ ప్రతినిధి అయిన దాస్ని నవంబర్ 25న ఢాకా ఎయిర్ పోర్టులో అక్కడి అధికారులు అరెస్ట్ చేశారు. బంగ్లాదేశ్ జెండాను అవమానించారనే కారణంగా అతడిపై దేశద్రోహ కేసు నమోదు చేశారు. తాజాగా, ఆయనకు జస్టిస్ ఎండీ అటోర్ రెహమాన్, జస్టిస్ ఎండీ అలీ రెజాలతో కూడిన ధర్మాసనం బెయిల్ని మంజూరు చేసింది.
గతేడాది ఆగస్టులో విద్యార్థుల హింసాత్మక ఉద్యమం తర్వాత షేక్ హసీనా పదవికి రాజీనామా చేసి భారత్ పారిపోయి వచ్చారు. ఆ తర్వాత, బంగ్లాదేశ్లో మహ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. అయితే, షేక్ హసీనా గద్దె దిగిన తర్వాత, బంగ్లా వ్యాప్తంగా మైనారిటీలు, ముఖ్యంగా హిందువులు టార్గెట్గా దారుణమైన హింస చెలరేగింది. హిందువుల ఇళ్లు, ఆస్తులు, వ్యాపారాలు, గుడులను మతోన్మాదులు టార్గెట్ చేసి దాడులకు పాల్పడ్డారు. ఆ సమయంలో ఈ హింసకు వ్యతిరేకంగా చిన్మోయ్ కృష్ణ దాస్ మైనారిటీల హక్కుల కోసం నినదించారు. ఈ నేపథ్యంలో అతడిని సైలెంట్ చేసేందుకు యూనస్ సర్కార్ దేశద్రోహ కేసు పెట్టింది. పలు సందర్భాల్లో అతడి బెయిల్ని కింది కోర్టులు తోసిపుచ్చుతూ వచ్చాయి. అతడి తరుపున వాదించడానికి కూడా లాయర్ రాని పరిస్థితి నెలకొంది. ముస్లిం బార్ అసోసియేషన్ అతడి తరుపున వాదించవద్దని హెచ్చరికలు కూడా జారీ చేసింది. నవంబర్ 27న చట్టోగ్రామ్(చిట్టగాంగ్) కోర్టు వెలుపల దాస్ అనుచరులు, అధికారులకు మధ్య హింసాత్మక ఘర్షణ జరిగింది. ఇందులో ఒక న్యాయవాది మరణించారు. అతడి అరెస్ట్పై భారత్ కూగా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ ఘటన రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతినడానికి కారణమైంది.

# సీన్లోకి సూపర్ ఆఫీసర్స్

**జాయింట్ కిల్లర్స్.. పవర్ ఫు ల్ కాంబినేషన్**



న్యూఢిల్లీ : యుద్ధం.. యుద్ధం.. యుద్ధం. భారతీయులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పాకిస్తాన్ పని పట్టాల్సిందేనని పంతం పడుతున్నారు. కనీసం సర్జికల్ స్ట్రైక్స్ అయినా చేయాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు. పాక్కు దిమ్మతిరిగి మైండ్ బ్లాక్ అయ్యేలా.. పహల్గాం ఉగ్రదాడికి ధీటైన జవాబు ఇవ్వాల్సిందేనని పట్టుదలగా ఉన్నారు. మూడు రోజులుగా 140 కోట్ల మంది భారతీయులు ఢిల్లీ వైపే చూస్తున్నారు. కేంద్రం ఎలాంటి యాక్షన్ చేయబోతుందానని టీవీలకు అతుక్కుపోయి ఉంటున్నారు. ప్రధాని మోదీ సైతం మేటర్ను చాలా సీరియస్గా తీసుకున్నారు. వరుసగా అత్యున్నత స్థాయి సమావేశాలతో హీట్ పుట్టిస్తున్నారు. లేటెస్ట్గా ప్రధాని అధ్యక్షతన భద్రతా వ్యవహారాల కేబినెట్ కీలక సమావేశం జరిగింది. రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్, కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో పాటు సీడీఎస్, త్రివిధ దళాల అధిపతులు హాజరయ్యారు. వారం రోజుల వ్యవధిలో ఈ సూపర్ కేబినెట్ భేటీ జరగడం ఇది రెండోసారి. ఈ మీటింగ్లో కేంద్ర ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది.

**మాజీ రా చీఫ్కు కీలక బాధ్యతలు**

జాతీయ భద్రతా సలహా బోర్డును పునర్వ్యవస్థీకరించింది కేంద్రం. ఏడుగురు సభ్యులతో జాతీయ భద్రతా సలహా బోర్డును ఏర్పాటు చేసింది. ఈ బోర్డుకు చైర్మన్గా రీసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్ మాజీ చీఫ్ అలోక్ జోషిని నియమించింది. పీఎం సిన్హా, ఏకే సింగ్, మోంటీ ఖన్నా, మాజీ ఐపీఎస్లు మన్మోహన్ సింగ్, రాజీవ్ రంజన్ వర్మ, మాజీ %×ఖీూ% అధికారి వెంకటేశ్ శర్మ.. బోర్డు సభ్యులుగా ఉండనున్నారు.

**అలోక్ గుప్పిట్లో పాక్ గుట్టు!** RAW మాజీ చీఫ్ అలోక్ జోషి. ఈ పేరు చెబితేనే పాక్ ఉలిక్కిపడుతుంది. ఆయన నాయకత్వంలోనే 'రా' టీమ్ పాకిస్తాన్లో అనేక అండర్ కవర్ ఆపరేషన్స్ నిర్వహించింది. ఇంటెలిజెన్స్లో ఎక్స్పర్ట్ ఆయన. దాయాది దేశంలోని కీలక స్థావరాలు, టాప్ అధికారులు, ఆ దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన సమాచారమంతా అలోక్ జోషికి ఫింగర్ టిప్స్లో ఉంటుందని అంటారు.

**గేమ్ ఛేంజర్గా అలోక్ జోషి**1976 బ్యాచ్కు చెందిన ఐపీఎస్ ఆఫీసర్ అలోక్ జోషి. 2005లో కేంద్ర ఇంటెలిజెన్స్ బ్యూరోకు జాయింట్ డైరెక్టర్గా నియమితులయ్యారు. 2010లో RAW కు స్పెషల్ సెక్రటరీగా.. ఆ తర్వాత రా చీఫ్గా చేశారు. అలాంటి సూపర్ కాప్ను.. ఇప్పుడు నేషనల్ సెక్యూరిటీ బోర్డుకు ఛైర్మన్గా ఎంపిక చేసి గేమ్ ఛేంజర్గా ముందుంచారు ప్రధాని మోదీ.

**అజిత్ దోవల్ ఇన్ యాక్షన్**

మరోవైపు, ఓటమి ఎరుగని ధీరుడు అజిత్ దోవల్ జాతీయ భద్రతా సలహాదారుగా ఉన్నారు. 2016లో సర్జికల్ స్ట్రైక్స్ సూత్రధారి దోవలే. 2019 బాలాకోట్ వైమానిక దాడిలో పాక్ చేతికి చిక్కిన ఎయిర్ఫోర్స్ పైలట్ అభినందన్ వర్ధమాన్ను సురక్షితంగా విడిపించిన వ్యూహకర్త ఆయనే. 1999 ఎయిర్ ఇండియా విమానం హైజాకింగ్లో ఉగ్రవాదులతో చర్చలు జరిపింది అజితే. 1988 అమృత్సర్ గోల్డెన్ టెంపుల్లో నక్కిన.. సిక్కు ఉగ్రవాదులను ఏరివేసేందుకు.. ఇండియన్ ఆర్మీ చేపట్టిన బ్లాక్ థండర్ ఆపరేషన్లో కీ రోల్ ప్లే చేశారు. అలా దోవల్ హిస్టరీ బుక్లో అనేక సాహసాలు, అంతకుమించి సంచలనాలు.

**అజిత్, అలోక్.. పవర్ఫుల్ కాంబినేషన్**పహల్గాం టెర్రర్ అటాక్స్ తర్వాత.. ఇప్పుడు అజిత్ దోవల్, అలోక్ జోషి లు కలిసి పని చేసే అరుదైన సందర్భం ఆవిష్కృతమైంది. వాళ్లిద్దరి కాంబినేషన్లో.. పాకిస్తాన్కు మైండ్ బ్లాక్ అయ్యేలా రివేంజ్ యాక్షన్ ప్లాన్ రెడీ అవుతున్నట్టు తెలుస్తోంది.
ఇప్పటికే ఆర్మీకి ఫుల్ ఫ్రీడమ్ ఇచ్చేసింది కేంద్ర ప్రభుత్వం. ఏ క్షణంలోనైనా పీవోకేపై అటాక్స్ ఉంటాయని ప్రచారం జరుగుతోంది. అప్రమత్తమైన పాక్.. ఉగ్రవాద స్థావరాలను పీవోకే నుంచి తరలిస్తోంది. సరిహద్దుల్లో రాడార్లను మోహరించింది. ఇదే సమయంలో మరికొన్ని గంటల్లో భారత్ తమ దేశంపై సైనిక చర్య చేపట్టేందుకు ప్లాన్ చేస్తోందంటూ.. ఆ మేరకు కచ్చితమైన నిఘా సమాచారం తమకు ఉందంటూ కీలక కామెంట్స్ చేశారు పాక్ సమాచార శాఖ మంత్రి అతవుల్లా తరార్.

# మోడీ రష్యా పర్యటన రద్దు

**80వ 'విక్టరీ డే 'ను జరుపుకోనున్న రష్యా**
**రెండో ప్రపంచ యుద్ధంలో జర్మనీపై సోవియట్ రష్యా విజయానికి చిహ్నం**
**ఈ వేడుకలలో పాల్గొనాల్సి ఉన్న ప్రధాని**
**భారత్-పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో వెళ్లటం లేదన్న పిఎంఓ**



న్యూఢిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రష్యా పర్యటన రద్దయింది. షెడ్యూల్ ప్రకారం మే 9న రష్యాలో జరిగే "విక్టరీ డే" సెలబ్రేషన్స్లో మోదీ పాల్గొనాల్సి ఉంది. అయితే ఆయన పర్యటన రద్దయినట్టు క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ తెలిపారు. పహల్గాంలో 26 మంది టూరిస్టులను ఉగ్రవాదులు కాల్చిచంపడంతో భారత్-పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది.
రెండో ప్రపంచ యుద్ధంలో జర్మనీపై సోవియట్ రష్యా విజయానికి చిహ్నంగా 80వ 'విక్టరీ డే 'ను రష్యా జరుపుకోనుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2024 జూలైలో రష్యాలో పర్యటించారు. దానికి ముందు 2019లో వ్లాడివోస్టోక్ సిటీలో జరిగిన ఎకనామిక్ కాంక్లేవ్లో పాల్గొన్నారు. కాగా, ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడికి గట్టి జవాబు ఇచ్చి తీరుతామని భారత్ విస్పష్టంగా ప్రకటించింది. ఈ దుశ్చర్యకు పాక్ ఉగ్రమూకలే బాధ్యులని భారత్ గట్టి ఆధారాలు చూపుతోంది. 2019లో పుల్వామా దాడి అనంతరం జరిగిన అతిపెద్ద ఉగ్రదాడి కావడంతో పహల్గాం ఉగ్రమూకలను ఎక్కడున్నా వేడాడతామని భారత్ ప్రతినిబూనింది. ఈ దాడికి తామే కారణమంటూ లష్కరే తొయిబా అనుబంధ సంస్థ రెసిస్టెన్స్ ఫ్రంట్ప్ కటించడంతో భారత్ భగ్గుమంటోంది. పహల్గాం ఉగ్రదాడికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకునేందుకు భారత సైన్యానికి కేంద్రం పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నట్టు ప్రకటించింది. తేదీ, సమయం, టార్గెట్ను నిర్ణయించుకునే స్వేచ్ఛ సాయుధ బలగాలకు ఇచ్చింది.



## వర్షం వల్లే దుర్ఘటన : మంత్రి ఆనం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దేవస్థానంలో చందనోత్సవం బుధవారం ఏకువజామున 2 గంటలకు ప్రారంభమైందని, ఏడాదిలో ఒక్కరోజు మాత్రమే స్వామి నిజరూప దర్శనం జరుగుతుందని ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. సింహాచలం గోడ కూలిన ఘటనపై స్పందించిన మంత్రి నెల్లూరులో మీడియాతో మాట్లాడుతూ.. ఆలయ నిబంధనలు, ఆగమ శాస్త్రం ప్రకారం ముందుగా వూసపాటి ఆశోక్ గజపతి రాజు కుటుంబం దర్శనం చేసుకుందన్నారు. తరువాత రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ దర్శనం చేసుకున్నారని తెలిపారు. కొండపై భాగం నుంచి ఒక్కసారిగా వరద వచ్చి గోడవద్దకి చేరడంతో కూలిందని మంత్రి చెప్పారు. సింహాచలంలో ప్రసాద స్కీం పనులు ఆలశ్యంగా మొదలయ్యాయని, నెలన్నర రోజుల కిందటనే చందనోత్సవంపై రివ్యూ చేశామని మంత్రి ఆనం తెలిపారు. ప్రకృతి వైపరీత్యం వల్ల దురదృష్టకర సంఘటన చోటుచేసుకుందని, విపత్తు వల్ల ఒక క్యూ లైన్ నిలిపివేయడం జరిగిందని చెప్పారు. మిగిలిన అన్ని క్యూ లైన్లలో భక్తులు దర్శనం చేసుకుంటున్నారని, ఇప్పటికే 34 వేల మందికి పైగా భక్తులు దర్శనం చేసుకున్నారని, ఏర్పాట్లు బాగున్నాయని భక్తులు చెప్పారన్నారు. అకస్మాత్తుగా ప్రళయంలా విపత్తు రావడంతో 8 మంది భక్తులు మృతి చెందారని తెలిపారు. మృతదేహాలను కింగ్ జార్జ్ ఆసుపత్రికి తరలించడం జరిగిందని, అందులో ముగ్గురిని గుర్తించడం జరిగిందని, మిగిలిన వారినీ గుర్తించే ప్రయత్నాలు జరుగుతున్నాయని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు.

ఈ ఘటనపై సీఎం చంద్రబాబు ఉదయం మంత్రులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారని చెప్పారు. సీఎం విశాఖకు రావాలనే ఆలోచన చేశారని.. అయితే లక్షలాది మంది భక్తులు దర్శనం చేసుకుంటున్నారని ఈ నేపథ్యంలో సీఎం వెళితే, భక్తులకి కొంత ఆలశ్యం అయ్యే అవకాశం ఉందని చెప్పామన్నారు. మంత్రులు, అధికారులు దగ్గరుండి స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారని మంత్రి ఆనం తెలిపారు.

# చందనోత్సవంలో అపశృతి

**● గోడ కూలిన ఘటనలో ఏడుగురు భక్తులు మృతి ● వీరిలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మరణం ● ఇద్దరు ఐటీ ఉద్యోగులు ఉమామహేశ్వరరావు శైలజలు అనంత లోకాలకు ● అధికారుల నిర్లక్ష్యంతోనే ఏర్పాట్లు అధ్వానంగా ఉన్నాయని ఆరోపణలు**



విశాఖపట్నం, : తిరుపతిలో ఘటన మరువక ముందే విశాఖలోని శ్రీ సింహాద్రినాధుని చందనోత్సవంలో మరో అపశృతి చోటు చేసుకుంది సింహాచల క్షేత్రంలో చందనోత్సవం కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. కొండమీద బస్టాండ్ నుంచి కొండమీద వరకు క్యూ లైన్ ఏర్పాటు చేశారు. రాత్రి 11 గంటల నుంచి భక్తులు నరసింహుని నిజరూపం దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం తెల్లవారుజామున రెండు నుంచి మూడు గంటల మధ్య, ఉరుములు, ఈదురు గాలులు, పిడుగులుతో కూడిన భారీ వర్షం కురిసింది దీంతో భక్తులు ఆందోళనకు గురయ్యారు. పక్కనే ఉన్న పెద్ద ప్రహరీ గోడ క్యూ లైన్ లో ఉన్న భక్తుల పడింది. ఈ ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే మరణించారు. ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందాలు వెంటనే రంగంలోకి దిగి క్షతగాత్రులను క్యూ లైన్ ల నుంచి బయటకు తీసుకువచ్చారు అప్పటి ఏడుగురు చనిపోయినట్టు. ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందం గుర్తించింది. క్యూలైన్ సమీపంలో ఏర్పాటు చేసిన వైద్య సహాయ బృందాలు దగ్గరికి గాయపడిన వారిని తీసుకువెళ్లారు. ఈ ఘటనలో మరణించిన ఏడుగురిని కేజీహెచ్ కు తరలించారు.

**సింహాచలం ఘటనలో ఇద్దరు దంపతుల దుర్మరణం :** ఇదిలా ఉండగా సింహాద్రినాథుని దర్శించుకునేందుకు మధురవాడ చంద్రంపాలెం నుంచి వచ్చిన భార్యాభర్తలు మృత్యువాత పడ్డారు వీరిని పిళ్లా ఉమామహేశ్వరరావు (30),భార్య శైలజ (26)గా అధికారులు గుర్తించారు. అదేవిధంగా పాత అడవి వరకు చెందిన ఎడ్ల వెంకట్రావు(45), పతి దుర్గా స్వామి నాయుడు(33), పైల వెంకటరత్నం(50) గుజ్జారి మహాలక్ష్మి(55), కుంపట్ల మణికంఠ(28) అంబాజీపేట కాగా ఉమామహేశ్వర రావు, శైలజ హైదరాబాదులో సాఫ్ట్వేర్ కంపెనీల్లో పనిచేస్తూ వర్క్ ఫ్రమ్ హోం చేస్తున్నారు. వీరికి మూడు వేల కిందటే వివాహం జరిగింది. అధికారులు అందించిన వివరాల ప్రకారం, ఉమామహేశ్వరరావు, శైలజ ఇద్దరూ సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా హైదరాబాద్లోని వేర్వేరు సంస్థల్లో పనిచేస్తున్నారు. వీరికి మూడేళ్ల క్రితం వివాహం జరిగింది. స్వామివారి దర్శనం కోసం తెల్లవారుజామున 2 గంటల సమయంలో రూ. 300 ప్రత్యేక దర్శనం క్యూలైన్లో వీరు వేచి ఉన్నారు. అదే సమయంలో ఈ దుర్ఘటన జరిగింది. ఉమామహేశ్వరరావు, శైలజ దంపతులు ఎంతో అన్యోన్యంగా ఉండేవారని, అందరితో కలివిడిగా మెలిగేవారని స్థానికులు, బంధువులు చెబుతున్నారు. ఉన్నత చదువులు చదివి, మంచి ఉద్యోగాలు చేస్తూ స్థిరపడుతున్న సమయంలో ఇలా అర్ధాంతరంగా తనువు చాలించడం వారి కుటుంబ సభ్యులను, బంధుమిత్రులను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. వారి స్వగ్రామమైన చంద్రంపాలెంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ దురదృష్టకర సంఘటనపై పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన జరిగిందన్న సమాచారాన్ని అందుకున్న హోం మంత్రి అనిత, జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులు ఘటన స్థలానికి చేరుకున్నారు. ఇది ఇలా ఉండగా సింహాచలం ఘటనపై ప్రధాని మోదీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పలువురు ప్రజా ప్రతినిధులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలకు 25 లక్షల రూపాయల చొప్పున ఎక్స్గ్రేషియా ప్రకటించారు. అలాగే మృతుల కుటుంబాలలో ఒక్కొకరు చప్పున ఎండోమెంట్ డిపార్ట్మెంట్లో ఔట్సోర్సింగ్ ఉద్యోగ ఇవ్వనున్నట్లు చంద్రబాబు నాయుడు ప్రకటించారు.

## ప్రధానితో పాటు వేదికపై 14 మంది మాత్రమే



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రధాని మోదీ, రాష్ట్ర గవర్నర్ , సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం, కేంద్ర మంత్రులు తదితరులు కూర్చొనేలా ఏర్పాట్లు చేసినట్టు మంత్రి నారాయణ తెలిపారు. బహిరంగ సభ కు మూడు వేర్వేరు ప్రాంగణాలు ఉన్నప్పటికీ ఒక్క వేదిక మాత్రమే ఉంటుందని తెలిపారు. ప్రధాని భద్రత దృష్ట్యా సభా ప్రాంగణాన్ని ఎస్పీజీ ఆధీనంలోకి తీసుకుందని చెప్పారు. భద్రతా కారణాల రీత్యా ప్రధాని మోదీ హెలిపాడ్ నుంచి కారులో నుంచే అభివాదం చేస్తూ వేదికకు చేరుకుంటారని, వేదిక ఎదురుగా అమరావతి రైతులకు ప్రత్యేకమైన గ్యాలరీ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ప్రధాని వేదికపైకి వచ్చిన అనంతరం అమరావతి రీస్టార్ట్ పైలాన్ సహా వివిధ ప్రాజెక్టులను ప్రారంభిస్తారన్నారు. రూ.58 వేల కోట్ల మేర పనుల్ని ప్రధాని మోదీ ప్రారంభిస్తారని చెప్పారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలను ఉదయం 11 గంటల నుంచే సభా ప్రాంగణానికి అనుమతి ఇస్తామని, ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా ముందస్తుగా ప్రత్యామ్నాయ ప్రణాళికలు చేశామని వివరించారు. వర్షం పడినా ప్రజలకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసినట్టు వివరించారు.

## మంత్రి దుర్గేష్‌కి సీఎం బాబు ఆల్ ది బెస్ట్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వియత్నాంలో జరిగే బుద్ద భగవానుని అవశేషాల ప్రదర్శన కార్యక్రమ నిర్వహణ బాధ్యతను కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రాజు, మంత్రి కందుల దుర్గేష్ కి అప్పగిస్తూ పీఎంవో ఆదేశాలు జారీ నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని మర్యాద పూర్వకంగా మంత్రి కందుల దుర్గేష్ కలిశారు. బుధవారం న్యూఢిల్లీకి బయలుదేరుతున్న క్రమంలో బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని సూచిస్తూ మంత్రి కందుల దుర్గేష్ కి సీఎం ఆల్ ది బెస్ట్ చెప్పారు. మే 1 నుండి 6 వరకు వియత్నాం పర్యటనలో ఉండనున్న మంత్రి దుర్గేష్.. అనంతరం న్యూఢిల్లీ మీదుగా విజయవాడకు వస్తారు.

# రేపు మోడీ ఏపీకీ రాక

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనుల వునఃప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. మే 2వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమరావతిలో పర్యటించి రూ. 49,040 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేయనున్నారని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ కార్యక్రమానికి టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలువునిచ్చారు. టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు, బూత్‌స్థాయి కార్యకర్తలతో ముఖ్యమంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.రాష్ట్రంలో డీఆర్డీవో, డీపీఐఐటీ, ఎన్‌హెచ్ఏఐ, రైల్వేలకు సంబంధించిన మరో రూ.57,962 కోట్ల విలువైన ప్రాజెక్టులకు కూడా ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని సీఎం వివరించారు. గత ప్రభుత్వంలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని వునర్నిర్మిస్తామని ఇచ్చిన హామీ మేరకు, ప్రజలు కూటమికి అఖండ విజయాన్ని అందించారని గుర్తుచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పది నెలల్లోనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తామని, విశాఖలో టీసీఎస్, వేగంగా నిర్మిస్తున్న భోగావురం విమానాశ్రయం, శ్రీసిటీలో ఎల్జీ కంపెనీ రూ.5 వేల కోట్ల పెట్టుబడి వంటివి రాష్ట్ర అభివృద్ధికి దోహదపడతాయని సీఎం పేర్కొన్నారు. అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధే ఎన్డీఏ లక్ష్యమని, స్వర్ణాంధ్ర విజన్-2047తో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో అమరావతిని నిర్వీర్యం చేసిందని, రైతుల త్యాగాలను వృధా చేసిందని విమర్శించారు. ప్రపంచ బ్యాంకు, ఏడీబీల సహకారంతో, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, ఇతర రాష్ట్రాల ప్రజలు తమ రాజధానుల గురించి గర్వంగా చెప్పుకున్నట్లే మా అమరావతి అని ప్రతి ఆంధ్రుడు గర్వపడేలా రాజధానిని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. రాజధాని నిర్మాణం ద్వారా వచ్చే ఆదాయంతో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యకర్తలే పార్టీకి మూలస్తంభాలని, వారిని అన్ని విధాలా గుర్తిస్తామని, నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందని సీఎం భరోసా ఇచ్చారు. వచ్చే నెలలో అన్నదాత, తల్లికి వందనం పథకాలు ప్రారంభిస్తామని ప్రకటించారు.

**సింహాచలం ఘటనపై ముఖ్యమంత్రి దిగ్భ్రాంతి**

సింహాచలంలో ప్రహరీ గోడ కూలి ఏడుగురు భక్తులు మరణించడం అత్యంత బాధాకరమని ముఖ్యమంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తాను సంఘటనా స్థలానికి వెళ్తే భక్తుల దర్శనాలకు అంతరాయం కలుగుతుందని స్థానిక నేతలు సూచించడంతో అమరావతి నుంచే పరిస్థితిని సమీక్షించినట్లు తెలిపారు. మంత్రులు సంఘటనా స్థలానికి వెళ్లి బాధితుల కుటుంబాలను పరామర్శించి, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారని చెప్పారు. తాను ఉదయం నుంచి ఇతర కార్యక్రమాలను రద్దు చేసుకుని ఘటన అనంతర పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించినట్లు ముఖ్యమంత్రి వివరించారు.

## మోహన్‌బాబుకు సుప్రీంకోర్టులో షాక్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సినీనటుడు మంచు మోహన్‌బాబుకు సుప్రీంకోర్టులో షాక్ తగిలింది.. 2019 ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కేసులో స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.. అయితే, ఈ కేసు విచారణకు హాజరుకాకుండా స్టే ఇవ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్‌లో దాఖలు చేశారు మోహన్‌బాబు.. మే 2న విచారణాధికారి ముందు ఖచ్చితంగా హాజరు కావాలని జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.. ఇక, ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసు ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.. ధర్నా జరిగినప్పుడు వ్యక్తిగతంగా అక్కడ ఉన్నారు కదా..? అని మోహన్‌బాబు తరవు న్యాయవాదిని జస్టిస్ బేలా త్రివేది ప్రశ్నించారు.అయితే, తాను కాలేజీ నడువుతున్న 75 సంవత్సరాల వ్యక్తి అని.. ప్రైవేట్ వ్యక్తులపై ఎన్నికల ప్రవర్తనా నియామవాళి వర్తించదని మోహన్ బాబు వాదించారు.. ఫీజు రీయింబర్స్ మెంట్ కోసం తాము చేసిన ధర్నా ఎంసీసీ పరిధిలోకి రాదని.. చార్జషీట్‌లోనూ ఎంసీసీ ఉల్లంఘన కేసు తమపై మోపారని సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారు మోహన్ బాబు తరవు న్యాయవాది.. అయితే, ఈ కేసులో తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది సుప్రీంకోర్టు.

# యునిసెఫ్‌తో ప్రభుత్వం ఒప్పందం

**● యువతకు నైపుణ్యాభివృద్ధి, సాధికారతకు ముందడుగు ● 2 లక్షల మంది విద్యార్థులకు వ్యాపార నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యం ● మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఎంవోయూ**



ఉండవల్లి: రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ, యువకులకు నైపుణ్యాభివృద్ధితో పాటు సాధికారత కల్పించేందుకు యునిసెఫ్ తో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా ఏపీ ప్రభుత్వం, యూనిసెఫ్ 3 ప్రధాన యువశక్తి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం జరిగింది. ఈ మేరకు ఉండవల్లి నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఏపీఎస్ఎస్ డీసీ, యునిసెఫ్ యువాహ్ ప్రతినిధులు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఎంవోయూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా యునిసెఫ్, ఏపీఎస్ఎస్ డీసీ పరస్పర సహకారంతో యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ (), యూత్ హబ్, పాస్‌పోర్ట్ టు ఎర్నింగ్ (2) కార్యక్రమాలను అమలుచేయనున్నారు. ఇంటికో వ్యాపారవేత్త, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు ఇవి ఎంతగానో తోడ్పాటును అందించనున్నాయి. యువతలో నవీన ఆవిష్కరణలు, ఇంక్లూజన్, స్థిర జీవనోపాధి అవకాశాలను పెంపొందించనున్నాయి. యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ () ద్వారా పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్ అభ్యసించే 2 లక్షల మంది యువతకు వ్యాపార నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు ఉద్యోగ స్పృష్టి, సమస్యల పరిష్కార నైపుణ్యాలను అందించేందుకు యూనిసెఫ్ గ్లోబల్ ఫ్రేమ్‌వర్క్ ద్వారా శిక్షణ ఇవ్వనున్నారు. యూత్ హబ్ ద్వారా ఆంధ్రప్రదేశ్ నైపుణ్యం పోర్టల్‌తో అనుసంధానించిన బహుభాషా డిజిటల్ వేదిక ద్వారా యువతకు ఉద్యోగాలు, నైపుణ్యాభివృద్ధి, వాలంటీర్‌షిప్ అవకాశాలను కల్పిస్తారు. పాస్‌పోర్ట్ టు ఎర్నింగ్ (2) కార్యక్రమం ద్వారా 15 నుంచి 29 సంవత్సరాల మధ్యగల యువతకు ఉచితంగా అంతర్జాతీయ స్థాయిలో డిజిటల్, ప్రొఫెషనల్ నైపుణ్య శిక్షణను అందిస్తారు. ఈ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగం కార్యదర్శి కోన శశిధర్, ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఎండీ, సీఈవో జి.గణేష్ కుమార్, ఏపీఎస్ఎస్ డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, యునిసెఫ్ ఏపీ, కర్ణాటక, తెలంగాణ ఫీల్డ్ ఆఫీస్ సీఎఫ్ వో జిలాలిమ్ బిర్హాను టఫెస్సె, ఫీల్డ్ ఆఫీస్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మురళీకృష్ణ మదమంచి, యూనిసెఫ్ ఇండియా అడాలసెంట్ అండ్ యూత్ డెవలప్ మెంట్ స్పెషలిస్ట్ మానస ప్రియా వాసుదేవన్, స్టాక్ హోమ్ డిజిటల్, ఏఐ, స్ట్రాటజీ, ఆఫీస్ ఆఫ్ ఇన్నోవేషన్ కన్సల్ టెంట్ రవితేజ బాలే, ఏపీ కర్ణాటక, తెలంగాణ యునిసెఫ్ ఫీల్డ్ ఆఫీస్ ఇన్నోవేషన్ కన్సల్ టెంట్స్ వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## షర్మిల హౌస్ అరెస్టు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా హౌస్ అరెస్ట్ అయ్యారు. ఉద్దండరాయుని పాలెంలో బుధవారం షర్మిల పర్యటించాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే ఏపీసీసీ చీఫ్ నివాసం వద్ద భారీగా పోలీసులు మోహరించారు. 2015లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉద్దండరాయుని పాలెంలో శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలో ఈ ప్రాంతంలో పర్యటించాలని షర్మిల నిర్ణయించగా.. అందుకు పోలీసులు ఆంక్షలు విధించారు. ఉద్దండరాయుని పాలెంలో పర్యటనకు అనుమతి లేదంటూ షర్మిల ఇంటి వద్ద పోలీసులు మోహరించారు. ఆ ప్రాంతానికి వెళ్లనీయకుండా పోలీసులు అడ్డుకున్నారు. షర్మిల ఇంట్లో నుంచి బయటకు రాకుండా ఆమె నివాసం వద్ద పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేశారు. అయితే పోలీసుల తీరుపై ఏపీసీసీ చీఫ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎలాగైన ఉద్దండరాయుని పాలెం వెళ్లి తీరుతానని షర్మిల స్పష్టం చేశారు. ఈ క్రమంలో షర్మిల నివాసం వద్ద హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. ఒక మహిళ మీద, అది కూడా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలిపై పోలీసులు జులుం జరిగిందన్నారు. దీనికి చంద్రబాబు, హోం మంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తనను ఎందుకు హౌస్ అరెస్టు చేస్తున్నారో సమాధానం ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పక్షాన కమిటీ వేసుకుని రాజధానిపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామన్నారు. అక్కడ పరిస్థితులు పరిశీలనకు కమిటీ వేసుకుంటే ప్రభుత్వం ఎందుకు అడ్డుకుంటుందని అడిగారు. కాంగ్రెస్ పార్టీ తరవున తాము అడిగే ప్రశ్నలు, చేయాల్సిన కార్యక్రమాలు ఉన్నాయని తెలిపారు. అమరావతి క్యాపిటల్ కమిటి 28న వేస్తే... మీకెందుకు అంత భయం. అక్కడ ఏం దాయాలని చూస్తున్నారో ప్రభుత్వ పెద్దలు చెప్పాలి. మోదీ అమరావతి పర్యటనపై మా యాక్షన్ ప్లాన్ కోసం పార్టీ ఆఫీస్‌లో మీటింగ్ పెట్టాం. అక్కడకు వెళుతుంటే నన్ను అడ్డుకుంటున్నారు. రేవు మోడీ పర్యటనపై కాంగ్రెస్ యాక్షన్ ప్లాన్ ఉంటుంది. మన ఏపీలో ప్రజా సమస్యలపై మాట్లాడకూడదా. మీటింగ్ లు పెడితేనే అడ్డుకుని, అరెస్టు చేస్తారా. ఇదేనా మీ కూటమి వైఖరినా పోలీసు వ్యాన్లలో పోలీసులను భారీగా దించారు. నా వల్లే లా అండ్ ఆర్డర్ సమస్య వస్తుందా. కమిటి వేస్తేనే అరెస్టు అంటే.. ఆందోళన చేస్తే మమ్మలను చంపేస్తారేమో. పోలీసులు కూడా చట్టబద్ధంగా పన్చేయండి. నా మీద చేయి కూడా వేశారు.. ఇది కరెక్ట్ విధానమా. ప్రజా స్వామ్యంలో పోరాటం చేసే హక్కు మాకు ఉంది. పోలీసులు ఆడవాళ్లను రక్షించడంలో దృష్టి పెట్టండి. నన్ను అడ్డుకుని... బయటకి రావద్దంటారా. ప్రభుత్వం, పోలీసులు మా హక్కులను కాల రాస్తే చూస్తూ ఊరుకోం. అరెస్టులతో మా పోరాటాలను ఆపలేరు, అడ్డుకోలేరు అంటూ షర్మిల స్పష్టం చేశారు. అలాగే ట్విట్టర్ వేదికగా కూడా షర్మిల ఫైర్ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారు... విజయవాడలోని నా విల్లాలో నన్ను ఎందుకు గృహ నిర్బంధంలో ఉంచారు? ఏ కారణం చేత అనేది... దయచేసి ఏపీ ప్రజలకు సమాధానం చెప్పండి. నేను ఎక్కడకైనా వెళ్లే హక్కు నాకు ఉంది.

# త్వరలో చేనేత సహకార ఎన్నికలు

### రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : చేనేత సహకార సంఘాల ఎన్నికలకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. ఇటీవల చేనేత జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియమితులైన ఆర్పీ సోసిడియా మర్యాపూర్వకంగా అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను ఆమె కార్యాలయంలో బుధవారం కలిశారు. ఈ సందర్భంగా చేనేతల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. మంత్రి సవిత మాట్లాడుతూ, చేనేతలకు 365 రోజుల పాటు పని కల్పించడంతో పాటు ఆత్మగౌరవంతో జీవనం సాగించడమే సీఎం చంద్రబాబునాయుడు ధ్యేయమన్నారు. ఇందుకనుగుణంగా పలు పథకాలను రూపొందించారన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నుంచి వీలైనంత ఎక్కువ ప్రాజెక్టులు, నిధులు రాబట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు.

**ఆప్కో ద్వారా విక్రయాలు పెంచండి**

ఆప్కోలో ప్రక్షాళన చేపట్టాలని, చేనేత వస్త్రాలు విక్రయాలు పెరిగేలా చేనేత బజార్లు విస్తృతంగా నిర్వహించాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్పీ సిసోడియాకు మంత్రి సూచించారు. ప్రభుత్వ డిపార్ట్ మెంట్ల ఆర్డర్ల మేరకు త్వరితగతిన ఆప్కో ద్వారా క్లాత్ సప్లయ్ చేయాలన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే సాంఘిక, గిరిజన సంక్షేమ హాస్టళ్లకు దుప్పట్లు, టవళ్లు, ఇతర అవసరాలకు అవసరమయ్యే క్లాత్ ను అందజేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన క్లాత్ కు సంబంధించి ఆర్డర్లు సేకరించి, ఆప్కో ద్వారా సప్లయ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంతో పాటు జాతీయ స్థాయిలో పెద్ద పెద్ద నగరాల్లో చేనేత బజార్లు నిర్వహించారు. రాష్ట్రంలో క్లస్టర్ల ఏర్పాటుకు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. చేనేత సహకార సంఘాల ఎన్నికలు వీలైనంత త్వరగా నిర్వహణకు సిద్ధమవ్వాలన్నారు. ఇందుకు కోసం సొసైటీ బలోపేతంపై దృష్టి పెట్టాలన్నారు. చేనేతలు ఆత్మ గౌవరంతో జీవనం సాగించాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమని, ఆయన ఆశయ సాధనకు ప్రాధాన్యమివ్వాలని మంత్రి సవిత స్పష్టం చేశారు.

**హస్త కళాకారులకు నైవుణ్య శిక్షణివ్వండి...**

రాష్ట్రంలో హస్త కళల అభివృద్ధికి ప్రభుత్వం పీట వేస్తోందని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా లేపాక్షిని అన్ని విధాలా అభివృద్ధి చేయాలని తెలిపారు. కష్టమర్లకు ఆకట్టుకునేలా హస్త కళారూపాల తయారీకి కళాకారులను అవసరమైన నైవుణ్య శిక్షణ అందజేయాలన్నారు. ముఖ్యంగా వెదురు, అరటి ఫైబర్ తో తయ్యారయ్యే కళారూపాలను నేటి అభిరుచులకు అనుగుణంగా రూపొదించేలా చూడాలని మంత్రి సవిత ఆదేశించారు.

# ప్రధాని సభకు ఏర్పాట్లు పూర్తి

**● 3000 బస్సులు,1000 కార్లకు పార్కింగ్ ● సచివాలయం వెనుక వేదిక ఏర్పాటు ● 5 లక్షల పైగా జనాభా వచ్చే అవకాశం ● ట్రాఫిక్ మళ్లింపు ● వేదికపై తక్కువ సంఖ్యలో నాయకులు ● మంత్రి నారాయణ వెల్లడి**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఏపీలో పర్యటించనున్నారు. మే 2న అమరావతి వునర్నిర్మాణ పనులకు పీఎం శంకుస్థాపన చేయనున్నారు. రోడ్ షోతో పాటు బహిరంగ సభలో మోదీ పాల్గొననున్నారు. ఈ సందర్భంగా సచివాలయం వెనుక ఏర్పాటు చేసిన ప్రధాని బహిరంగ సభ వేదిక వద్ద ఏర్పాట్లను బుధవారం వురపాలక శాఖ మంత్రి నారాయణ అధికారులు పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్రధాని పర్యటన ఏర్పాట్లు దాదావు పూర్తయ్యాయన్నారు. ఈ సాయంత్రానికి మొత్తం ఏర్పాట్లు పూర్తవుతాయని తెలిపారు. రవాణా, పార్కింగ్ ఎంతో కీలకమని చెప్పుకొచ్చారు. వర్షం వస్తే పార్కింగ్‌కు ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయం చూడాలని సీఎం చంద్రబాబు సూచించినట్లు తెలిపారు. దీనిపై పోలీస్ అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. 3000 బస్సులు, 1000 కార్లకు పార్కింగ్ ఏర్పాట్లు ముందుగా చేశారన్నారు. ఈ సభకు 5 లక్షల పైగా జనాభా వచ్చే అవకాశం ఉండటంతో పార్కింగ్‌కు మరిన్ని ప్రాంతాలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. 6500 - 7000 బస్సులు, 3000 కార్లకు పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రోటోకాల్ ప్రకారం అందరికీ ఆహ్వానం పలుకుతున్నామన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్తున్నాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన సందర్భంగా పలు చోట్ల ట్రాఫిక్ మళ్లింవులు చేపట్టారు. ఈ మేరకు మంగళగిరి డి జి పి కార్యాలయం నుంచి నిర్ధిష్టమైన ఆదేశాలు వెలువడ్డాయి. మే 2 గురువారం ఉదయం 5 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ట్రాఫిక్ మళ్లింవులు అమలు లో వుంటాయి . అమరావతిలో శంకుస్థాపన కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన మరియు సంబంధిత బహిరంగ సభ సజావుగా సాగడానికి జాతీయ మరియు రాష్ట్ర రహదారులపై ట్రాఫిక్ రద్దీని నివారించడానికి ప్రజల సౌకర్యం కొరకు ఈ క్రింద విదంగా ట్రాఫిక్ మళ్లింవులు చేయబడ్డాయి.

***భారీ వాహనాలతో సహా***

చెన్నై వైపు నుండి విశాఖపట్నంనకు వయా విజయవాడ మీదుగా మరియు ఇబ్రహీంపట్నం, నందిగామ, వైవుకు వెళ్ళు భారీ గూడ్స్ వాహనములు ఒంగోలు జిల్లా త్రోవగుంట వద్ద నుండి చీరాల- బాపట్ల - రేపల్లె - అవనిగడ్డ- పామర్రు గుడివాడ హనుమాన్ జంక్షన్ మీదుగా విశాఖపట్నం మరియు ఇబ్రహీంపట్నం వైవుకు మళ్ళించడం జరుగుతుంది. అలాగే విశాఖపట్నం నుండి చెన్నై వైవు వాహనములు ఇదే మార్గం గుండా రాక పోకలు జరుగుతాయి. చిలకలూరిపేట వైవు నుండి విశాఖపట్నం వెళ్ళే వాహనాలను చిలకలూరి పేట నుండి -16 మీదుగా పెదనందిపాడు, కాకుమాను, పొన్నూరు, చందోలు, చెరుకుపల్లి, భట్టిప్రోలు, పెనుమూడి బ్రిడ్జ్ మీదుగా అవనిగడ్డ, పామర్రు గుడివాడ హనుమాన్ జంక్షన్ మీదుగా విశాఖపట్నం వైవు మళ్లించబడును. చెన్నై నుండి విశాఖపట్నం వెళ్ళే వాహనాలను బోయపాలెం క్రాస్ వద్ద నుండి ఉన్నవ గ్రామం, ఏ.బి.పాలెం, వల్లూరు, పాంద్రపాడు, పొన్నూరు, చందోలు, చెరుకుపల్లి, భట్టిప్రోలు, పెనుమూడి బ్రిడ్జ్ మీదుగా అవనిగడ్డ, పామర్రు -గుడివాడ-హనుమాన్ జంక్షన్ మీదుగా విశాఖపట్నం వైవు మళ్లించబడును. గుంటూరు నుండి విశాఖపట్నం వైవు వెళ్ళే వాహనాలును బుడంపాడు క్రాస్ మీదుగా తెనాలి - వేమూరు- కొల్లూరు - వెల్లటూరు జంక్షన్ పెనుముడి బ్రిడ్జ్ మీదుగా అవనిగడ్డ, పామర్రు - గుడివాడ - హనుమాన్ జంక్షన్ మీదుగా విశాఖపట్నం వైవు మళ్లించబడును. గన్నవరం వైవు నుండి హైదరాబాద్ కు వయా ఆగిరిపల్లి - శోభనావురం గణపవరం వెళ్ళవలెను. మైలవరం జి. కొండూరు ఇబ్రహీంపట్నం మీదుగా విశాఖపట్నం నుండి హైదరాబాద్ వైవు: హనుమాన్ జంక్షన్ నుంచి నూజివీడు - మైలవరం జి. కొండూరు - ఇబ్రహీంపట్నం వైవు భారీ గూడ్స్ వాహనాలు వెళ్ళవలెను.

***మల్టీ-యాక్సిల్ గూడ్స్ వాహనాలకు ప్రత్యేక సూచనలు***

చెన్నై నుండి విశాఖపట్నం వైవు కు వెళ్ళే వాహనాలు చిలకలూరిపేట, ఒంగోలు మరియు నెల్లూరు వద్ద జాతీయ రహదారి దగ్గర మళ్లింవు లేకుండా నిలిపివేయబడతాయి. విశాఖపట్నం నుండి చెన్నై: ఈ వాహనాలు హనుమాన్ జంక్షన్ మరియు పొట్టిపాడు టోల్ గేట్ వద్ద జాతీయ రహదారి దగ్గర ఆపివేయబడతాయి. ఆగిన అన్ని మల్టీ-యాక్సిల్ వాహనాలు మే 2 రాత్రి 9 గంటల తర్వాత ముందుకు సాగడానికి అనుమతించబడతాయి.

## రోడ్డు ప్రమాదంలో ఐదుగురు వైద్య విద్యార్థుల దుర్మరణం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు వైద్య విద్యార్థులతో పాటు మరొక వ్యక్తి దుర్మరణం చెందారు. నెల్లూరు జిల్లా కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం వద్ద అతివేగంగా వచ్చిన కారు ఇంట్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో వైద్య విద్యార్థులు అభిషేక్, నరేష్‌తో పాటు మరో ముగ్గురు వైద్య విద్యార్థులు మృతి చెందగా, ఇంట్లో ఉన్న వెంకట రమణయ్య అనే వ్యక్తి చనిపోయారు. నారాయణ వైద్య కళాశాలలో రెండో ఏడాది చదువుతున్న వైద్య విద్యార్థులు కారులో బుచ్చిరెడ్డిపాలెంలో నిశ్చితార్థం కార్యక్రమానికి వెళ్లి అత్యంత వేగంగా వచ్చి అదువుతప్పి ఇంట్లోకి దూసుకెళ్లింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# శ్రమైక జీవన సౌందర్యమే మేడే

## శ్రామికుడి హస్తాలే అన్నామృత నేస్తాలు !

**ప్రపంచవ్యాప్తంగా ఎన్నో ఉద్యమాలు జరుగుతుంటాయి.. కానీ, కొన్ని చిరస్థాయిగా నిలిచిపోతాయి.. దానికి ప్రధాన కారణం.. ఆ ఉద్యమం సాధించిన ఫలితమే అని చెప్పాలి.. అలాంటిదే మేడే.. ప్రపంచ కార్మిక దినోత్సవంగా మే 1వ తేదీన అన్ని దేశాల్లో జరుపుకుంటున్నారు.. అసలు మేడే ఎలా వచ్చింది.. ఎందుకు పుట్టింది.. అది ఏం సాధించింది? అనే విషయాల్లోకి వెళ్తే.. "ప్రపంచ కార్మికులారా ఏకంకండి..! పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప..!' అంటూ మార్క్సిస్టు నేత కార్ల్‌మార్క్స్ ఇచ్చిన నినాదంతో.. ప్రపంచ కార్మికులు ఉత్తేజంగా ముందుకు సాగారు.. మరిన్ని వివరాలలోకి వెళితే...**







## కార్మికుల పండుగ

మేడే అంటే కార్మికుల పండుగ. అన్ని వర్గాల కార్మికులు ఎంతో ఆనందంగా, సంతోషంగా ఈ రోజు ఉత్సవాలను జరుపుకుంటారు. ప్రతీ పరిశ్రమ, ప్రతీ కంపెనీ, ప్రతీ సంస్థ దగ్గరే కాదు.. ఊరువాడా కూడా మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ.. వారి పోరాటాన్ని గుర్తుచేసుకుంటూ.. ఎన్నో రకాల పాటలు వచ్చాయి.. వస్తూనే ఉన్నాయి.. పనిగంటల పోరాటంలో పుట్టిన ఎర్రజెండా.. ఇప్పటికీ.. ఎప్పటికీ.. కార్మికులు ఉన్నంత కాలం ఎగురుతూనే ఉంటుంది. ఇక, మే దినోత్సవం లేదా మే డే ప్రతి సంవత్సరం మే 1 వ తేదీన జరుపుకునే స్మారక దినం. అన్ని ప్రభుత్వాలు దీనిన సెలవు దినగంగా ప్రకటించాయి.. చాలా దేశాలలో మే దినం, అంతర్జాతీయ కార్మిక దినోత్సవం లేదా కార్మిక దినోత్సవంగా.. కార్మికుల పోరాటం, కార్మికుల ఐక్యతకు ప్రతీకగా జరుపుకుంటారు.





'పోరాడి సాధించుకున్న హక్కులు, సంక్షేమ పథకాలు ఒక్కొక్కటిగా కనుమరుగు అవుతున్నాయి.రక్తం చిందించి సాధించిన కా ర్మికచట్టాలు కళ్లెదుటే ఆవిరవుతున్నాయి.కొత్తహక్కులు, నూ తన సంక్షేమ పథకాలు సాధించడం మాటేమోకానీ ఉన్న హక్కులు,సౌకర్యాలను కాపాడుకోవాలి"అంటూ కార్మికవర్గం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల బిగిపిడికిలి నుంచి హక్కుల రక్షణ కోసం మేడే రోజున ప్రతినబూనుతోంది. శ్రామికవర్గ హక్కు ల దినంగా యావత్తు ప్రపంచ కార్మికవర్గం నేడు 136వ మేడేను జరుపుకొంటోంది. మేడేను కొన్ని సంఘాలు, సంస్థ లువేడుకలుగా జరుపుకొంటుండగా మరికొన్ని సంఘా లు కార్మికవర్గహక్కుల పరిరక్షణ కోసం కర్తవ్యదినంగా నూతన హక్కులసాధన పోరాటదినంగా జరుపుకొంటున్నాయి.

**అలా మొదలైంది..**

1886 వరకు అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో కార్మికులకు పని గంటల విధానం అమలులో లేదు. 1886కు పనిగంటలు 18 గంటలు, 16 గంటలుగా అమల్లో ఉండేవి.. కార్మికుల శ్రమను యజమానులు దోచుకునేవారు.. గంటల తరబడి పనిచేసి కార్మికులు తీవ్రమైన అనారోగ్యం బారినపడేవారు.. అయితే, ఈ దోపిడీ విధానం పోవాలంటూ ప్రపంచ కార్మికులు అన్ని దేశాల్లో పోరాటాలు ప్రారంభించారు.. అమెరికాలోని చికాగో సిటీ గడీలలో, కారా□నాల్లో పనిచేసే కార్మికులు తమకు పనికి తగ్గ వేతనం కావాలంటూ ఆందోళనకు దిగారు.. ఈ నేపథ్యంలో చికాగో ప్రాంతానికి చెందిన కార్మికులు తమ సమస్యలను తెలిపేందుకు ర్యాలీగా జార్ చక్రవర్తి డయ్యర్ వద్దకు బయలుదేరారు. అయితే ఈ విషయం తెలుసుకున్న జార్ చక్రవర్తి డయ్యర్ ర్యాలీగా వస్తున్న కార్మికులపై కాల్పులు జరపడంతో అక్కడి యాజమానులు, భూస్వాములు కలిసి కార్మికులకు పనికి తగిన వేతనం ఇవ్వకుండా వారిని పొట్టున పెట్టుకున్నారు. ఆ రక్తపు మడుగులోంచి కార్మికుల్లో ఒకరు రక్తంతో తడిసిన తన చేతి రుమాలును తీసి కార్మిక జెండాగా పైకి ఎగురవేశారు. ఆనాటి కార్మికుల ఉద్యమ ఫలితంగా ఎనిమది గంటల పని, ఎనిమిది గంటల విశ్రాంతి, 8గంటలు రిక్రియేషన విధానం అమలులోకి వచ్చింది. దాంతో మే 1 ని హక్కుల దినోత్సవంగా జరుపుతున్నారు. అయితే భారతదేశంలో 1920లో ట్రేడ్ యూనియన్లు ఏర్పాటు కావటంతో 1923నుంచి దేశ వ్యాప్తంగా మే 1ని కార్మిక దినోత్సవంగా జరుపుతున్నారు.

అయితే, యాంత్రికయుగం రాకముందు కార్మికులు గంటలకొద్దీ పనిచేసేవారు.. అదొక బానిస బతుకు. మనిషి తన విజ్ఞాన పరిశోధనల మూలంగా యంత్రాలను సృష్టించుకున్నాడు. యాంత్రిక యుగంలో క్యాపిటలిజం ఏవిధంగా పెరిగిందో అదే స్థాయిలో సామాజిక స్పృహ, చైతన్యం కూడా పెరిగాయి. అందువల్లనే పనిగంటల పోరాటం వచ్చింది. ఇక, భారత్‌లో చికాగో కంటే ముందే కలకత్తాలో కార్మికులు నిర్ణీత పనిగంటల కోసం హౌరా రైల్వేస్టేషన్‌లో 1862లో సమ్మెచేశారు. అప్పటివరకు ఆ రైల్వే కార్మికులు 10 గంటలు పనిచేసేవారు. అప్పుడే బెంగాల్ పత్రికల్లో పాలకవర్గానికి చెందిన అధికారులు ఎన్ని గంటలు పనిచేస్తారో మేము కూడా అన్ని గంటలే పనిచేస్తామని డిమాండ్ చేశారు. కాగా, అది విస్తృత స్థాయిలో ప్రజా పోరుగా మారలేదని చెబుతుంటారు. ఇక, 1923లో మొదటిసారి భారతదేశంలో 'మే డే'ను పాటించడం జరిగింది. 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడటం మూలంగా అప్పటినుంచే కార్మికవర్గంలో చైతన్యం పెరగడం మొదలైంది. అప్పటినుండి 'మే డే'ను పాటించడం జరుగుతుంది.

**కార్మికుల హక్కుల పరిరక్షణే అసలైన దేశాభివృద్ధి:**

శ్రామికులు తమ రక్తాన్ని చెమటగా మార్చి దేశానికి దారపోస్తూ దేశాభిమ పడుతున్నారు. శ్రామికుల ప్రాధాన్యాన్ని వివరించడం, దేశ సమగ్రాభివృద్ధిలో వారి పాత్రను గుర్తించడం, ఉత్తమ సేవలు అందించిన కార్మికులకు అభినందనలు తెలుపడం, కార్మిక ఉద్యమాలను గుర్తు చేసుకోవడం, కార్మికులకు తగు గౌరవం ఇవ్వడం, వారి కుటుంబాలకు అండగా నిలువడం, అన్ని వర్గాల శ్రామికులను ఒకే విధంగా చూసుకోవడం లాంటివి 01 మే రోజున చేయదగిన కనీస కార్యక్రమాలుగా ఉండాలి. 01 మే 1889 నుంచి కార్మిక దినోత్సవాలు పవిత్రంగా పాటించడం జరుగుతోంది.



**భారత్‌లో కార్మిక దినోత్సవం:**

కామ్రేడ్ సింగవేలు చెట్టియార్ చొరవతో 1923 నుంచి భారత్‌లో మే డే వేడుకలు జరుగుతున్నాయి. కార్మికుల హక్కుల పరిరక్షణతో పాటు వారి పని ప్రదేశాల్లో భద్రత, ఆరోగ్య సంరక్షణకు ఊతఙ ఇవ్వగల వాతావరణం కల్పించడం యాజమాన్యాల కనీస బాధ్యత అంటూ కార్మిక చట్టాలు కూడా చేయడం జరిగినప్పటికీ అమలు ఇంకా ఎంతో సాధించాల్సి ఉంది. కార్మికుల హక్కుల పరిరక్షణలో భాగంగా వారి గౌరవం, సమానత్వం, ట్రేడ్ యూనియన్ల ఏర్పాటు, పని ప్రదేశంలో వివక్షరహిత వాతావరణ కల్పన, అందరి భద్రతకు పెద్దపీట వేయడం జరుగుతుంది. భారత శ్రామిక వర్గంలో దాదాపు 90 శాతం అసంఘటిత కార్మికులు ఉండగా వారికి కనీస హక్కులు కల్పించడంలో విఫలం కావడం కొంత కలవరానికి దారి తీస్తున్నది.

భారత రాజ్యాంగం ప్రకారం ఆర్టికిల్స్ 23 %డ 24, 39, 41 డ% 42 కార్మికుల హక్కుల పరిరక్షణకు చట్టబద్ధత ఇవ్వడం జరిగింది. కార్మిక చట్టాల సంస్కరణతో 29 చట్టాలు చేయగా అందులో నాలుగు రకాల కోడ్‌లు కార్మికుల వేతనాలు, సామాజిక భద్రత, పారిశ్రామిక సంబంధాలు, వృత్తిపరమైన భద్రత ఆరోగ్యం పని ప్రదేశ పరిస్థితులుగా విభజించారు. ఈ నాలుగు కోడ్‌ల ద్వారా వేతనాల సవరణలు, పని గంటల నిర్ణయాలు, పారిశ్రామిక విధానాలు, పిఎఫ్/ఈఎస్ఐ సేవలు అందుబాటులోకి వచ్చాయి.

అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేదిక ఒక చారిత్రక వేడుక మాత్రమే కాకుండా అది ఒక సమకాలీన సందర్భంగా కూడా గుర్తించడం జరుగుతోంది. నేడు డిజిటల్ వేదికలు అందుబాటులోకి రావడంతో ఆర్థిక గమనం వేగం పుంజుకోవడం, కార్మికుల హక్కులను కాపాడుకుంటూ సాంకేతికతకు అనుగుణంగా శ్రమజీవి కూడా తన మార్గాన్ని సవరింతుకుంటూ ముందడు వేస్తేనే దేశం బహుముఖంగా ఎదుగుతుందని నమ్మాలి.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**



## కనుమరుగవుతున్న కార్మికుల హక్కులు

వ్యవస్థలు, పాలకులు మారుతుంటే కార్మికుల హక్కులు, సంక్షేమ చట్టాలు మరిన్ని అమలు కావాల్సి ఉండగా దానికి విరుద్ధంగా పరిస్థితి మారుతోంది. ప్రస్తుత పాలకుల విధానాలు పాత హక్కులన్నీ హరించివేస్తుండడం కార్మికులను కలవరపరుస్తోంది. ప్రత్యేకించి కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు, కార్మిక విధానాలు దేశ వ్యాప్తంగా కార్మికవర్గాన్ని ఆందోళనలకు గురి చేస్తున్నాయి. 8గంటల పని విధానం స్థానంలో 12గంటల పని విధాన అమలుకు పారిశ్రామిక వేత్తలు పూనుకుంటున్నారని సమానపనికి సమాన వేతనం చట్టాలు అమలు కావడం లేదని కార్మికులు వాపోతున్నారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా మార్చడం, లాభాల్లో నడుస్తున్న రైల్వేలు బొగ్గు పరిశ్రమ, విశాఖ ఉక్కు లాంటి 37ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రవేటీకరించడం లాంటి చర్యలు కార్మికవర్గాన్ని పోరుదారుల్లోకి మళ్లిస్తున్నాయి. కరో నా కాలంలో కడగండ్ల పాలైన కార్మికవర్గం నేడు ఉక్రెయినపై రష్యా దాడి సాకుతో మరింత ఇబ్బందికర పరిస్థితుల ను ఎదుర్కుంటోంది. సింగరేణి కాలరీస్ లాంటి బొగ్గు పరిశ్రమల్లో ఉత్పత్తి ఉత్పాదకతలు పెరుగుతున్న పర్మినెంట్ కార్మికులసంఖ్య తగ్గిపోయింది.కాంట్రాక్టు కార్మికులకు కోలిం డియా మాదిరిగా హైపవర్‌కమిటీ సిఫార్సు చేసిన వేతనాలు చెల్లించడం లేదు. ఈ నేపద్యంలో నేడు 136వ మేడే ఉత్సవాలను కార్మికవర్గం కర్తవ్య దినంగా హక్కుల పరిరక్షణ దినంగా జరుపుకుంటోంది.





### సిఎస్ కె ఖేల్ ఖతం- అయ్యర్ 'అదరహో'

# చెన్నైపై పంజాబ్ ఘన విజయం

## హాఫ్ సెంచరీలతో అదరగొట్టిన అయ్యర్, ప్రభ్ సిమ్రన్



2025 ఐపీఎల్లో పంజాబ్ ఆరో విజయం నమోదు చేసింది. బుధవారం జరిగిన మ్యాచ్లో పంజాబ్ 4 వికెట్ల తేడాతో నెగ్గింది. చెన్నై నిర్దేశించిన 191 పరుగుల లక్ష్యాన్ని పంజాబ్ 19. 4 ఓవర్లలో ఛేదించింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (72 పరుగులు), ప్రభ్సిమ్రమన్ సింగ్ (54 పరుగులు) హాఫ్ సెంచరీలతో అదరగొట్టారు. చివర్లో శశాంక్ సింగ్ (23) రాణించాడు. చెన్నై బౌలర్లలో పతీరణ, ఖలీల్ అహ్మద్ చెరో 2, నూర్ అహ్మద్, జడేజా తలో 1 వికెట్ దక్కించుకున్నాకు.
కాగా, తాజా విజయంతో పంజాబ్ ప్లేఆఫ్స్కు మరింత చేరువైంది. ఇప్పటివరకు ఆడిన 10 మ్యాచ్లో ఆరో విజయంతో (1 ఫలితం తేలలేదు) టాప్ 2లోకి దూసుకెళ్లింది. ప్రస్తుతం పంజాబ్ 13 పాయింట్లతో రెండో స్థానంలో కొనసాగుతోంది. మరోవైపు ఎనిమిదో ఓటమితో చెన్నై ప్లే ఆఫ్స్ రేస్ నుంచి నిష్క్రమించింది.
అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన చెన్నై జట్టు 19.2 ఓవర్లలో 190 పరుగులకు ఆలౌటయ్యింది. చెన్నై బ్యాటర్లలో సామ్ కరన్ (88బీ 47 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్సు) అదరగొట్టాడు. డెవాల్డ్ బ్రెవిస్ (32బీ 26 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) ఫర్వాలేదనిపించాడు. చాహల్కు హ్యాట్రిక్ దక్కింది. అర్ష్దీప్సింగ్ 2, యాన్సెన్ 2, ఒమర్జాయ్, హర్ప్రీత్ బ్రార్లు చెరో వికెట్ తీశారు.



# ధోనీ రిటైర్మెంట్ ప్రకటించాలి

## ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు ఆడమ్ గిల్ క్రీస్ట్





ఐపీఎల్ లో ఐదుసార్లు ఛాంపియన్గా నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్ ఈ సారి పేలవ ప్రదర్శన చేస్తోంది. సీఎస్కే అన్ని విభాగాల్లో విఫలమవుతూ ప్లే ఆఫ్స్ రేసులో చాలా వెనుకబడి పోయింది. ఇప్పటివరకు 9 మ్యాచ్లు ఆడి రెండే విజయాలు సాధించింది. మిగిలిన ఐదు మ్యాచ్లో గెలిచినా సీఎస్కే పాయింట్ల పట్టికలో టాప్-4లో నిలిచే అవకాశాలు లేవు. గాయం కారణంగా కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ ఐదు మ్యాచ్ల తర్వాత సీజన్ మొత్తానికి దూరం కావడం, ఉన్న ఆటగాళ్లు నిలకడగా ఆడకపోవడం వల్ల చెన్నై ఇబ్బందిపడుతోంది. తిరిగి కెప్టెన్సీ పగ్గాలు అందుకున్న ధోనీ కూడా పెద్దగా రాణించట్లేదు. ఈ సీజన్లో 98 బంతులు ఎదుర్కొన్న ధోనీ.. 140 పరుగులు మాత్రమే చేశాడు. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు ఆడమ్ గిల్క్రిస్ట్ ధోనీ గురించి మాట్లాడాడు. 2025 సీజన్ తర్వాత ఐపీఎల్కు ధోనీ రిటైర్మెంట్ ప్రకటించాలని సూచించాడు.
'ధోనీ ఇప్పటికే తాను సాధించాల్సిదంతా సాధించేశాడు. ఆటపరంగా అతను ఇంకా నిరూపించుకోవాల్సింది ఏమీ లేదు. అయితే, ఏం చేయాలన్నది మాత్రం అతని ఇష్టమే. కానీ, నా అభిప్రాయం ప్రకారం జట్టు అవసరాల దృష్ట్యా వచ్చే ఏడాది అతను ఆడాల్సిన అవసరం లేదు. ఐ లయ్ యూ ఎం ఎస్. నువ్వొక ఛాంపియన్వి. ఐకాన్వి' అని గిల్క్రిస్ట్ పేర్కొన్నాడు. వచ్చే సీజన్కు ముందు జట్టులో మార్పులు చేయాల్సిన అవసరం ఉందన్నాడు. ధోనీతోపాటు షేక్ రషీద్, డేవాన్ కాన్వే, దీపక్ హుడాలను పక్కనపెట్టాలని గిల్క్రిస్ట్ సూచించాడు. ఇక, ఐపీఎల్ 2025 సీజన్లో దిశ ముగిసేసరికి పాయింట్ల పట్టికలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబయి ఇండియన్స్ టాప్ 2లో నిలుస్తాయని విశ్వాసం వ్యక్తం చేశాడు.

# ప్లేఆఫ్స్ సమీకరణాలు ఆసక్తికరం

## ఏ జట్టు ఎంతెంత దూరం? ఉందంటే...



ఐపీఎల్ 2025 సీజన్లో భాగంగా మంగళవారం కోల్కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్కు మధ్య మ్యాచ్ జరిగింది. ఈ ఉత్కంఠ పోరులో కోల్కతా నైట్ రైడర్స్ 14 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ ఫలితంతో ప్లేఆఫ్స్ సమీకరణాలు ఆసక్తికరంగా మారాయి. ఇక టీమ్ల వారీగా వాటి అవకాశాలను పరిశీలిస్తే..

**ప్రస్తుతానికి టాప్ 1గా ఆర్సీబీ**
పాయింట్ల పట్టికలో ఆర్సీబీ ప్రస్తుతానికి మొదటిస్థానంలో ఉంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఖాతాలో ఇప్పటికే 14 పాయింట్లు ఉన్నాయి. ఇప్పటివరకు 10 మ్యాచ్లు ఆడిన ఆర్సీబీ 7 మ్యాచుల్లో విజయం సాధించింది. ఇంకా మిగిలిఉన్న నాలుగు మ్యాచుల్లో రజత్ పటీదార్ సేన కేవలం రెండు మ్యాచ్లు గెలిస్తే చాలు టాప్ 4లో నిలుస్తుంది. తద్వారా ప్లేఆఫ్స్ బెర్త్ ఖాయం చేసుకుంటుంది

**ముంబయి ఇండియన్స్ ఇదే జోరు కొనసాగిస్తే..**
ముంబయి ఇండియన్స్ జట్టు తాను ఆడిన 10 మ్యాచుల్లో 6 విజయాలు సాధించింది. 12 పాయింట్లతో పట్టికలో రెండో స్థానంలో కొనసాగుతోంది. హార్దిక్ పాండ్య సారథ్యంలో జట్టు వరుసగా అయిదు మ్యాచుల్లో విజయకేతనం ఎగురవేసింది. మిగిలిన నాలుగు మ్యాచుల్లో 3 విజయాలు సాధిస్తే టాప్ 4లో నిలుస్తుంది. రెండు విజయాలతోనూ ప్లేఆఫ్స్కు వెళ్లే అవకాశాలు ముంబయి ముంగిట ఉన్నాయి.

**గుజరాత్ టైటాన్స్కు పెద్ద కష్టమేం కాదు!**
గుజరాత్ టైటాన్స్ ఇప్పటివరకు ఆడిన 9మ్యాచుల్లో 6 విజయాలు సాధించింది. 12 పాయింట్లతో ప్రస్తుతానికి పట్టికలో మూడో స్థానంలో ఉంది. ఈ టీమ్ ఇంకా 5 మ్యాచులు ఆడాల్సిఉంది. శుభ్మన్ గిల్ నాయకత్వంలో జట్టు కనీసం రెండు మ్యాచుల్లో విజయం సాధించినా ప్లేఆఫ్స్కు అవకాశాలుంటాయి. మూడు మ్యాచుల్లో విజయం సాధిస్తే మాత్రం నేరుగా టాప్ 4లోకి దూసుకుపోతుంది.

దిల్లీ క్యాపిటల్స్ పరాజయాల పరంపర ఆగితేనే..
ఇప్పటివరకు 10 మ్యాచ్లు ఆడిన దిల్లీ క్యాపిటల్స్ 6 మ్యాచుల్లో విజయం సాధించింది. కానీ గత 6 మ్యాచుల్లో వరుసగా నాలుగు మ్యాచుల్లో ఓటమి పాలైంది. అయినప్పటికీ అక్షర్పటేల్ సారథ్యంలోని దిల్లీ జట్టు పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో ఉంది. వీరికి మరో నాలుగు మ్యాచులు ఉన్నాయి. వీటిలో కనీసం 2 గెలిస్తేనే ప్లేఆఫ్స్ రేసులో నిలుస్తారు.

**పంజాబ్ కింగ్స్.. కుదిరితే 3.. లేదంటే కనీసం 2**
పంజాబ్ కింగ్స్ 9 మ్యాచుల్లో 5 విజయాలు సాధించింది. కోల్కతా నైట్రైడర్స్తో మ్యాచ్ వర్షార్పణం కారణంగా 11 పాయింట్లతో అయిదో స్థానంలో ఉంది. మరో 5 మ్యాచులు ఆడాల్సిఉంది. వీటిలో కనీసం మూడింట్లో విజయం సాధించాల్సి ఉంటుంది. రెండు విజయాలతోనూ టాప్ 4లో నిలిచే అవకాశాలను కొట్టిపారేయలేం.

**లఖ్నవూకు లక్ కలిసి రావాలంటే...!**
ఐపీఎల్ వేలంలో భారీ ధర పలికిన రిషభ్ పంత్... ఆటకు ఆ స్థాయిలో న్యాయం చేయలేకపోతున్నాడు. ఇప్పటివరకు లఖ్నవూ 10 మ్యాచ్లు ఆడితే 5 మ్యాచుల్లో మాత్రమే విజయం సాధించింది. అయినా లఖ్నవూకు ద్వారాలైతే ఇంకా పూర్తిగా మూసుకుపోలేదు. మిగిలిన నాలుగు మ్యాచుల్లో కనీసం మూడింట్లో అయినా విజయం సాధిస్తే టాప్4లో స్థానం దక్కించుకోవచ్చు.

**కోల్'కథ' మారాలంటే!**
అజింక్య రహానే సారథ్యంలోని కోల్కతా నైట్రైడర్స్ తాము ఆడిన 10 మ్యాచుల్లో కేవలం నాలుగింట్లో మాత్రమే విజయం సాధించింది. మిగిలిన నాలుగు మ్యాచుల్లో కనీసం మూడింట్లో అయినా తప్పక విజయం సాధిస్తేనే ప్లేఆఫ్స్కు ఏమైనా అవకాశం ఉంటుంది.

**రాజస్థాన్కు స్థానం దక్కాలంటే...**
రాజస్థాన్ రాయల్స్ జట్టు తమకు మిగిలిన నాలుగు మ్యాచుల్లో విజయం సాధిస్తే మొత్తం 14 పాయింట్లకు చేరుకుంటుంది. ఈ పాయింట్లతో టాప్-4కు వెళ్లడం కష్టమే అయినా... ఇతర జట్ల ఫలితాల ఆధారంగా ప్లేఆఫ్స్కు వెళ్లొచ్చు.

**హైదరాబాద్ అన్నింట్లోనూ గెలిస్తేనే!**
భారీ అంచనాలతో ఐపీఎల్ 2025 సీజన్ను ప్రారంభించిన సన్రైజర్స్ హైదరాబాద్ తన పేలవ ప్రదర్శనతో అభిమానులను నిరాశ పరిచింది. ఇంకా తమకు మిగిలిఉన్న అయిదు మ్యాచులకు అయిదింట్లోనూ వరుసగా విజయం సాధిస్తే ప్లేఆఫ్లో స్థానం దక్కించుకోవచ్చు.

**ప్చ్.. చెన్నై సూపర్కింగ్స్!**
ఇప్పటివరకు తొమ్మిది మ్యాచ్లు ఆడిన చెన్నై సూపర్ కింగ్స్ కేవలం రెండింట్లో మాత్రమే విజయం సాధించింది. ఇంకా అయిదు మ్యాచులు మిగిలిఉన్నాయి. వీటన్నింటిలోనూ విజయం సాధించినా ప్లేఆఫ్స్కు చేరడం దాదాపు అసాధ్యం. చెన్నై సూపర్కింగ్స్ టాప్ 4లో నిలవాలంటే నిజంగా ఏదైనా అద్భుతమే జరగాలి.

సూర్య
హైదరాబాద్
గురువారం
1 మే 2025



suryachitramagazine@gmail.com

సూర్య సినిమా

# వైలెన్స్ ఎంజాయ్ చేసేలా HIT 3

నేచురల్ స్టార్ నాని హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ HIT: ది 3rd కేస్. శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటించింది. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వాల్ పోస్టర్ సినిమా, నాని యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. HIT: The 3rd Case మూవీ మే 1న పాన్ ఇండియాగా విడుదల కానుంది. ఈ సందర్భంగా నేచురల్‌స్టార్ నాని విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**హిట్3 కోసం దేశం అంత తిరిగారు కదా.. ఎలా ఉంది రెస్పాన్స్ ?**

బ్రహ్మాండంగా ఉంది. షూటింగ్ కోసం అలాగే ప్రమోషన్స్ కోసం దేశ మొత్తం తిరిగాం,. ఆడియన్స్ నుంచి చాలా మంచి రెస్పాన్స్ ఉంది. ఆడియన్స్ సినిమాని చూడాలని ఫిక్స్ అయిపోయారు. సినిమా రాకముందే అలాంటి ఒక పాజిటివ్ వైబ్ రావడం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

**హిట్3 టీజర్ ట్రైలర్‌లో చాలా వైలెన్స్ కనిపిస్తుంది ..ఇది ఎలాంటి సినిమా ?**

హిట్ ఫ్రాంచైజీ లో వచ్చిన రెండు సినిమాలు కూడా ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్స్. హిట్ 3 వచ్చేసరికి యాక్షన్ వైలెన్స్ కథ డిమాండ్‌ని బట్టి వచ్చింది. ఇది రెగ్యులర్ సినిమాల ఉండదు. చాలా రిలేటబుల్, స్టైలిష్‌గా ఉంటుంది. ఆర్గా నిక్‌గా కుదిరిన కొన్ని ఎలిమెంట్స్ వల్ల సినిమాలో చూస్తు న్నప్పుడే విజల్ వర్తీ మూమెంట్స్ చాలా ఉంటాయి . ఈ సినిమాని వైలెన్స్ కోసం తీయలేదు. కథలో ఆర్గానిక్‌గా వైలెన్స్ ఉంది. అది సినిమా చూస్తున్నప్పుడు మీకే అర్థమవుతుంది.

**మీ సినిమాలకి ఫ్యామిలీ ఆడియన్స్ చాలా ఎక్కువగా వస్తుంటారు కదా.. ఈ సినిమా వైలెన్స్ కారణంగా ఏమైనా ఎఫెక్ట్ ఉంటుందా?**

అడ్వాన్స్ బుకింగ్స్ చాలా అద్భుతంగా ఉన్నాయి. ఇది ఒక డిఫరెంట్ జోనర్ సినిమా. టార్గెట్ ఆడియన్స్‌ని మెప్పిస్తే ఖచ్చితంగా సినిమా బ్లాక్ బస్టర్ అవుతుంది. ఈ సినిమా టార్గెట్ ఆడియన్స్‌ని ఖచ్చితంగా మెప్పిస్తుంది.

**మీరు బాయ్ నెక్స్ డోర్ ఇమేజ్‌తో స్టార్ట్ చేసి తర్వాత నేచురల్ స్టార్‌గా.. ఇప్పుడు చాలా వైలెంట్ సినిమాలు చేస్తున్నారు.. ఈ ట్రాన్స్‌ఫర్మేషన్‌ని ఎలా చూస్తారు?**

నేను దీన్ని ట్రాన్స్‌ఫర్మేషన్‌గా చూడటం లేదు. ప్రతి సినిమాని ఒక కొత్త జోనర్‌లో చేయాలని ప్రయత్నం చేస్తాను. హాయ్ నాన్న, జెర్సీ, దసరా, ఇప్పుడు హిట్ 3 ఇలా డిఫరెంట్ జోనల్లో చేసిన సినిమాలే.

హిట్3 వైలెన్స్ సబ్జెక్టు డిమాండ్ బట్టే ఉంటుంది. స్క్రీన్ పై వైలెన్స్ చూస్తున్నప్పుడు అది డిస్ట్రబ్ చేసేలా ఉండదు. ఆ వైలెన్స్ ఎంజాయ్ చేసేలానే ఉంటుంది. సలార్ లో యాక్షన్ చూసినప్పుడు ఎలా ఎంజాయ్ చేశారు ఇందులో యాక్షన్ అలానే ఉంటుంది. అయితే కేసు తాలూకా ఇంటెన్సిటీ ఎక్కువ ఉంటుంది. ఒక కమర్షియల్ సినిమా వైలెన్స్ ఎలా ఉంటుందో ఇందులో కూడా అలాంటి వైలెన్సే ఉంటుంది.

**డిఓపి షాన్ వర్గీస్ గురించి ?**

షాన్ అద్భుతమైన కెమెరామెన్. ఆయన విజువల్ తో ఒక స్టోరీ చెప్పాలని ప్రయత్నిస్తారు. ఆయన పెట్టే ప్రతి ఫ్రేమ్ వెనక ఒక మంచి ఉద్దేశం ఉంటుంది. ఆయన ఒక షాట్ పెడితే అది ఆడియన్స్ ని ఏం ఫీలయ్యాలా చేస్తుందో అనే క్లారిటీతోనే పెడతారు. ఆయన విజువల్స్ ఎమోషన్ ని ఎన్హాన్స్ చేస్తాయి. ఈ సినిమాకి వెరీ ఇంపాక్ట్ ఫుల్ కెమెరా వర్క్ ఇచ్చారు.



# శర్వా 'భోగి' రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం

చార్మింగ్ స్టార్ శర్వా, బ్లాక్ బస్టర్ మేకర్ సంపత్ నంది ప్రతిష్టాత్మక పాన్-ఇండియా ప్రాజెక్ట్ చశర్వా38 కోసం ఫస్ట్ టైమ్ కలిసి వర్క్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ నిర్మించారు. లక్ష్మీ రాధామోహన్ సమర్పిస్తున్నారు. 1960 బ్యాక్ డ్రాప్ లో రూపొందుతున్న ఈ సినిమా గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది. ఈ చిత్రం టైటిల్ ఫస్ట్ స్పార్క్ అనే పవర్ ఫుల్ కాన్సెప్ట్ వీడియో ద్వారా రివిల్ చేశారు. దర్శకుడు సంపత్ నంది విధి, పోరాటం, మార్పు అనే కథను నరేట్ చేస్తుండగా ఈ వీడియో సినిమా ఎసెన్స్ చూపిస్తుంది. శర్వా ఆ కథను ఆసక్తిగా వింటూ, ధైర్యం, యుద్ధాలతో నిండిన ఒక ప్రపంచాన్ని ఊహించుకుంటాడు. కీలక ఘట్టంగా ఒక ఖడ్గం ప్రయాణం మొదలవుతుంది. అలా 'భోగి' టైటిల్ రివిల్ అవుతుంది. ఈ టైటిల్ కొత్త శక్తి, తిరుగుబాటును ప్రజెంట్ చేస్తోంది. వీడియోలో ప్రజెంట్ చేసినట్లుగా శర్వా నెవర్ బిఫోర్ పాత్రలోకి అడుగుపెడుతున్నారు. ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో నిర్మించిన భారీ సెట్‌లో గ్రాండ్ స్కేల్ లో ప్రారంభమైయింది. వీటిలో కొన్ని భాగాలను కాన్సెప్ట్ వీడియోలో ప్రజెంట్ చేశారు. ఈ విజన్ ని జీవం పోయడానికి ప్రొడక్షన్ టీం ఆరు నెలలు డెడికేషన్ తో వర్క్ చేసి, దాదాపు 20 ఎకరాల భూమిని బ్రెత్ టేకింగ్ బ్యాక్ డ్రాప్‌గా మార్చింది. ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి హీరోయిన్స్ గా నటిస్తున్నారు.



# "త్రీ రోజెస్" సీజన్ 2 గ్లింప్స్

ఈషా రెబ్బా, హర్ష చెముడు, ప్రిన్స్ సిసిల్, హేమ, సత్యం రాజేశ్, కుషిత కల్లపు ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ త్రీ రోజెస్. ఆహా ఓటీటీలో సూపర్ హిట్టయిన ఈ సిరీస్ కు ఇప్పుడు సీజన్ 2 రాబోతోంది. ఈ సిరీస్ ను మాస్ మూవీ మేకర్స్ బ్యానర్ పై ఎస్ కేఎన్ నిర్మిస్తున్నారు. డైరెక్టర్ మారుతి షో రన్నర్ గా వ్యవహరిస్తున్నారు. రవి నంబూరి, సందీప్ బొల్ల రచన చేయగా..కిరణ్ కె కరవల్ల దర్శకత్వం వహించారు. త్రీ రోజెస్ సీజన్ 2 నుంచి యాక్ట్రెస్ కుషిత కల్లపు గ్లింప్స్ రిలీజ్ చేశారు. కుషిత కల్లపు క్యారెక్టర్ బోల్డ్, ఫియర్స్, గ్లామరస్ గా ఉండి ఆకట్టుకుంటోంది. త్రీ రోజెస్ సీజన్ 2 కు ఆమె క్యారెక్టర్ వన్ ఆఫ్ ది అట్రాక్షన్ కాబోతోంది. తెలుగు అమ్మాయిలను ఎంకరేజ్ చేస్తున్న ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ ఈ సిరీస్ లో కుషితకు కీలకమైన క్యారెక్టర్ ఇచ్చారు. కుషితకు సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉంది. త్రీ రోజెస్ సీజన్ 2లో ఆమె క్యారెక్టర్ వైవిధ్యంగా ఉంటూ, యూత్‌ను బాగా ఆకట్టుకునేలా వైరల్ కంటెంట్ తో ఉండనుంది. ఇప్పటికే త్రీ రోజెస్ సీజన్ 2 నుంచి రిలీజ్ చేసిన హీరోయిన్ ఈషా రెబ్బా గ్లింప్స్ కు మంచి రెస్పాన్స్ వస్తోంది. త్వరలోనే త్రీ రోజెస్ సీజన్ 2 ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది.



# కింగ్ - జాకీ - క్వీన్ గ్రిప్పింగ్ టీజర్

సుధాకర్ చెరుకూరి నేతృత్వంలోని ప్రతిష్టాత్మక ఎస్.ఎల్.వి. సినిమాస్, అనేక బ్లాక్ బస్టర్లు, సంచలనాత్మక చిత్రాలను అందించింది. ఈ నిర్మాణ సంస్థ ప్రస్తుతం 1990ల నేపథ్యంలో సాగే ఒక పీరియాడిక్ క్రైమ్ డ్రామా నిర్మిస్తోంది. #KJQ - కింగ్ జాకీ క్వీన్" అనే టైటిల్‌తో రూపొందిన ఈ చిత్రంలో బ్లాక్ బస్టర్ దసరా చిత్రంలో తన అద్భుతమైన నటనతో గుర్తింపు పొందిన దీక్షిత్ శెట్టితో పాటు శశి ఓదెల, యుక్తి తరేజ లీడ్ రోల్స్ లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి కె.కె. దర్శకత్వం వహించారు. ఈ సినిమా ఇప్పటికే ఆసక్తికరమైన టైటిల్, అద్భుతమైన ఫస్ట్‌లుక్, కాన్సెప్ట్ గ్లింప్స్‌తో సంచలనాన్ని సృష్టించింది. నేచురల్ స్టార్ నాని లాంచ్ చేసిన టీజర్.. 'రాజు' పాత్రను పోషించిన దీక్షిత్ శెట్టి చెప్పిన డైలాగ్ తో ప్రారంభమవుతుంది: "నగరం, తుపాకీ రెండూ ఒకటే - అవి వాటిని పట్టుకున్న వ్యక్తి మాట వింటాయి." శశి ఓదెల 'జాకీ' పాత్రలో పరిచయం కాగా తనది గొప్పతనాన్ని సాధించడానికి పెద్ద రిస్కులు తీసుకోవడంలో నమ్మకం ఉన్న పాత్ర. యుక్తి తరేజా 'రాణి'పాత్రలో కనిపించింది టీజర్"కత్తితో జీవించే వాడు కత్తితో చనిపోతాడు - మత్తయి 26:52." అనే బైబిల్ నోట్‌తో ముగుస్తుంది. టీజర్ కేవలం పాత్ర పరిచయం కాకుండా, సినిమాటోన్ ప్రిమైజ్‌ని సెట్ చేస్తుంది. ఆకట్టుకునే విజువల్స్, ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్ లు, ఎక్సయిటింగ్ రైటింగ్ తో మంచి బజ్‌ని క్రియేట్ చేసింది. దీక్షిత్ శెట్టి ఫెరోషియస్ పెర్ఫార్మెన్స్, శశి ఓదె, యుక్తి తరేజా వారి స్క్రీన్ ప్రెజెన్స్‌తో





శాశ్వత ముద్ర వేశారు. నగేష్ బానెల్ ఆకట్టుకునే సినిమా టోగ్రఫీ, పూర్ణచంద్ర తేజస్వి ఇంటెన్స్ మ్యూజిక్ ఈ చిత్రానికి మరోస్థాయికి తీసుకెల్తాయి. శ్రావణ్ కటికనేని ఎడిటర్, శ్రీకాంత్ రామిశెట్టి ప్రొడక్షన్ డిజైనర్. ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరో దీక్షిత్ శెట్టి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. దసరా తర్వాత మిమ్మల్ని కలవడం ఆనందంగా వుంది. రెండేళ్ల తర్వాత అదే ప్రొడక్షన్ హౌస్‌లో సినిమా చేయడం చాలా హ్యాపీగా ఉంది. ఈ సినిమాలో నాకు ఇంత మంచి క్యారెక్టర్ ఇచ్చిన డైరెక్టర్ గారికి థాంక్యూ. ఈ సినిమా కోసం టీమంతా చాలా ఎఫర్ట్ పెట్టాం. సినిమాలో పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. తెలుగు ఆడియన్స్ నాలో ఉన్న టాలెంట్ ని అప్రిషియేట్ చేసి నన్ను ఎంతగానో సపోర్ట్ చేస్తున్నారు అన్నారు.

# యాక్షన్ థ్రిల్లర్ మూవీ "కిల్లర్" గ్లింప్స్

'శుక్ర", "మాటరాని మౌనమిది", "ఏ మాస్టర్ పీస్" వంటి డిఫరెంట్ సినిమాలతో మూవీ లవర్స్ దృష్టిని ఆకట్టుకుంటున్న దర్శకుడు పూర్వాజ్ "కిల్లర్" అనే సెన్సేషనల్ సై-ఫై యాక్షన్ థ్రిల్లర్ మూవీని రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో ఆయన హీరోగా పాత్రలో నటిస్తుండటం విశేషం. జ్యోతి పూర్వజ్ హీరోయిన్ గా నటిస్తుండగా...విశాల్ రాజ్, దశరథ, చందూ, గౌతమ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఏయు అండ్ఐ మరియు మెర్జ్ ఎక్స్ ఆర్ సంస్థతో కలిసి థింక్ సినిమా బ్యానర్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు పూర్వాజ్ ప్రజయ్ కామత్, ఎ. పద్మనాభరెడ్డి ఈ కొలాబ్రేషన్ లో నిర్మాణమవుతున్న రెండవ చిత్రమిది. "కిల్లర్" మూవీ గ్లింప్స్ తెలుగుతో పాటు కన్నడ భాషల్లో రిలీజ్ చేశారు. మైథాలజీ, సైన్స్ ఫిక్షన్, సూపర్ హీరో.. ఇలాంటి ఎలిమెంట్స్ తో గ్లింప్స్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. "కిల్లర్" మూవీ గ్లింప్స్ ఎలా ఉందో చూస్తే - ప్రాచీన వైమానిక శాస్త్రంలో ఆశ్చర్యపరిచే మానవ మేథస్సు రహస్యాలు వెల్లడించారు. ఆత్మ కలిగిన యంత్రాలు చూస్తారంటూ వైమానిక శాస్త్రంలో చెప్పిందే నిజం కాబోతోందా అంటూ ఈ గ్లింప్స్ ప్రారంభమైంది. డి బౌండ్ అనే డిజార్డర్‌తో బాధపడు తున్న హీరోయిన్ రాయ్, పూర్తిగా కోలుకుంటే పునర్జన్మ ఎత్తినట్లే అని, అప్పుడు ఆమెకు ఎదురు నిలవడం ఎవరి వల్లా కాదని గ్లింప్స్ లో చూపిం చారు. సూపర్ షీ క్యారెక్టర్‌లో జ్యోతి రాయ్ చేసిన స్టన్నింగ్ యాక్షన్, సెటిల్డ్ పర్ ఫార్మెన్స్ హైలైట్‌గా నిలుస్తోంది. లవ్, రొమాన్స్, రివేంజ్, ఆర్టిఫిషల్ ఇం టెలిజెన్స్, థ్రిల్లర్ అంశాలతో ఈ సినిమా రూపొందించినట్లు గ్లింప్స్‌తో తెలు స్తోంది. మొదలెడదామా అంటూ గ్లింప్స్ చివరలో హీరో, డైరెక్టర్ పూర్వాజ్ పవర్ ఫుల్ డైలాగ్‌తో ఆకట్టుకున్నారు. హై క్వాలిటీ మేకింగ్, వీఎఫ్ఎక్స్ గ్లింప్స్ కు ఆకర్షణగా నిలుస్తున్నాయి.

# ఐబిఎం ప్రొడక్షన్ హౌస్ మొదటి చిత్రం



వరలక్ష్మీ పప్పుల ప్రజెన్స్ లో కనకదుర్గారావు పప్పుల నిర్మాతగా భాను దర్శకత్వంలో సరికొత్త ప్రేమకథతో ఒక చిత్రం రాబోతోంది. యువతను విపరీతంగా ఆకట్టుకునే ప్రయత్నమే ఈ చిత్రం. ఇప్పటివరకు సందేశం, సామాజిక స్పృహతో సినిమాలు చేసిన దర్శకుడు భాను మొట్టమొదటి సారిగా తన పంథాను మార్చుకొని ఒక స్వచ్ఛమైన ప్రేమ కథను డైరెక్ట్ చేశారు. నలభై తొమ్మిది రోజులు నాన్ స్టాప్ గా షూటింగ్ జరుపుకున్న ఈ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి. జూన్ లో ఈ సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. యువతను విపరీతంగా ఆకట్టుకునే ఐదు అద్భుతమైన సాంగ్స్ ఈ సినిమాలో ఉన్నాయి. ఒక పెద్ద సంగీత కుటుంభం నుండి మ్యూజిక్ డైరెక్టర్ ఈ సినిమాతో పరిచయం కాబోతున్నారు, అలాగే ఒక కొత్త టాలెంటెడ్ రైటర్ ఈ చిత్రానికి సంభాషణలు అందిస్తున్నారు. ఈ చిత్రంలో నటించే ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు త్వరలో తెలియనున్నాయి.

# పహల్గం ఉగ్రదాడిలో చనిపోయిన వారికి ఫిలిం ఛాంబర్ నివాళి

ఇటీవల పహల్గం లో జరిగిన ఉగ్రదాడి గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. పాకిస్తాన్ ఉగ్రవాదులు చేత కానీ వారిలాగా అమాయకులపై విరుచుకుపడ్డారు. దీంతో దేశ వ్యాప్తంగా ఈ ఘటనపై ఆందోళనలు వ్యక్తమవు తున్నాయి. ప్రతి భారతీయుడి రక్తం మరిగిపోతుంది. పాకిస్తాన్ ఉగ్రవాదులను కట్టడి చెయ్యాలంటూ దేశావ్యాప్తంగా నిరసనలు మొదలయ్యాయి. ఇప్పటికే అధికారులు ఉగ్రవాదులను కట్టడి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. భారత సైనికులు రంగంలో దిగారు. ఉగ్రవా దుల వేట మొదలు పెట్టారు. ఇక పోతే కశ్మీర్ ఉగ్రదాడిలో చనిపోయిన వారికి ఫిలిం ఛాంబర్ ఆధ్వర్యంలో నివాళి జరిగింది. ఈ క్రమంలో MAA మాజీ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ అండ్ సీనియర్ నటుడు మురళి మోహన్ మాట్లాడుతూ.. ఈ ఉగ్రదాడి చాలా దురదృష్టకరమైన పరిణామం అన్నారు. ప్రశాంత కరమైన భారతదేశంలో ఇలాంటి దాడులు జరగడం చాలా బాధాకరం అన్నారు. ఈ దాడికి ప్రపంచం మొత్తం కూడా బాధకు గురం య్యింది అన్నారు. మన దేశంలో మంచి మంచి పర్యాటక ప్రదే శాలు వున్నా, పక్క దేశాల వారు రావడానికి ఇష్టం చూపించ ట్లేదు అన్నారు. దానికి కారణం మనలో మనకే తేడాలు అన్నారు. ఆ తేడాలు పక్కన పెట్టి అందరం ఒకటిగా ఉందాం అన్నారు. భారతీయులంతా ఒక్కటిగా ఐక్యమత్యంగా ఉందాం అని పిలుపునిచ్చారు. ఉగ్రవా దులను కట్టడి చెయ్యడానికి సిద్ధమైన అధికారులకు అండగా ఉందాం అని అన్నారు.







PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044